ఆంధ్ర సచిత్ర వారపత్రిక
—: చందా వివరాలు :—
విడి ప్రతి ... రు. 0-30 నా.
3 నెలల చందా ... „ 7-20 నా.
సంవత్సరం చందా ... „ 15-00 నా.
భారతి
విడి ప్రతి ... రు. 1 00
6 నెలల చందా ... „ 6 00
సంవత్సర చందా ... „ 12 00

ఆంధ్రపత్రిక

Regd No. M 1118
FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO
సంపుటం 51 : సంచిక 95

ఆంధ్ర సచిత్ర వారపత్రికలో
క్రొత్త మార్పులు
గమనించారా ?
మీ కుటుంబంలో ప్రతి ఒక్కరు
చదువదగిన కథలు,
విశేషాలు చాలా ఉన్నాయి !!
తప్పకుండా వెంటనే చదవండి.

సోమవారం 6-7-1964 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు : 8 పైసలు

పంజాబ్ నూతన మంత్రివర్గం సభ్యుల పేర్లు ఖరారు

శ్రీ రామ్‌కిషన్ ప్రకటన: 5 గురు మంత్రులకు ఒక డిప్యూటీకి స్థానం

అమెరికా విమానం

లావోస్‌లో కూల్చివేత :

చైనా వార్తాసంస్థ ప్రకటన

హాంగ్‌కాంగ్, జూలై 5: కమ్యూనిస్టు అనుయాయియైన లావోస్ సైనికుడొకడు జూలై 1వ తేదీన లావోస్‌లో భాగ్ ఖేకు సైన్యాధికారిని 'అమెరికా టి. 28 ఫైటర్ బాంబర్' విమానాన్ని మరుతుపాకీతో క్రిందికి కూల్చివేశాడని సవైనా వార్తాసంస్థ నిన్న ప్రకటించింది.

పథెట్‌లావో కమాండు, ఈ సైనికుని మాసి నేర్చుకోవాలని, అమెరికా విమానాలను ఇంకా కూల్చివేయాలని తన సైన్యాలకు ఆదేశమిచ్చిందని వార్తాసంస్థ తెలియజేసింది.

కాంగ్రెస్ అధ్యక్షుని ఆమోదం: 6-వ తేదీన ప్రమాణ స్వీకారం

న్యూఢిల్లీ, జూలై 5:

పంజాబ్ నూతన మంత్రివర్గం జులై 6 వ తేదీ సోమవారం నాడు చండీఘర్ వద్ద ప్రమాణస్వీకారం చేస్తుంది. ఇందులో ముఖ్యమంత్రితోసహా ఆరుగురు మంత్రులు, ఒక ఉపమంత్రి ఉంటారు.

పంజాబ్ ముఖ్యమంత్రిగా నియుక్తులైన శ్రీ రామ్‌కిషన్, యీ ఉదయం కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్‌ను కలుసుకున్న మీదట యీ సంగతి ప్రకటించారు.

ఒక హరిజనమంత్రిని తరువాత తీసుకుంటానని శ్రీ రామ్‌కిషన్ చెప్పారు.

రేపు ఉదయం ఎనిమిదిగంటలకు పంజాబ్ గవర్నర్‌కు జాబితాను సమర్పించినమీదట యీ పేర్లను చండీఘర్‌నుంచి విడుదల చేస్తానని పత్రికావిలేకరులగోష్ఠిలో మాట్లాడుతూ ఆయన తెలిపారు.

ఈ జాబితాకు కాంగ్రెస్ అధ్యక్షుడు తన ఆమోదాన్ని యిచ్చివున్నారు.

మంత్రుల జాబితాను తయారుచేయటంలో తనకు పూర్తిస్వేచ్ఛ యివ్వబడ్డట్లు ఆయన వెల్లడించారు. ఇప్పుడు ఇక ఏనిధిమైన తగాదాలు లేవు. నూతన మంత్రివర్గం హర్యానాలో పంజాబ్‌రాష్ట్రం, అభ్యున్నతి

శ్రీ రామ్‌కిషన్

సాధిస్తుందని నాకు పూర్తి విశ్వాసం ఉంది" అన్నారు.

శ్రీ కామరాజ్ మాట్లాడుతూ మంత్రివర్గంలోకి తీసుకోబడిన వ్యక్తులు పంజాబ్‌కు సంతృప్తికలిగిస్తారనే ఆశిస్తున్నానన్నారు.

కైరాన్ మంత్రివర్గంలోని పంజాబ్ ప్రణాళికామంత్రి శ్రీ దర్బార్‌సింగ్ యీ జాబితాపట్ల హర్షం వెలిబుచ్చారు.

శ్రీ రామ్‌కిషన్, శ్రీ దర్బార్‌సింగ్ రైలు తిరిగి "ఆయన యిదివరకూ సంతోషంగానే గడిపారు. ఇప్పుడూ సంతోషంగానే ఉన్నారు. ఇకముందూ సంతోషంగానే ఉంటారు" అని ఛలోక్తిగా అన్నారు.

డా. గోపీచంద్ భార్గవా మంత్రివర్గంలో చేరటానికి తను అడ్డుచెప్పినట్లు ప్రచారంచబడిన వత్తిడికారణాలను శ్రీ దర్బార్ సింగ్ ఖండిస్తూ, డా. భార్గవాను మంత్రివర్గంలో చేరటానికి తను ఏ ఘట్టంలోను ప్రతిఘటించి ఉండలేదన్నారు.

కాంగోలో సమితి సేనాపతిగా వ్యవహరిస్తున్న నైజీరియా సైనికాధికారి మేజర్ జనరల్ అగూయి అరోన్సీ, ఇటీవల కాంగోనుంచి వెళ్ళిపోయిన రాయల్ కెనడియన్ సిగ్నల్స్‌దళం సభ్యులతో కరచాలనం చేస్తున్నదృశ్యం, కాంగోనుంచి తిరిగివెళ్లిన సమితి సైనికులలో కెనడియన్లు చివరివారు. -యు. పి. ఐ.]

రాష్ట్రప్రభుత్వానికి తెల్పకుండా హైదరాబాద్ వర్గీకరణ

కేంద్రం అనుసరించిన పద్ధతిపై శాసన సభలో మంత్రి ఆలపాటి వివరణ

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 4; హైదరాబాదు నగరాన్ని "బి" తరగతి నగరంగా వర్గీకరించే ముందు కేంద్రప్రభుత్వం రాష్ట్రప్రభుత్వంతో – సంప్రదించలేదని పురపాలక సంఘాల మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య నేడు శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో చెల్లడించారు.

అయితే హైదరాబాదు నగరాన్ని "ఎ" తరగతి నగరంగా పునర్వర్గీకరించ వలసిందని కేంద్రాన్ని విజ్ఞప్తిచేయటం జరిగిందనకూడా ఆయన, శ్రీ ఎ. నరేశ్వరరావు అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ వివరించారు.

1962 పారిశ్రామిక (బ్యాంకు వివాదాలు) అవార్డు, పారిశ్రామిక వివాదాల పరిష్కరణ నిమిత్తం పట్టణాలను దిగువవిధంగా వర్గీకరించిందని శ్రీ ఆలపాటి చెప్పారు: (1) 12 లక్షలకు పైబడిన జనాభాకల పట్టణాలు (2) ఒకలక్ష జనాభా, 12 లక్షలలోపు జనాభాకల పట్టణాలు (3) లక్ష లోపు జనాభాకల పట్టణాలు.

ఆర్థికమంత్రి డా॥ ఎం. చెన్నారెడ్డి, శ్రీయుతులు పిచ్చయ్య, చేమయ్య అడిగిన ఒకప్రశ్నకు ప్రత్యుత్తరమిస్తూ, విశాఖపట్టణానికి చెందిన స్వర్ణకారుడు శ్రీ వనపల్లి కామయ్య సరియైన చికిత్స చేయించుకోక నందువల్ల మరణించినట్లు తెల్పారు.

స్వర్ణ నియంత్రణ ఉత్తర్వు జారీ చేయబడిన దరిమిలా వనపల్లి కామయ్య 1964 జనవరి 21 వ తేదీన ఆత్మహత్య చేసుకున్నాడన్న వార్త యథార్థమేనా ? అని శ్రీయుతులు పిచ్చయ్య, చేమయ్య ప్రశ్నించగ ఆయన ఈ సంగతి చెప్పారు.

శ్రీ కామయ్య వయస్సు సుమారు 60 సంవత్సరాలని, కొన్ని సంవత్సరాలుగా ఆయన కాలేయానికి సంబంధించిన వ్యాధితో బాధపడుతూ, జనవరి 18 వ తేదీన యశవంతపురిలో మరణించాని కూడా డా॥ చెన్నారెడ్డి చెప్పారు.

ఈ సందర్భంలో ఆర్థికమంత్రి, స్వర్ణకారులకు పునరావాసం కల్పించడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలను వివరిస్తూ సభవారిముందు ఒక పత్రం ఉంచారు.

నిరుద్యోగులుగా ఉన్న స్వర్ణకారులకు ఉద్యోగసాధక కేంద్రాలద్వారా ప్రభుత్వ, వ్యక్తిస్వామికరంగాలలో ఉద్యోగావకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇచ్చిందని ఈపత్రం తెల్పుతోంది. వెనుకబడినతరగతుల వారికి వడ్డీలేమితి విషయంలో కల్పిస్తున్న మినహాయింపు నదుపాయాన్ని స్వర్ణకారులకు కూడా వర్తింపజేయటం జరిగింది. స్వర్ణకారులపిల్లలకు 12 వ తరగతివరకూ అన్ని విద్యాసంస్థలలోను జీతాలు రద్దుచేయబడ్డాయి. వారికి పాఠ్యపుస్తకాలుకూడా ఉచితంగా ఇస్తారు.

పారిశ్రామిక సహకారసంస్థల ఏర్పాటుకు రాష్ట్రప్రభుత్వం చేసే సహాయంక్రింద పరిశ్రమలశాఖ ప్రతిజిల్లాకు రు 200 నుంచి రు 10 వేలవరకూ సులభాలు కేటాయించింది కొన్ని జిల్లాలలో ఈ మొత్తాలను స్వర్ణకారులకు పునరావాసం కల్పించడానికి వినియోగించటమైనది. జంట నగరాలలో స్వర్ణకారులకు పునరావాసం కల్పించేందుకు పరిశ్రమలప్రారంభించడానికి పరిశ్రమలశాఖ రు 2½ లక్షలు ప్రత్యేకించింది.

సాంఘిక సంక్షేమశాఖ మంత్రి శ్రీమతి టి. ఎస్. సదాలక్ష్మి, శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్ అడిగిన ప్రశ్నకు ప్రత్యుత్తరమిస్తూ, నిమ్నకులాల, జాతులవారికి, క్రైస్తవమతం పుచ్చుకున్న హరిజనులు సహా వెనుకబడిన తరగతులవారికి విద్యార్థి నేతనాలు ఇచ్చే నిమిత్తం 1961 – 1962 లో ప్రభుత్వం రు 54,07,333 మంజూరు చేసిందని చెప్పారు. కేంద్రప్రభుత్వం ఇదేనిమిత్తం రూ 27,70;154 మంజూరు చేసిందని కూడా వివరించారు.

బెల్లంపల్లి, జులై 5: బెల్లంపల్లి జిల్లా భానాపూర్ తాలూకాలోని ఒక గ్రామంవద్ద వరదలో పొంగి ప్రవహిస్తున్న మంజీరభావదిలో నిన్న ఒక నటువడన తల్లకిందులైనప్పుడు కనీసం ఏడుగురు ప్రయాణీకులైనా మరణించి ఉంటారని నేడిక్కడికి అందిన వార్తలనుబట్టి తెలియవచ్చింది.

రాష్ట్రప్రభుత్వానికి తెల్పకుండా హైదరాబాద్ వర్గీకరణ

కేంద్రం అనుసరించిన పద్ధతిపై శాసన సభలో మంత్రి ఆలపాటి వివరణ

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 4; హైదరాబాదు నగరాన్ని "బి" తరగతి నగరంగా వర్గీకరించే ముందు కేంద్రప్రభుత్వం రాష్ట్రప్రభుత్వంతో – సంప్రదించలేదని పురపాలక సంఘాల మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య నేడు శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో చెల్లడించారు.

అయితే హైదరాబాదు నగరాన్ని "ఎ" తరగతి నగరంగా పునర్వర్గీకరించ వలసిందని కేంద్రాన్ని విజ్ఞప్తిచేయటం జరిగిందనకూడా ఆయన, శ్రీ ఎ. నరేశ్వరరావు అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ వివరించారు.

1962 పారిశ్రామిక (బ్యాంకు వివాదాల) అవార్డు, పారిశ్రామిక వివాదాల పరిష్కరణ నిమిత్తం పట్టణాలను దిగువవిధంగా వర్గీకరించిందని శ్రీ ఆలపాటి చెప్పారు: (1) 12 లక్షలకు పైబడిన జనాభాకల పట్టణాలు (2) ఒకలక్ష జనాభా, 12 లక్షలలోపు జనాభాకల పట్టణాలు (3) లక్ష లోపు జనాభాకల పట్టణాలు.

ఆర్థికమంత్రి డా॥ ఎం. చెన్నారెడ్డి, శ్రీయుతులు పిచ్చయ్య, చేమయ్య అడిగిన ఒకప్రశ్నకు ప్రత్యుత్తరమిస్తూ, విశాఖపట్టణానికి చెందిన స్వర్ణకారుడు శ్రీ వనపల్లి కామయ్య సరియైన చికిత్స చేయించుకోక నందువల్ల మరణించినట్లు తెల్పారు.

స్వర్ణ నియంత్రణ ఉత్తర్వు జారీ చేయబడిన దరిమిలా వనపల్లి కామయ్య 1964 జనవరి 21 వ తేదీన ఆత్మహత్య చేసుకున్నాడన్న వార్త యథార్థమేనా ? అని శ్రీయుతులు పిచ్చయ్య, చేమయ్య ప్రశ్నించగ ఆయన ఈ సంగతి చెప్పారు.

శ్రీ కామయ్య వయస్సు సుమారు 60 సంవత్సరాలని, కొన్ని సంవత్సరాలుగా ఆయన కాలేయానికి సంబంధించిన వ్యాధితో బాధపడుతూ, జనవరి 18 వ తేదీన యశవంతపురిలో మరణించాని కూడా డా॥ చెన్నారెడ్డి చెప్పారు.

ఈ సందర్భంలో ఆర్థికమంత్రి, స్వర్ణకారులకు పునరావాసం కల్పించడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలను వివరిస్తూ సభవారిముందు ఒక పత్రం ఉంచారు.

నిరుద్యోగులుగా ఉన్న స్వర్ణకారులకు ఉద్యోగసాధక కేంద్రాలద్వారా ప్రభుత్వ, వ్యక్తిస్వామికరంగాలలో ఉద్యోగావకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇచ్చిందని ఈపత్రం తెల్పుతోంది. వెనుకబడినతరగతుల వారికి వడ్డీలేమితి విషయంలో కల్పిస్తున్న మినహాయింపు నదుపాయాన్ని స్వర్ణకారులకు

ఆఫ్రికా అధినాయకసభ

కైరో, జులై 5: ఆఫ్రికా ఖండాన్ని ఎదుర్కొంటున్న ముఖ్యమైన రాజకీయ, ఆర్థిక సమస్యలను సమీక్షించేందుకై 34 స్వతంత్ర ఆఫ్రికా రాజ్యాల అధినేతల సమావేశం జులై 17వ తేదీనుంచి కైరోలో జరుగుతుంది.

జాతివివక్షణ విధానాన్ని ఈసభకు ఆహ్వానించడంలేదు కాని అద్భుతజాతివివక్షణ వ్యతిరేకోద్యమనాయకులను ఆహ్వానిస్తున్నారు.

నలగురోజులపాటు అధినాయకసభ జరుగుతుంది. జులై 12న విదేశాంతర్మంత్రుల సమావేశం జరుగుతుంది.

వలస్వజన దాస్యవిముక్తి, జాతివివక్షణ నిర్మూలన దక్షిణ రొడీషియాపరిస్థితి కైరో సభలో చర్చకు రాగలవు. దక్షిణాఫ్రికా ప్రభుత్వంపై భద్రతాసుండలి ఆంక్షలు విధించకపోవడంవల్ల సర్వాత్రా ఆశాభంగం కానవస్తున్నది.

ఎథియోపియా మార్షల్ రెండవ ఆసియా ఆఫ్రికా సదోసభ ఎదుట జరగులెనే విషయంకూడా వీరు చర్చిస్తారు.

ఆఫ్రికాను అణ్వస్త్రరహిత మండలం చెయ్యడం, నమిష్టి ఆఫ్రికా సైనికరంగం ఏర్పాటుచెయ్యడం గురించి కూడా వీరు చర్చించనున్నారు.

న్యూఢిల్లీ, జులై 4; పాకిస్తాన్ హైకమీషనర్ శ్రీ అర్షాద్ హుస్సేన్, నేడక్కడ దేశీయాంతర్మంత్రి శ్రీ నందాను కలుసుకున్నారు.

భారత పాకిస్తాన్‌లలోని అల్పసంఖ్యాకుల భద్రతనుగురించి లోగ ఉభయులు చర్చలు జరిపినట్లు భావించబడుతున్నది.

కావలెను
వెంటనే పనిలో చేరుటకు ఒక స్టెనో టైపిస్టు కావలెను.
విద్యార్హతలు, వయస్సు, అనుభవము ఉన్నయెడల
ఆ వివరములు తెల్పుచూ—వ్రాయగోరడమైనది :
బాక్సు నెం: 3330
ఆంధ్రపత్రిక, మద్రాసు-1.

కాశ్మీర్ తదితర సమస్యలపై లండన్‌లో చర్చలకు అవకాశం

మొరాకోలో జకీర్ హుస్సేన్ ప్రకటన

రాబాట్, జూలై 5:

భారత్, పాకిస్తాన్‌లమధ్య ఉద్రిక్తత తగ్గింపుపై చర్చలకు మునుపటికంటె ఇప్పుడే అవకాశాలు హెచ్చుగా వున్నవని భారత ఉపరాష్ట్రపతి డాక్టర్ జకీర్ హుస్సేన్ నేడు ప్రకటించారు.

ఒక్క కాశ్మీర్‌సమస్యా పరిష్కారానికేకాక ఉద్రిక్తతల తగ్గింపునకుకూడా చర్చలు జరిపేందుకు అవకాశాలు ఇనుమడించినవి, ఆ రెండు ఒక్కటేకాదని శ్రీ జకీర్‌హుస్సేన్ అన్నారు.

సుస్థిరాభివృద్ధి లక్షించి మొరాకోలో జరిపిన పర్యటన ముగిసిన సందర్భంలోడాక్టర్ జకీర్ హుస్సేన్ విలేకరులంతో ముచ్చటిస్తూ లండన్‌లో కామన్‌వెల్త్ ప్రధానమంత్రులకు సహాయసభ జరిగినప్పుడు భారత ప్రతినిధులు, పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ ముచ్చటించవచ్చునని ఆ తర్వాత అయూబ్‌ఖాన్ భారత్ సందర్శించే అవకాశంకలదని అన్నారు.

చైనా పరిస్థితి

చైనా దుర్భాకమణపట్ల భారత్ వైఖరిని వివరించి, కొలంబో సహాయభరాజ్యాల ప్రతిపాదనలను భారత్ సంపూర్ణంగా ఆమోదించినదని, చైనా ఆమోదించకపోవడంవల్ల అంతా స్తంభించి పోయినట్లున్నదని అన్నారు.

ఆఫ్రికా విమోచనం

ఆఫ్రికా ప్రజలందరికీ స్వాతంత్ర్యం సిద్ధించేదాకా ఆఫ్రికా విమోచనకు భారత్ కృషిచేస్తూనే వుంటుందన్నారు.

ఒక సమస్యకు సమాధానమన్నా అల్జీరియా మొరాకోలు రెండూ భారత్‌పట్ల మైత్రీ సద్భావంతో వున్నవన్నారు.

డాక్టర్ జకీర్‌హుస్సేన్ ఆదివారంనాడు casablanca కు బయలుదేరి వెళ్తున్నారు. శుక్రవారంనాడు జులై ఆరవ తేదీన ట్యూనిస్ వెడతారు.

భారత్, ఆఫ్రికా రాజ్యాల విద్యార్థులు, కళాకారులు, మేధావులు ఒకరిదేశం మరొకరు సందర్శించి సంబంధాలు పెంపొందించుకోడం అవసరమన్నారు.

నెహ్రూ చిత్రపటం

న్యూఢిల్లీ, జులై 4: స్వర్గీయ ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ సజీవ చిత్రపటం ఒకదానిని పార్లమెంటు భవనంలోని మధ్యహాలులో ఆవిష్కరిస్తారు.

కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ కార్యవర్గం సమావేశంలో యీ నిర్ణయం తీసుకోవటం జరిగింది. కార్యవర్గసమావేశానికి పార్టీ ఉపనాయకుడు శ్రీ కె. సి. రెడ్డి అధ్యక్షత వహించారు.

నెహ్రూ చిత్రపటాన్ని ఆవిష్కరించటంకోసం ఒక అఖిలపక్ష సంఘాన్ని నియమించనిదిగా లోక్‌సభ సభాపతిని, రాజ్యసభ అధ్యక్షుణ్ణి అభ్యర్థించాలనిగూడా కార్యవర్గం నిర్ణయించింది.

కామన్వెల్తు ప్రధానుల సభకు సుక్రుమా

లండన్, జులై 5: వచ్చే వారం ఇక్కడ ప్రారంభమయ్యే కామన్వెల్తు ప్రధానుల సభకు ఘనా అధ్యక్షుడు శ్రీ సుక్రుమా హాజరవుతారని నిన్న రాత్రి లండన్‌లోని ఘనా హైకమీషనరు ప్రకటించారు.

నెహ్రూ నియోజకవర్గంలో జనసంఘ్ పోటీ

అలహాబాద్, జులై 5: శ్రీనెహ్రూ మృతివల్ల ఖాళీ అయిన పూల్‌పూర్ నియోజకవర్గం నుంచి లోక్‌సభకు జరుగనున్న ఉపఎన్నికకు పోటీ చేయాలని జనసంఘ్ అలహాబాద్ శాఖ నిర్ణయించింది.

సింగరేణి గనులకు రు.330 లక్షల విదేశీద్రవ్యం

గత మూడేళ్లలో విడుదల చేసినట్లు ముఖ్యమంత్రి వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, జూలై 4:

యంత్రాల దిగుమతికి అవసరమయిన విదేశీద్రవ్యం విడుదల చేయనందున సింగరేణిగనుల విస్తరణ కార్యక్రమం నిలిపివేయబడిందన్న వార్త నిజంకాదని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు శాసనసభలో వెల్లడించారు.

ఈ విషయమై వచ్చిన పెక్కు ప్రశ్నలకు జవాబిస్తూ, 1961 ఏప్రిల్‌నుంచి భారత ప్రభుత్వం రు. 330 లక్షలు గత ఫిబ్రవరి ఆఖరువరకు విడుదల చేసిందని, దీనివిస్తారంగా వాడుకోవడం జరిగిందని చెప్పారు. విదేశద్రవ్యం విడుదల కానిదానంగా గనులలో ఉత్పత్తి ఏమీ దెబ్బతినలేదని, పైగా వ్యాగన్లు లేక లక్షటన్నుల బొగ్గుగుట్టలుగా నిలిచిపోయిందని వివరించారు.

గనుల అధికారులు తమ విదేశీ పర్యటన సందర్భంలో విదేశీద్రవ్యం కొంత దుర్వినియోగం గావించారన్న ఆరోపణ నిరాధారమన్నారు. శిక్షణకు వెళ్లిన 12 మంది అధికారులకు అయిన ఖర్చును కోల్ బోర్డు పథకం, సాంకేతిక సహకార వ్యవస్థ, ఉత్పత్తిమండలి, భరించాయని స్పష్టంచేశారు.

శ్రీ జె. వెంకటరావు శ్రీ పి. సత్యనారాయణ వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ ప్రభుత్వానుమతి లేకుండా కొత్తగూడెం పట్టణంలో ప్రముఖ వ్యక్తులకు ఇండ్లస్థలాలు కేటాయించే అధికారం గనుల నిర్వాహకులకు ఇవ్వలేదని తెలిపారు. ఇంకా ఇలా అన్నారు.

"కూపనీ ఏర్పాటు అయినప్పట్నుంచి 46 సంస్థలకు ప్రభుత్వానుమతితో స్థలాలు కేటాయించబడినవి. గతంలో ప్రముఖులు వ్యక్తులకు తాత్కాలిక కట్టడాలు నిర్మించుకునే అవకాశాన్నిచ్చాం. కాని గత 12 సంవత్సరాలుగా ఎవరికీ ఈ సౌకర్యంకూడా కలిగించలేదు. ప్రభుత్వానుమతి లేకుండా స్థలాన్ని తిరిగి ఇంకొకరికి కౌలు ఏర్పరచని ప్రభుత్వం ఇటీవలే కంపెనీకి సూచించింది. భవనాల నిర్మాణానికి లైసెన్సులిచ్చే అధికారం కంపెనీకి ఇవ్వనందుకు అనేకులు పెరుగులోనున్న ఫిర్యాదు గురించి విచారిస్తాను."

"అమ్మకం చేసిన బొగ్గు మొత్తం లెక్కగట్టి బొగ్గు ఫిర్యాదులు వేంచాలనీట్లు తయారుచేయబడుతున్నవి."

కామన్‌వెల్త్ పేదదేశాలలో జీవనవ్యయ ప్రమాణవృద్ధి

బ్రిటన్ నూతన దృక్పథం : రాజ్యాలమధ్య ఉద్రిక్తత తగ్గింపునకు కృషిజరిగే అవకాశం

లండన్, జూలై 5:

ఈ వారంలో యిచ్చట ప్రారంభంకానున్న కామన్‌వెల్తు అధినాయక సమావేశంలో కామన్‌వెల్తులోని పేద దేశాల ప్రజల జీవనవ్యయ ప్రమాణాలను అభివృద్ధిపరచడానికి కామన్‌వెల్తు తీసుకోదగు చర్యపట్ల బ్రిటన్ నూతన దృక్పథం ప్రదర్శించనున్నది. అభివృద్ధిపథకాలకు కామన్‌వెల్తు రాజ్యాలు సమష్టిగా పెట్టుబడిపెట్టడం విషయంలోకూడా బ్రిటన్ నూతన దృక్పథం అవలంబించగలదని అనుకొంటున్నారు.

ప్రపంచంలోని కల్లోలప్రాంతాలలో ఐక్యరాజ్యసమితి శాంతిస్థాపనకు కృషిని మరింత సమర్థంగా నిర్వహించేటట్లు చెయ్యడంగురించి కూడా లండన్‌సభలో చర్చించనున్నారు.

కామన్‌వెల్త్ రాజ్యాంతర్మధ్య ఉద్రిక్తత తగ్గించేమార్గాలపై సమాలోచనలు జరపాలని కూడా చాలామంది ప్రధానమంత్రులు అభిలషించేదుతున్నట్లు తెలుస్తున్నది.

ఇండోనీషియా వైఖరివల్ల మలేసియాలో ఏర్పడిన విషమపరిస్థితి, సైప్రస్ సమస్యలు, బ్రిటిష్ గయానా, దక్షిణరొడీషియాల పరిస్థితివంటి సమస్యలు శాంతి సంధర్భంగా చివరన్నవి.

18 రాజ్యాల సహాయభలో భారతప్రధాని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి సైప్రస్ అధ్యక్షుడు మకారియోస్, జమైకాప్రధాని సర్ అలెగ్జాండర్ బుస్టామాంటే స్వయంగా పాల్గొనడంలేదు.

ఘనా అధ్యక్షుడు ఎన్‌క్రుమా పాల్గొంటారాలేదా అన్నవిషయమై అధికార ప్రకటనకై యింకా నిరీక్షిస్తున్నారు.

బుధవారంనుంచి ప్రారంభంకాగల చర్చలలో పాల్గొనేందుకై వివిధదేశాల ప్రతినిధులు లండన్ చేరడం అప్పుడే ప్రారంభమైంది. కోటి చదరపు మైళ్ళ విస్తీర్ణంకల భూభాగంలో 74 కోట్లమంది ప్రజల ప్రతినిధులు వారంరోజులపాటు సమాలోచనలు జరుపుతారు.

ప్రపంచ పరిస్థితిగురించి, ముఖ్యంగా ప్రాక్పశ్చిమ రాజ్యాల సంబంధాలు గురించి విశదీకరించి నిరాయుధీకరణ సమస్యను గురించి రెండురోజులపాటు సుదీర్ఘ చర్చ జరగగలదు.

తూర్పు ఆసియా పశ్చిమ ఆసియా ఆగ్నేయ ఆసియా ఆఫ్రికా, పరోప వంటి మండలాలలో రాజకీయ, ఆర్థిక పరిణామాలపై కూడా మహాసభ చర్చించగలదు. బ్రిటన్ ప్రధాని సర్ అలెక్ డగ్లస్ హ్యూమ్ అధ్యక్షత వహిస్తారు:

అభివృద్ధి పథకాలకు సమష్టి పెట్టుబడి నిర్వాహకుల్ని చేసేదుకు సభవారు అంగీకరిస్తారనే ఆశాభావాన్ని సర్ అలెక్ ఈవరకే వ్యక్తంచేసి వున్నారు.

కామన్‌వెల్త్ రాజ్యాలు పరస్పరం సహాయపడగల ప్రాజెక్టులపై ప్రభుత్వాధినేతలు ప్రత్యేక పరిశీలనలు జరపాలని, సాంకేతిక సహాయంవంటి కార్యక్రమాలకు సమష్టిగా ఆర్థికసహకారం కలగజేసుదిగునని సర్ అలెక్ సూచించి వున్నారు.

మహాసభ ప్రారంభదశలో వివిధ ప్రభుత్వాధినేతలు తమ తమ విధానాలను, వైఖరులను వివరిస్తూ ప్రకటనలు చేస్తారు.

ఇండోనీషియా ప్రతిఘటనవల్ల మలేసియాకు ఏర్పడిన సైనికాది సమస్యను మలేసియా ప్రధాని శ్రీ తుంకు అబ్దుల్ రహ్మాన్ నిశదపరచుతారు.

ఇండోనీషియాతోసహా ఆగ్నేయ ఆసియాలోని పరిణామాలపట్ల బ్రిటన్, కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలెండ్, భారత్, పాకిస్తాన్, శ్రీలంకనాయకులు సహజంగా ఆసక్తి వుంటుంది.

లావోస్ సమస్యపై అంతర్జాతీయ సంప్రతింపులు జరిపి చేందుకు జరిగిన తాజా పరిణామాలను బ్రిటిష్ ప్రతినిధివర్గం వివరిస్తుంది.

శ్వేతజాతీయుల పాలనలోవున్న దక్షిణ రొడీషియా రాజ్యాంగ పరిస్థితి గురించి ఆఫ్రికన్ నాయకులు తప్పక ప్రస్తావించగలరు. దక్షిణ రొడీషియా ప్రధాని శ్రీ ఇయన్‌స్మిత్ మహాసభకు ఆహ్వానించి వుండలేదు.

క్రితంసారి కామన్‌వెల్త్ అధికారుల సభ 1962 సెప్టెంబరులో జరిగింది. నాటినుంచి కొత్తగా ఏడుగురు సభ్యులైనారు. సోమవారం నాడు న్యాసాలాండు మలావీగా స్వతంత్రరాజ్యమౌతుంది.

క్రిందిరాజ్యాలు కామన్‌వెల్త్ అధినాయక మహాసభలో పాల్గొంటవని:

భారత్, బ్రిటన్, పాకిస్తాన్, కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలెండ్, శ్రీలంక. ఘనా, మలేసియా, నైజీరియా, సైప్రస్, సియారాలియోన్, టాంగన్యికా–జాంజిబార్, జమైకా, ట్రినిడాడ్, టొబాగో, ఉగండా, కెన్యా, మలావి.

అవార్డు

కామన్‌వెల్త్‌కు విశిష్ట సేవ చేసినవారికి, ముఖ్యంగా జాతి సమానత్వానికి, సహనశీలికి పాటుపడుతూ పనిచేసేవారికి నోబుల్ బహుమానంవంటిది యివ్వబడెనని సూచినూ పనుకైకప్రభుత్వం స్థాపనకై కృషిచేస్తున్న బ్రిటిష్ పార్లమెంటరీవర్గం ఒక మెమొరాండంను కామన్‌వెల్త్ సభకు యివ్వదలచింది.

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చర్చ

న్యూఢిల్లీ, జులై 4: లండన్‌లో జరుగనున్న కామన్‌వెల్త్ ప్రధానమంత్రుల మహాసభగురించి కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ కార్యవర్గం నేడు కొద్దిసేపు చర్చించింది.

లండన్ సభలో భారత్‌కు ప్రాతినిధ్యం వహించగల కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ టి.టి. కృష్ణమాచారి, సమాచార శాఖామంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నేటివెనుకే స్వదేశానికి బయలుదేరారు.

లండన్ సభకు ఇదిమిద్దమైన చర్చనీయాంశాలేవీ లేవని, వివిధసమస్యలు ప్రస్తావనకు వచ్చినప్పుడు భారత్ తన దృక్పథం వ్యక్తం చేయాల్సివుంటుందని సభలో తెల్పబడినట్లు తెలుస్తుంది.

ఇప్పుడు కామన్‌వెల్త్ మహాసభ జరగడానికి, బ్రిటన్‌లో ఎన్నికలు జరగనుండడానికి ఎటువంటి సంబంధంలేదని ప్రభుత్వం తరఫున తెల్పారు. శ్రీ నెహ్రూ చెప్పినట్లు మహాసభకు రాజకీయోద్దేశాలు లేవన్నారు.

కశ్మీర్ చర్చకువస్తే భారత్ ఏమిచెప్పాలి? అన్నవిషయంపై పేటీ సమావేశంలో చర్చించలేదు. భారతదేశ త్రులతో కశ్మీర్ సమస్యపై అయూబ్‌ఖాన్ ముచ్చటిస్తారు అని ఒక విలేకరి అడిగిన ప్రశ్నకు ప్రభుత్వ ప్రతినిధి సమాధానమివ్వలేదు.

అపోరధాన్యాల ధరలపైన, కుత ప్రధాన పప్పుల నిషేధంపైన ఈ సమావేశంలో చర్చలు ముగియలేదు.

దక్షిణమండలంలో సేకరణ సుంకం ఎత్తివేసినందువల్ల బియ్యంధర క్వింటాల్‌కు 100 (కిలోలు) 15 పైసలు తగ్గి మూడు సంవత్సరాలకాలంలో అతిస్వల్పమైనదని ఆహారశాఖ ఉపమంత్రి శ్రీ షా నవాజ్‌ఖాన్ అన్నారు.

పొగాకు మహాసభ
9-7-1964 వ తేదీ ఉదయం 9 గంటలకు
గుంటూరు ఎ. సి. కాలేజీలో
ప్రారంభకులు : గౌ॥ శ్రీ॥ మనూభాయిషా
(కేంద్ర వాణిజ్య శాఖామాత్యులు)
అధ్యక్షులు : గౌ॥ శ్రీ॥ కొత్త రఘురామయ్య
(కేంద్ర సహాయ శాఖామాత్యులు)
కేంద్ర డిప్యూటీ మంత్రులు శ్రీయుతులు
ఎన్. వి. రామస్వామి, షానవాజ్‌ఖాన్, డి. ఆర్. చవాన్
వివిధ శాఖలకు చెందిన ప్రధానోద్యోగులు,
ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖామాత్యులు గౌ॥ శ్రీ॥ ఎ. బలరామచెట్టిగారు
పాల్గొనగలరు.
అనంతాతంగా రైతులు, వ్యాపారులు, పాల్గొన ప్రార్థన.
ఆహ్వాన సంఘము.

* వర్గ ప్రకటనలు *

పొస్టువాచీలు, గుండీలు, స్టేషనరీ వస్తువులకు ఏజెంట్లు కావలెను.
India Button Company
Bara Bazaar, Calcutta-7.

నోటీసు

యేలూరు సబార్డినేటు జడ్జీ కోర్టులో
అసలు దావా నెం. 71/1963 లో
I. A 369/64

పిటీషనరు(వాది): వర్ధినేడి నారాయణప్పారావు
రెస్పాండెంట్లు ((ప్రతివాదులు): వర్ధినేడి కృష్ణమూర్తి వగైరా.

యేలూరులోని శ్రీ రమామహల్ సినిమా థియేటరు అందులోని ఎలెక్ట్రిక్ ఫిట్టింగ్సు, ప్రొజెక్టర్లు, వర్ధినేడు వగైరాలు ఒక సంవత్సరకాలము లీజు హక్కు యేలూరులో సబ్ కోర్టువారివల్ల కోర్టుదగ్గర ది 20-7-64 తేదీని పగలు 11 గంటలనుంచి వేలం చేయబడును. సదరు వేలంలో పాడుకొనదలచినవారు కోర్టువారు నిర్ణయించిన యీ దిగువ షరతులకు లోబడే పద్ధతిని పాటుకొనవలెను.

వేలం షరతులు:

(1) కోర్టువారు నిర్ణయించిన సర్కారు పాట రు. 20,000-00. (2) వేలంలో పాడుకొన్నవారు రెండులక్షల రూపాయలకు స్థిరాస్తి పెక్యూరిటీకోర్టువారికి తృప్తికరముగా యివ్వలెను. వ(3) లీజు మొత్తం యావత్తు ఒకేసారిగా ది 3-8-64 తేదినిగాని అంతకుపూర్వముగాని కోర్టులో డిపాజిట్ చేయవలెను. లీజు (4) ది 19-8-64 తేదీతో ప్రారంభము కాబడి ది 18-8-65 తేదీతోఅంతమగును. (5) లీజు దస్తావేజున్నూ పెక్యూరిటిబాండు న్నూ కోర్టువారి పేర ది 3-8-64 తేదినిగాని అంతకుపూర్వముగాని వ్రాసి యివ్వబడవలెను. (6) లీజు షరతు అనంతరం జెన్సీయా సినిమా థియేటరునున్నూ అందులోని అన్ని వరాసులమున్నూ అర్హతగల పొందు యస్.జినీరు గారిచ్చిన ప్రొజక్టర్లున్నూ యితర సరికరములున్నూ మంచిస్థితిలోను పనిచేయు స్థితిలోను వున్నట్లు సర్టిఫికెట్టు పొంది అట్టి సర్టిఫికెట్టునకో కోర్టువారికిగాని కోర్టువారు ఎవరికి వప్పగించమని వుత్తరవుయిస్తే వారికిగానివప్పగించవలెను. (7) వేలంపాటపాడదలచినవారువేలం తేదీకి ఒక రోజు ముందుగా రు. 3000-00 ధరావతు క్రింద కోర్టులో డిపాజిట్ చేయవలెను. పాటలో నిర్వహించినవారు డిపాజిట్ చేసిన సొమ్ములు వారికి వేలంతేదీ దరిమిలాను తిరిగి యివ్వబడును.

ఏలూరు } బి. రాజగోపాలరావు,
2-7-64 } పిటీషనరు తరపు అడ్వకేటు.

తెలుగు పండితుడు స్వయంశిక్షకుడు; హిందీ నేర్చుకొనడానికి వెల రు. 4-50. పోస్టుఖర్చు 0-85
మహాగారడీ విద్య: ఇంద్ర మహేంద్రజాల విద్యలెన్నో గలవి. పోస్టు కర్చులతో రు. 2-80
ఇంగ్లీషు స్వబోధిని: పోస్టుఖర్చుతోరు 6-25
జగన్నాథశర్మ, పి.బి. 1859, మద్రాసు-1

కర్నూలు జిల్లా పరిషత్తు, కర్నూలు

సెలెక్షన్ కమిటీచే ఉపాధ్యాయులను రిక్రూట్‌మెంటు చేయుటకై దరఖాస్తులను అందుకొను ఆఖరు తేది 20-7-1964 వరకు పొడిగించడమైనది.

కర్నూలు } శిక్షకుడు,
2-7-'64 } జిల్లా పరిషత్.

కావలెను

హైదరాబాద్ రోలర్ ఫ్లవర్‌మిల్స్, మౌలాలి యందు పనిచేయుటకై అయిదు యేండ్ల అనుభవముగల ఎలక్ట్రిషియన్ కావలెను, అభ్యర్థికి మోటార్లు, స్టార్టర్లు వగైరాల విషయములో పూర్తి పరిజ్ఞానము వుండవలెను. జీతము రు. 180. దరఖాస్తులో వయస్సు తెలుపుచూ, టెస్టిమోనియల్సు జతపర్చి హైదరాబాద్ రోలర్ ఫ్లవర్ మిల్స్ కంపెనీ లిమిటెడ్, "మసీరెబ్ మంజిల్", అలిడ్ రోడ్, హైదరాబాద్ (ఎ. పి) వారికి వ్రాయగోరడమైనది.

టెండరు నోటీసు

హిందూపూరు మునిసిపాలిటీ
హిందూపూరు.

హిందూపూరు మునిసిపల్ కమిషనరుగారిచే తమ ఆఫీసులో, సిమెంటు కాంక్రీటు రోడ్లు వేయుట, బిల్డింగులు కట్టుట మొదలైన పనులకు 15-7-1964 తేది సా॥ 4 గంటలవరకు సీలుచేసిన కవర్లలో టెండర్లు అందుకొనబడి, అదే దినము సాయంత్రము 4-30 గంటలవరకు అప్పట్లో హాజరైవున్న టెండరర్ల యెదుట టెండర్లు తెరువబడును మునిసిపల్ కమిషనరుమండి టెండరు షెడ్యూళ్లు, 13-7-64 వ తేదీ సాయంత్రము 4 గంటలవరకు సెట్టు ఒకటికి రు 2/- వంతున చెల్లించి ఆఫీసు పని దినములలో పనిజేసినూ పొందవచ్చును.

కే. రామనాథం,
మునిసిపలు కమిషనరు, హిందూపూరు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు (ప్రాజెక్టు విభాగము)
శ్రీశైలము ప్రాజెక్టు, శ్రీశైలము
టెండరు నోటీసు నెం. 5/64-65

ఈ దిగువ నుదహరించిన పనులకుగాను సీలు చేసిన టెండర్లు K2 ఫారములో శ్రీశైలము ప్రాజెక్టు మేనేజింగ్ ఇంజనీరువారిచే శ్రీశైలములో వారి కార్యాలయమునందు 12-8-1964 తేది సా॥ 4-0 గంటలవరకు స్వీకరించబడును.

క్రమ సం.	పని పేరు	ధరావతు	టెండరు ఫారముల ఖరీదు	కంట్రాక్టు కాల పరిమితి
1.	శ్రీశైలము ప్రాజెక్టు కాలనీలో అనువర్తి బిల్డింగు కట్టుటకు	రు. 6250/-	రు. 20-40	12 నెలలు
2.	శ్రీశైలము ప్రాజెక్టు కాలనీలో లేక్‌వ్యూ ప్రాజెక్టు గృహము నిర్మించుటకు	3750/-	20-40	8 నెలలు

టెండరు ఫారములకు అప్లికేషనులు సూపరింటెండింగ్ యింజనీరువారి పర్సనల్ ఏసిస్టెంటుగారికి పంపుకొనవలయును.

టెండరు ఫారముల ఖరీదు మార్కాపురంలోని స్టేటు బ్యాంకు ఆఫ్ ఇండియా బ్రాంచిమీద డ్రాఫ్టుగానిగాని (లేక) మార్కాపురంలో సబ్ ట్రెజరీలో "P.W. III Other Remittances" ఖాతాకు శ్రీశైలము రైటుబాంకుడం డివిజను ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారిపేర చెల్లించి సదరు బ్యాంకు డ్రాఫ్టు (లేక) చలాను దరఖాస్తుతో పంపవలయును.

టెండరు ఫారములకు అప్లికేషనులు 20-7-64 తేదీలోగా పంపుకోవలయును.

టెండరు ఫారములు ఆఫీసు పనిచేయు కాలములో 26-7-64 తేది తర్వాత ఆఫీసునందు దొరకును.

శ్రీశైలం ప్రాజెక్టు సర్కిల్, } (సం) వి. సూర్యనారాయణ,
శ్రీశైలం. } సూపరింటెండింగ్ యింజనీరు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
డివిజనల్ యింజనీరు (హెచ్) ట్రాన్సుపోర్టు & మెషినరీవారి కార్యాలయము, విజయవాడ విభాగము.
చిట్ టెండరు నోటీసు

ఈ క్రింద తెల్పబడిన సామగ్రిని సరఫరా చేయుటకై సీలువేయబడిన టెండర్లు జూడిషియల్ స్టాంపుతో తగురీతిగా పైన వ్రాయబడి ఈ కార్యాలయమునకు 28-7-1964 తేది (జూలై, యిరువది ఎనిమిదవ తేదీ) మ॥ 3 గంటలకుగాని, అంతకుముందుగాగాని చేరునట్లుగా కోరబడుచున్నవి. టెండర్లు అదేరోజున మ॥ 3-30 గంటలకు తెరువబడును.

యంత్ర సామగ్రి పేరు	సంఖ్య	ఎత్తివేయవలసిన డిపాజిట్టు
1. ఆస్ఫాల్ట్ మిక్చరు 7/5 ఘ. అ. పరిమాణముగలవి	12 నెంబర్లు	4,200
2. పాన్ టైపు పైప్రేబేర్లు (పెట్రోలుచే నడుపబడేవి)	6 ,,	300
3. స్క్రీడ్ టైపు పైప్రేబేర్లు (పెట్రోలుచే నడుపబడేవి)	6 ,,	300
4. 35 హెచ్. పి. ట్రాక్టరు	1 నెంబరు	450
5. టిప్పింగ్ టైపు 4 చక్రముల ట్రైలర్ 10 టన్నుల పాడవు	2 నెంబర్లు	325
6. 40 టన్నుల పాడవుగల ట్రాక్టరు ట్రైలర్లు	2 ,,	600
7. 40 టన్నుల రబ్బరు ప్రెషర్‌హోస్‌లో డ్రైవింగ్ హెల్మెట్లు	24 ,,	180
8. కాస్టన్ టేప్	1 నెంబరు	1,000
9. 4" వ్యాసముగల 200"ల వరకు రంధ్రములను చేయుటకు హోండ్‌బోరింగ్ సెట్లు	6 నెంబర్లు	900

గమనిక: సరఫరాను గురించిన యితర వివరములు మరియు సాధారణ షరతులు మున్నగువానిని గూర్చి "డివిజనల్ యింజనీరు (హెచ్), టి. & ఎం. డివిజన్, విజయవాడవారికి ఏ స్టేటు బ్యాంకు ఆఫ్ ఇండియాలోగాని లేక ప్రభుత్వ ట్రెజరీలోగాని రు. 10+0.20 పైసలను "Highways Suspense - III other Remittances" అనే పేరుతో టెండరు షెడ్యూళ్ల ఖరీదునుగాని చెల్లించి, 27-7-64 తేదీ వరకు వారినుండి పొందవచ్చును.

షరా: ఒకతడవ చెల్లించిన టెండరు ఫారముయొక్క నేలం ఎట్టి పరిస్థితులలోను తిరిగి వాపసు యివ్వబడదు. నెం. 8 వ అంశమునకు డి. జి. ఎస్. డి గ్రేడెడ్ మెషిన్లు తయారుచేయువారే టెండరు చేయవలెను.

ఎస్.ఎస్. శాస్త్రి,
డివిజనల్ యింజనీరు (హెచ్).
టి. & ఎం. డివిజన్. విజయవాడ.



జూలై 1 నుంచి అమలులోకి వచ్చిన కొత్త నాణాలు. వీటిని ఇప్పుడు పైసలుగా వ్యవహరిస్తారు. నయా పైసలు అనరు.

క్రీడారంగం

వింబుల్డన్ ఫైనల్సు:

బ్యూనోకు స్త్రీల ఛాంపియన్ షిప్: స్టోలేకు 2 విజయాలు

లండన్, జూలై 4: కుమారి మారియా బ్యూనో ((బ్రాజిల్), నిరుటి ఛాంపియన్ మార్గరెట్ స్మిత్‌ను (ఆస్ట్రేలియా) 6-4, 7-9, 6-3 గేములతో ఓడించి వింబుల్డన్ లాన్ టెన్నిస్ ఛాంపియన్ షిప్‌ను నేడు తిరిగి సాధించారు. నిన్న పురుషుల సింగిల్స్ ఫైనలులో ఓడిపోయిన ఫ్రెడ్ స్టోలే నేడు తన పార్టనర్‌లతో కలిసి డబుల్స్ ఛాంపియన్‌షిప్‌ను, మిక్స్‌డ్ డబుల్స్ ఛాంపియన్ షిప్‌ను గెలుచుకొన్నారు.

ఫైనల్సు ఫలితముల వివరమిది;

స్త్రీల సింగల్స్:

మారియా బ్యూనో ((బ్రాజిల్): మార్గరెట్ స్మిత్ (ఆస్ట్రేలియా) 6-4, 7-9, 6-3.

జంటలు: శ్రీ స్టోలే, కుమారి టర్నర్ (ఆస్ట్రేలియా): శ్రీ ఫ్రైచర్ కుమారి స్మిత్ (ఆస్ట్రేలియా) నిరుటి జేతలు సా 6-4, 6-4.

పురుషుల డబుల్స్: హెచిట్, స్టోలే (ఆస్ట్రేలియా 1962 విజేతలు); ఎమర్సన్, ఫ్లెచర్ (ఆస్ట్రేలియా) 7-5, 11-9, 6-4.

స్త్రీలడబుల్స్; స్మిత్, టర్నర్ (ఆస్ట్రేలియా): బిల్లీమాఫెట్, శ్రీమతి జె. పమ్మాన్ (అమెరికా) 7-5, 6-2.

శ్రీ చందూలాల్ కందార్.
1964-65 హిందూస్థాన్ వాణిజ్యమండలి అధ్యక్షుడుగా ఎన్నికైనారు.

గోదావరి రైలు-రోడ్ వంతెన నిర్మాణానికి పూనుకోవాలి

ప్రజాభిప్రాయాన్ని మన్నించాలని కేంద్రానికి రాజమండ్రి పౌరసభ విజ్ఞప్తి

రాజమండ్రి, జూలై 4: గోదావరినదిపై రైలురోడ్డు వంతెన నిర్మాణ అవశ్యకతనూ-అవసరమునూ గుర్తించి వెంటనే అట్టి నిర్మాణానికి ప్రభుత్వం పూనుకోవాలనీ, ఆర్థిక మంత్రి ప్రాంతీయ లూర్వ్యలో అడ్డు రావడం అధర్మమనీ, శ్రీ మర్రువాడ రామమోహనరావు అనే 25 సం.ల కాకినాడ యువకుని, ఆరవరోజు ఉపవాస నిరసనదీక్షలో గత బుధవారం ప్రకాశం విగ్రహసమీపంలో, అడ్వకేటు (మట్టూరి సోమసుందరం అధ్యక్షతన పౌరసభ జరిగింది.

రైలురోడ్డు వంతెన అవసరము స్థానికులదేగాదనీ ఆ అవసరము జాతీయావసరమన్న విషయం జాతీయ రహదార్ల-రైల్వేమంత్రిత్వ శాఖలేనాడో గుర్తించినవనీ, రాష్ట్రప్రభుత్వం ఉదారంగా ఒకకోటి రూపాయలు తమవంతు ఖర్చుగా యివ్వనున్నాకూడా, కేంద్ర ఆర్థిక మంత్రిత్వం అడ్డురావడం అపోహకు తావిచ్చిందనీ-యీ యువకుడు నిరశనదీక్ష బూనే అవేదనకల్గించిందనీ, వెంటనే భారత ప్రభుత్వం అట్టి రైలురోడ్డు వంతెన నిర్మాణానికి పూనుకుని, నిరశనవ్రతాలూ ప్రజాందోళనలూ జరగకుండా ప్రజాభిప్రాయం మన్నించి ఆచరణలో పెట్టమనీ కోరుతూ సర్వశ్రీ మట్టూరి వెంకటసోమసుందరం, ఆచార్య దామెర్ల వెంకటరావు, మద్దూరి శివరామకృష్ణయ్య, మున్సిపల్ ఉపాధ్యక్షుడు బాలాజీదాస్, వసం వాగేశ్వరరావు, చిట్టూరి ప్రభాకరచౌదరి ప్రభృతులు ప్రసంగించారు.

శ్రీ రామమోహన్ విన్న ఉల్లాసంగా వున్నారు. ఈ రైలురోడ్డు వంతెన నిర్మాణ విషయంలో బోర్కుంచేసుకోవలసిందిగా కోరుతూ శ్రీ సోమసుందరం విన్న ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రికి, కేంద్రమంత్రి శ్రీ సంజీవరెడ్డికి, కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్‌కు, కేంద్రమంత్రి డా. కె. ఎల్. రావుకు, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి, మంత్రులు శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి, శ్రీ తోట రామస్వామిగార్లకు టెలిగ్రాములిచ్చారు.

కర్నూలుజిల్లాలో 45 చౌకధరదుకాణాలు

ప్రభుత్వానికి విజ్ఞప్తి: కె. సి. కాల్వకు నీర్లు

కర్నూలు, జూలై 3: కర్నూలు జిల్లాలో 45 చౌక ధర దుకాణాలు పెటమని ప్రభుత్వాన్ని కోరినటు, జిల్లాలో ఆహార ధాన్యాలు తక్కువ కాబట్టి మహబూబ్‌నగర్, ఎర్రమనోడాపని, గుంటూరు జిల్లాలనుండి దిగుమతుల మూలంగా నిల్వలలో ఏర్పడే లోటును భర్తీ చేసుకోవచ్చునని ప్రభుత్వము నిల్వ నిస్తున్నదనీ జిల్లా కలెక్టరు శ్రీ ఎస్. ఎ. ఖాదర్ మొన్న ఇక్కడ సంతకా విలేకరుల సమావేశంలో చెప్పారు.

ఈనెల 4, 5 తేదీలలో కె సి కెనాలుకు నీరు వదులుతారనీ, ఆ తరువాత మాగాణి పంటలు పెట్టుకోవడం ప్రారంభించవచ్చని కూడా కలెక్టరు చెప్పారు జిల్లాలో వర్షం సకాలంలో కురిసినందుకు తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు.

నూన్‌ప్రింట్ కొరత
ప్రభుత్వానికి ఐ. ఇ, ఎన్. ఎస్. విజ్ఞప్తి

బొంబాయి, జూలై 1: నూన్‌ప్రింటు కొరతనుబట్టి ముఖ్యంగా ఇటీవలినాళ్లలో వార్తాపత్రికలు ఎదుర్కొంటున్న ఇక్కట్లను గురించి, భారత, ప్రాచ్య వార్తాపత్రికాసంఘం అధ్యక్షుడు శ్రీ ఎ. కె. సర్కార్, సిబ్బంది సంఘం 25 వ వార్షికమహాసభలో ప్రసంగిస్తూ ప్రస్తావించారు.

నూన్‌ప్రింటుకు సంబంధించిన కొన్ని వివరాలను ఉటంకించి పత్రికల సర్క్యులేషన్‌ను నత్తీకరించటంగాని, పుటలను 1957 స్థాయికి నవరించటం చేయటంగాని జరగరాదని అయన సూచించారు.

నూన్‌ప్రింటు కొరతను పెద్ద చిన్న పత్రికలపట్ల వివాదాంశంగా చేయరాదన్నారు. ఈ కొరతకు కృత్రిమకారణులే కారణమనీ, వాటిని ప్రభుత్వంఒక్కటే తొలగించగలదనీ గూడా శ్రీ సర్కార్ చెప్పారు.

సేపామిల్లుగాక, అదనంగా కనీసం ఒక్క నూన్ ప్రింటు ఫ్యాక్టరినైనా స్థాపించటాన్ని గురించి సంబంధితవర్గాలు జరిపేనిమిత్తం యీ సంఘం ఒక ప్రత్యేకసంఘాన్ని ఏర్పాటు చేసింది.

ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ మృతికి సంతాపం తెలుపుతూ భారత, ప్రాచ్య పత్రికాసంఘ సమావేశం ఏకగ్రీవంగా ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

శ్రీ కె. ఎం. చెరియన్ ఎన్నిక

1964-65 కు శ్రీ కె. ఎం. చెరియన్‌ను (మళయాళ మనోరమ) అధ్యక్షుడుగా యీ సమావేశం ఎన్నుకున్నది.

డిప్యూటీ ప్రెసిడెంటుగా శ్రీ జి. ఎస్. సాహి (హిందూస్థాన్ టైమ్స్), వైస్ ప్రెసిడెంటుగా శ్రీ సి. జి. కె. రెడ్డి (స్పోర్ట్ అండ్ పాస్ట్ టైమ్స్), గౌరవ కోశాధికారిగా, శ్రీ జె. ఎం. డినూజా (ఇండస్ట్రియల్ వీక్లీ ఆఫ్ ఇండియా) ఎన్నికైనారు.

ఉత్తమ పంచాయతీ సమితి

హైదరాబాద్, జూలై 3: మెదకు జిల్లాలో, మెదకు పంచాయతీ సమితిని ఉత్తమ పంచాయతీ సమితిగా ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వమునుండి ఈ సమితికి రు 10 వేలు నగదు బహుమతి లభిస్తుంది.

ఆంధ్రప్రదేశ్‌లో కుష్ఠురోగ నిర్మూలనకు కృషి

కేంద్ర ఆరోగ్యమంత్రి డా॥ సయ్యద్ అసంతృప్తి: కుష్ఠురోగుల సేవానిరతుల మహాసభలు ప్రారంభం

(స్వకీయ విలేఖరి)

రాజమండ్రి, జూలై 3: తృతీయ ప్రణాళికాకాలంలో ఆంధ్రప్రదేశ్‌లో కుష్ఠురోగ నివారణ, నిరోధక కార్యక్రమాన్ని అమలుజరిపే నిమిత్తము కేంద్ర ప్రభుత్వం రు. 18 లక్షలు కేటాయించగా యింతవరకు రు. 3.71 లక్షలు మాత్రమే ఖర్చు చేయబడినది; ఆంధ్రప్రదేశ్‌లో 100 మంది ప్యారా-మెడికల్ వర్కర్లు (వైద్య కార్యకర్తలు) పనులు లేక వూరకే వుంటున్నారంటూ కేంద్ర ఆరోగ్యశాఖమంత్రి డా॥ సుశీలాసయ్యద్ తమ అసంతృప్తిని వెల్లడించారు.

ఆంధ్రప్రదేశ్ కుష్ఠురోగుల సేవానిరతుల ప్రథమ మహాసభలను నేటి సాయంత్రం విక్రమపాలలో ప్రారంభిస్తూ, ఆంధ్రప్రదేశ్‌లో కుష్ఠురోగ నివారణకృషి విషయంలో తమకు కలిగిన ఆశాభంగమును పై విధంగా వెల్లడించారు.

మూడురోజుల్లో జరిగే ఈ మహాసభలను, స్థానిక శ్రీ గౌతమ్ జీవితకారుణ్య సంఘం అన్నపరందేవస్థానంవారు కలిసివిహారాలుచేశారు. నేటి మహాసభకు రాష్ట్ర ఆరోగ్యమంత్రి శ్రీ యార్లగడ్డ శివరామప్రసాద్ అధ్యక్షత వహించారు; రాష్ట్ర వైద్యశాఖ, ప్రజారోగ్య శాఖల డైరెక్టర్లు ముగ్గురు విదేశీయులతో సహా మొత్తం 135 అధికార అనధికార ప్రతినిధులు హాజరయ్యారు. వీరిలో శ్రీ మూర్తిరాజులో సహా ప్రముఖ సర్వోదయ కార్యకర్తలుకూడా వున్నారు.

మహాసభ ప్రారంభంలో అభ్యర్థన సంఘాధ్యక్షుడు (శ్రీ ఎ. బి. వాగేశ్వరరావు, ప్రధాన అతిథి డా॥ సుశీలాసయ్యర్‌ను, ప్రతినిధులకు స్వాగతం చెప్పారు. సర్వోదయ నాయకుడు ప్రభాకర్‌జీ డా॥ సుశీలాసయ్యర్‌ను అదర్శ సేవా కార్యకర్తగా అభివర్ణిస్తూ సదస్సులకు పరిచయం చేశారు. రాష్ట్రపతి రాధాకృష్ణన్ ఉపరాష్ట్రపతి డా. జాకీర్ హుసేన్, ప్రధాని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి, గవర్నర్ శ్రీ గిరి, రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి, కేంద్ర కార్మికమంత్రి శ్రీ సంజీవయ్య, తదితరులు పంపిన సందేశాలను కార్యదర్శి శ్రీ మండవల్లి అనిపించడం చదివారు.

రాష్ట్రారోగ్యశాఖ మంత్రి శ్రీ శివరామప్రసాద్ మాట్లాడుతూ, రాష్ట్రంలో కుష్ఠురోగం ఎంతగా వ్యాపించివున్నదీ, తన్నిరోధానికి తీసుకున్న చర్యలను, కుష్ఠురోగ నిర్మూలన కేంద్రాల యిరత స్వచ్ఛంద సంస్థలు చేసున్న కృషిని, యీ వ్యాధి నిర్మూలనకై చేసిన ఖర్చును వివరించారు. ఆధునిక మందులను, శస్త్రచికిత్సాపద్ధతులను ఉపయోగించుకోవాలని కోర్కె వక్కాణించారు.

అంతకుముందు కేంద్ర రక్షణశాఖ ఉపమంత్రి డా. డి. ఎస్. రాజు కుష్ఠురోగ నిర్మూలన, సరోజా కృషిని వివరించే చిత్రపటాలను ప్రదర్శనను ప్రారంభోత్సవం చేశారు.

డా॥ సుశీలాసయ్యర్ ప్రసంగము

కేంద్రంలో ఆరోగ్యమంత్రి డా. సుశీలానయ్యర్ తమ ప్రారంభోపన్యాసంలో యింకా ఇలా అన్నారు: "ఆంధ్రప్రదేశ్, మద్రాసు రాష్ట్రాలలో కుష్ఠు వ్యాధి ఎక్కువగావున్నది. దేశం మొత్తంమీద అందరావేయబడిన కుష్ఠురోగులలో దాదాపు సగముంది యీ రెండురాష్ట్రాలలోనే వున్నారు. ఈ వ్యాధి నిర్మూలనకు చేయవలసింది చాలావుంది. ఈ విషయంలో, కేటాయించిన మొత్తమును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము తృతీయప్రణాళికాకాలంలో పూర్తిగా ఖర్చుచేసి మరికొన్ని విధులకై రావాలి. పనిలేక వూరకవుంటున్న వైద్య కార్యకర్తలకు పని కల్పించే విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వము మూడు రాష్ట్రాలలో కుష్ఠు నిరోధకక్రమశిక్షణ వ్యవస్థందే కార్యకర్తలు గూడా పాల్గొనేట్లు చూడాలి. నేడు కుష్ఠురోగులకందరికీ చికిత్సాసదుపాయాలు సమకూర్చినా, ఈ వ్యాధిని నిర్మూలించడానికి మనకు మరొక తరం పడుతుంది. కుష్ఠువ్యాధిని అదుపులో పెట్టడానికి దేశంలో 5-6 సంవత్సరాల కేంద్రాలు సరిపోవన్నా, ఇంతవరకు మనము కుష్ఠురోగ సమస్యను స్పృశించట్లు కూడాలేదు. ఈ వ్యాధి నిరోధకకార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి, ఆ పనికే అంకితమయ్యే కార్యకర్తలు కావాలి.

కుష్ఠురోగనిర్మూలనకు, నివారణకు "విదేశీ మిషన్సు" వారు ప్రశంసనీయంగా కృషిచేస్తున్నారు. వారికి మనము కృతజ్ఞులము. ఈ కృషిలో మనకు సహకరించదగున్న ప్రపంచ ఆరోగ్యసంస్థ, 'యునిసెఫ్' వారికి కూడా మన కృతజ్ఞతాభివందనములు. ఇలా విదేశీ సంస్థలు సహకరిస్తున్నప్పటికీ, కుష్ఠురోగనిర్మూలన విషయంలో చివరకు మన భారాన్ని మనమే వహించడం చాలా ముఖ్యము. గనుక ప్యారా-మెడికల్‌వర్కర్ల శిక్షణకార్యక్రమం చాలా ముఖ్యమైనది. ఈ శిక్షణ కేంద్రాలు యివ్వాడు 8 వున్నాయి. త్వరలో మరో రెండు ప్రారంభించబడుతవి. ఈవైద్య కార్యకర్తలు సేవాపరాయణతతో పనిచేయాలి.

ఇంతవరకు జరిగిన సర్వేలబట్టి, 25 లక్షల మందికి కుష్ఠువ్యాధి సోకినట్లు అంచనా వేయబడినది.

ఇంతమంది కేసులలో సగం కేసులుమాత్రమే రిజిస్టర్ చేసుకోబడినవి. 4.97 లక్షలమంది మాత్రము చికిత్సపొందుతున్నారు. ఈ పరిస్థితి నాకు అసంతృప్తికరంగా వుంది. కుష్ఠురోగులందరికీ చికిత్స జరిగేందుకు తీవ్రంగా కష్టపడి కృషిచేయవలసియున్నది.

360 లక్షలమంది జనాభాకల ఆంధ్రప్రదేశ్‌లో 25 లక్షలమందికలు ప్రాంతం మాత్రమే సర్వే చేయబడినది. రాష్ట్రంలో 5½ లక్షలు కుష్ఠురోగులున్నారని అంచనా వేయబడినది. కాగా, వీరిలో 3 లక్షలమందిని మాత్రమే చికిత్సార్థం నమోదుచేసుకోవడమైనది. ఇలా నమోదు చేసుకున్నవారిలో సగానికి తక్కువమంది మాత్రమే చికిత్స పొందుతున్నారు. దీన్నిబట్టిచూస్తే ఆంధ్రప్రదేశ్‌లో, యీ విషయంలో యింకా చేయవలసిన కృషి ఎంతోవుందని స్పష్టపడుతున్నది. ఆంధ్రప్రదేశ్‌లో కుష్ఠురోగ సమస్యను దిఙ్మాత్రంగానైనా స్పృశించినట్లు లేదు."

ఉద్యోగులు-ఉద్యోగాలు

హైదరాబాద్, జూలై 1: డెన్మార్కులో సహకార తరగతినుండి తిరిగివచ్చిన ఆనంతరము పి.కరియప్ప ఐ.ఎ.ఎస్. ను మరల సహకార సంస్థల రిజిస్ట్రారుగా నియమించారు.

సాధారణ పరిపాలనా శాఖలో అండర్ సెక్రటరీ (శ్రీ కె. చ. కవర్తి ఐ.ఎ.ఎస్.ను తిరుపతి మంజూరైన (శ్రీ ఎం.ఎస్.నీరరాఘవన్ స్థానే విజయవాడ డివిజన్ సబ్ కలెక్టరుగా నియమించారు.

పరిరంగల్లు జిల్లాలో (శ్రీ ఎస్. లక్ష్మీనారాయణను ద్వితీయ శ్రేణి మాజీ స్టేటుగా నియమించారు.

(శ్రీ ఎస్.ఆర్.గోవిందరాజన్ ఐ.ఎ.ఎస్‌ను నిజామాబాద్ జిల్లాలో తృతీయ మాజీ స్టేటుగా నియమించారు.

హైదరాబాద్ 4 వ సిటీ మాజీ స్టేటును (పథమ శ్రేణి స్పెషల్ మాజీ స్టేటుగా నియమించారు.

(శ్రీ పి.హెచ్. (పసాదరావు పట్నాయక్, (శ్రీ ఎస్.రాజగోపాలంను (శీకాకుళముజిల్లాలో (పథమ శ్రేణి మాజీ స్టేట్లుగా నియమించారు.

'కొంకణ్ సేవక్' జలప్రవేశం

రిజెకా, యుగోస్లావియా, జూలై 2: ఇటలీకి సమీపంలో ఉన్న యుగోస్లావియా నౌకా నిర్మాణ కేంద్రం టిటోవా (బోడ్ (నడిపిట్‌లో నిర్మించబడిన 'కొంకన్ సేవక్' కు వేడుక మహారాష్ట్ర ముఖ్యమంత్రి సతి (శీమతి సత్యభామాబాయి నాయక్ జలప్రవేశం కావించారు.

గోవా చౌగులే స్టీమ్‌షిప్స్ కంపెనీ ఆర్డరిచ్చిన 11800 టన్నుల బరువు నౌకలలో ఇది మొదటిది. మిగతా రెండు నౌకలు కూడా ఈ నౌకా నిర్మాణ స్థలంలోనే నిర్మింపబడతాయి.

గోదావరి రైలు-రోడ్ వంతెన నిర్మాణానికి పూనుకోవాలి

ప్రజాభిప్రాయాన్ని మన్నించాలని కేంద్రానికి రాజమండ్రి పౌరసభ విజ్ఞప్తి

రాజమండ్రి, జూలై 4: గోదావరినదిపై రైలురోడ్డు వంతెన నిర్మాణ అవశ్యకతనూ-అవసరమునూ గుర్తించి వెంటనే అట్టి నిర్మాణానికి ప్రభుత్వం పూనుకోవాలనీ, ఆర్థిక మంత్రి ప్రాంతీయ లూర్వ్యలో అడ్డురావడం అధర్మమనీ, శ్రీ మర్రువాడ రామమోహనరావు అనే 25 సం.ల కాకినాడ యువకుని, ఆరవరోజు ఉపవాస నిరసనదీక్షలో గత బుధవారం ప్రకాశం విగ్రహసమీపంలో అడ్వకేటు (మట్టూరి సోమసుందరం అధ్యక్షతన పౌరసభ జరిగింది.

రైలురోడ్డు వంతెన అవసరము స్థానికులదేగాదనీ ఆ అవసరము జాతీయావసరమన్న విషయం జాతీయ రహదార్ల-రైల్వేమంత్రిత్వ శాఖలేనాడో గుర్తించినవనీ, రాష్ట్రప్రభుత్వం ఉదారంగా ఒకకోటి రూపాయలు తమవంతు ఖర్చుగా యివ్వనున్నాకూడా, కేంద్ర ఆర్థిక మంత్రిత్వం అడ్డురావడం అపోహకు తావిచ్చిందనీ-యీ యువకుడు నిరశనదీక్ష బూనే అవేదనకల్గించిందనీ, వెంటనే భారత ప్రభుత్వం అట్టి రైలురోడ్డు వంతెన నిర్మాణానికి పూనుకుని, నిరశనవ్రతాలూ ప్రజాందోళనలూ జరగకుండా ప్రజాభిప్రాయం మన్నించి ఆచరణలో పెట్టమనీ కోరుతూ సర్వశ్రీ మట్టూరి వెంకటసోమసుందరం, ఆచార్య దామెర్ల వెంకటరావు, మద్దూరి శివరామకృష్ణయ్య, మున్సిపల్ ఉపాధ్యక్షుడు బాలాజీదాస్, వసం వాగేశ్వరరావు, చిట్టూరి ప్రభాకరచౌదరి ప్రభృతులు ప్రసంగించారు.

శ్రీ రామమోహన్ విన్న ఉల్లాసంగా వున్నారు. ఈ రైలురోడ్డు వంతెన నిర్మాణ విషయంలో బోర్కుంచేసుకోవలసిందిగా కోరుతూ శ్రీ సోమసుందరం విన్న ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రికి, కేంద్రమంత్రి శ్రీ సంజీవరెడ్డికి, కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్‌కు, కేంద్రమంత్రి డా. కె. ఎల్. రావుకు, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి, మంత్రులు శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి, శ్రీ తోట రామస్వామిగార్లకు టెలిగ్రాములిచ్చారు.

అస్సాంలో వరదలవల్ల నష్టం

షిల్లాంగ్; జూలై 3: అస్సాంలో వరదలవల్ల శిబ్‌సాగర్ జిల్లాలో 125 గ్రామాలకు దెబ్బ దగిలినట్లు అస్సాం రినిమ్యాశాఖ సహాయమంత్రి తెలియజేశారు. గోరాఘాట్ సబ్ డివిజన్‌లో 50 శాతం ఇళ్లు వరద నీళ్లలో మునిగిపోతున్నాయి. వరిప

అవినీతి విషయమై మంత్రులో వలసివచ్చే మంత్రులు

దర్యాప్తులో సహకరించకపోతే రాజీనామా చేయించాలి: నందా పథకం

న్యూఢిల్లీ, జూలై 5: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మంత్రులకు సంబంధించి వచ్చే అవినీతి ఆరోపణలపై చర్య తీసుకొనేందుకు దేశీయాంగమంత్రి శ్రీ జి. ఎల్. నందా ఒక పథకానికి తుది రూపం ఇచ్చారు.

శ్రీ నందా ఇంతకుముందు మరొక పథకాన్ని తయారుచేశారు. ఆ పథకాన్ని అనుసరించి కేంద్రమంత్రులపై వచ్చే ఆరోపణలను కూర్చి ప్రధానమంత్రి, రాష్ట్ర మంత్రులపై వచ్చే ఆరోపణలను గూర్చి ఆ యా రాష్ట్రాల ముఖ్యమంత్రులు దర్యాప్తు జరుపవలసి ఉంటుంది. శ్రీ నందా ఇప్పుడు సంతానం సంఘం సిఫార్సులలో కొన్నిటిని చేర్చి ఈ కొత్త పథకానికి తుదిరూపం ఇచ్చారు.

పదిమంది గాని, లేక అంతకంటే ఎక్కువ మందిగాని శాసనసభ్యులు ఒక మంత్రిపై కొన్ని ఆరోపణలు చేసినప్పుడు, ఆ ఆరోపణలను గూర్చి జరిగే దర్యాప్తులో ఆ మంత్రి సహకరించకపోతే అయనచేత బలవంతంగా రాజీనామా చేయించాలన్నది ఈ పథకంలో ఒక ముఖ్యమైన అంశం. దర్యాప్తు అనంతరం ఆరోపణలు బుజువు అవుతే, ఒక నిర్దిష్ట మండలి తగు ప్రకారం ఆమోదించిన దర్యాప్తు నివేదికను అనుసరించి దర్యాప్తు శాఖ పేరిట నియోగించబడిన అధికారం ఉంటుంది. అనవసరమైన జాప్యాలన్నిటిని స్వేచ్ఛగా, సమగ్రంగా పరిశీలించే అవకాశం ఉంటుంది.

అక్రమ ఆరోపణలు చేసేవారిపై చర్యలు

దేశీయాంగమంత్రి రూపొందించిన ఈ కొత్త పథకం కాంగ్రెసుపార్టీ కేంద్ర పార్లమెంటరీబోర్డుకు సమర్పించబడింది. బోర్డు పరిశీలన అనంతరం, మంత్రివర్గం ఆమోదం పొందడానికి దానిని పంపటం జరుగుతుంది.

మంత్రులపై అక్రమంగా, ఆధారరహితంగా ఆరోపణలు రాకుండా ఉండేనిమిత్తం శ్రీ నందా ఈ పథకంలో కొన్ని రక్షణలు కల్పించారు. ఏ పిర్యాదు చేయదలిచినా కనీసం పదిమంది శాసనసభ్యుల సంతకాలు అవసరమన్నది వీటిలో మొదటిది. తమపై చేసిన ఆరోపణలు బుజువుకానివిషయంలో, ఆరోపణలు చేసినవారిపై చర్య తీసుకునే అధికారం మంత్రికి ఉంటుంది. ఈ రక్షణలు అల్పసంఖ్యాకులైన శ్రీ నందా సంతానం సంఘం సిఫార్సులకు కొంత భిన్నంగా వ్యవహరించారు.

అయితే మంత్రులు, శాసనసభ్యుల ప్రవర్తనకు సంబంధించి ఒక నియమావళికూడా శ్రీ నందా రూపొందించారు.

దేశీయాంగ మంత్రి వివరణ

రాజధానీనగరంలో ప్రభుత్వ వ్యవస్థను సమర్థవంతంచేసి, మిగతదేశానికి ఆదర్శప్రాయముగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నించాలనుకుంటున్నట్లు దేశీయాంగమంత్రి నిన్న ఇక్కడ ప్రకటించారు.

తమ దృష్టికి తేబడిన ప్రతి అవినీతి విషయంపైన చర్య తీసుకుని, పేరుమోసిన వ్యక్తులపైనుగూడా చేస్తామనికూడా ఆయన డిల్లీ పరిపాలన సదాచారసమితి అధ్యక్షుడైన తన నివాసంలో విలేకరులతో చెప్పారు.

అవినీతి నిర్మూలనగోష్ఠికి ప్రారంభోత్సవంజరుపుతూ తెల్పారు.

ఇప్పుడు నిత్యం తాము తమ భవనంవద్ద ప్రయాణం పిరాదులను సమాదుచేసుకుంటున్నందున్న, అవినీతిపరులు తప్పుడు పనులు తమకు రక్షణ లేకపోయిందని ఏ వ్యక్తి అనవీలుకాదని శ్రీ నందా అన్నారు.

అవినీతివల్ల కలిగే నివారకర పరిణామాలను ప్రజలు గ్రహించి, ఆ ఆపదల్నిని నిర్మూలించేందుకు చేస్తున్న కృషిలో ప్రభుత్వంలో సహకరించగలరన్న ఆశాభావం వ్యక్తంచేశారు.

అవినీతిని నిరోధించక పోయినట్లయితే మన అభివృద్ధి ప్రణాళికలకు అంతరాయం ఏర్పడుటయేకాక, దేశస్వాతంత్ర్యంకోసం పోరాడినవారు కన్నకలలు ఫలించనికూడా శ్రీ నందా చెప్పారు.

దేశీయాంగశాఖ సహాయమంత్రి శ్రీ జైసుఖ్‌లాల్ హాథీ తమ అధ్యక్షోపన్యాసంలో కొనసాగిస్తూ, ప్రజలలో నైతిక జిజ్ఞాసను జాగృతం చేయాలనీ, అవినీతి నిర్మూలనకు ప్రభుత్వం చేస్తున్నకృషికి వారి మద్దతు పలుపాలనీ సూచించారు.

ప్రణాళిక సంఘం సభ్యుడు శ్రీ శ్రీమన్నారాయణ గోష్ఠికి ఒక వ్యాసం సమర్పించారు. రాజకీయ వక్తలకు, ఎన్నికలలో పోటీచేసే అభ్యర్థులకు, ఎన్నికల నిమిత్తం ధనం సమకూర్చేవారితో మొహమాటాలు లేకుండా చేసేందుకుగాను, ఎన్నికల ఖర్చులు తగ్గించడానికి తీసుకొనదగు రెండు చర్యలను ఈ వ్యాసంలో ఆయన సూచించారు. (1) ఎన్నికలకు సంబంధించిన ప్రతిపాదిక ప్రచారం (అనగా అభ్యర్థులకు సంబంధించిన సమాచారం, వారి చిహ్నాలు, పార్టీ ఎన్నికల (పణాళిక) ఎన్నికల కమిషన్ నిర్వహించాలి. (2) అభ్యర్థులందరికీ సమిష్టిగా ఒకవేదికను ఏర్పాటుచేసేందుకు ప్రతి నియోజకవర్గానికి తటస్థ ప్రచారమండలి నొకటి నియమించాలి.

రాజ్యసభ ఉపాధ్యక్షురాలు శ్రీమతి వయొలెట్ ఆల్వా, శ్రీయుతులు నాథ్ లాల్ జీ, కె. కె. షా, కాకాసాహెబ్‌కలేల్కర్ మొదలైన వారుకూడా ప్రసంగించటమో, వ్యాసాలు సమర్పించటమో చేశారు.

ఈగోష్ఠి రేపుకూడా కొనసాగుతుంది.

సదాచారసమితి, అవినీతికి వ్యతిరేకంగా తాను తలపెట్టిన ఉద్యమాన్ని కొనసాగించడానికి భారత సేవకసమాజంతో కలిసి వచ్చేవారం ఒక మహాసభ ఏర్పాటు చెయ్యాలని సంకల్పించింది.

శ్రీ నందా 66 వ జన్మదినోత్సవం

పలువురి శుభాకాంక్షలు

న్యూఢిల్లీ, జూలై 4: దేశీయాంగమంత్రి శ్రీ జి. ఎల్. నందా నేడు 66 వ జన్మదినోత్సవాన్ని జరుపుకున్నారు.

మంత్రులు, పార్లమెంటు సభ్యులు ప్రభృతులు అనేకులు శ్రీ నందా నివాసగృహానికివెళ్లి ఆయనకు శుభాకాంక్షలను తెల్పారు. ప్రధాని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి శ్రీ నందాకు ఒక పుష్పగుచ్ఛాన్ని పంపించారు.

పాట్నాలో సమావేశం

నేడు పాట్నాలో శ్రీ నందా జన్మదినోత్సవ సందర్భంలో బీహారురాష్ట్ర భారత సాధు సమాజ్ ఆధ్వర్యంలో ఒక సమావేశం జరుపబడింది.

బీహారు గవర్నరు శ్రీ అనంతశయనం అయ్యంగారు మాట్లాడుతూ నేడు శ్రీ నందా పేరు సదాచారం, అవినీతి నిర్మూలనక్షేత్రంలో మిళితమై ఉన్నదని అన్నారు. సభకు బీహారు మాజీముఖ్యమంత్రి పండిట్ వినోదానంద్ झా అధ్యక్షత వహించారు.

శ్రీ నందాకు దీర్ఘాయురారోగ్యాలను కాంక్షిస్తూ పలువురు సందేశాలను పంపారు. వారిలో ప్రధాని శ్రీ శాస్త్రి, లోక్‌సభ సభాపతి సర్దార్ హుకుంసింగ్, కేంద్ర ఆర్థిక మంత్రి టి. టి. కృష్ణమాచారి, ఆంధ్రా గవర్నరు డాక్టర్ పి. వి. చెరియన్, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్, నాగాలాండ్ ముఖ్యమంత్రి శ్రీ పి. షీలూ, కేంద్ర రైల్వే మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్, కేంద్ర ఉపదేశీయాంగ మంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా ఉన్నారు.



జూన్ 26 వ తేదీన ఉపరాష్ట్రపతి డాక్టర్ జకీర్‌హుస్సేన్ (కుడివైపునుండి రెండోవాడు) ఆస్ట్రేలియాలో గౌరవ విన్యాసం కావించిన ఆస్ట్రేలియా గస్తీ భటులలో ఒకరితో కరచాలనం చేస్తున్న దృశ్యం. ఆస్ట్రేలియాలోని భారత రాయబారి సమర్ సేన్‌ను (ఎడమ చివరఉన్న వ్యక్తి), ఆస్ట్రేలియా ఉపాధ్యక్షుడు మహమ్మద్ నయీమ్‌ను (ఎడమ వైపునుండి రెండోవ్యక్తి)కూడా ఈ చిత్రంలో చూడవచ్చును. -యు. పి. ఐ.]

ప్రధాని శ్రీ శాస్త్రి

శీఘ్రంగా కోలుకుంటున్నట్లు ప్రకటన: రాష్ట్రపతిపరామర్శ

న్యూఢిల్లీ, జూలై 4: ప్రధానమంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి త్వరత్వరగా కోలుకుంటున్నారనీ, రోజురోజుకు అధికంగా పనిపాటలు చూసుకుంటున్నారనీ అధికారిత్యా యిక్కడ ప్రకటించబడ్డది.

శ్రీ శాస్త్రి టెంపరేచరు మామూలుగానే —నార్మల్— ఉంది.

రాష్ట్రపతి డా. సర్వేపల్లి రాధాకృష్ణన్, యూ మధ్యాహ్నం ప్రధానమంత్రి నివాసానికి వెళ్లి పరామర్శించారు.

ఈ ఉదయం శ్రీమతి ఇందిరా గాంధీ, శ్రీ శాస్త్రిని కలుసుకొని 20 నిముషాలసేపు సంభాషణలు జరిపారు.

పార్లమెంటు సభ్యులు శ్రీ యుతులు ఎస్. కె. పాటిల్, నీలం సంజీవరెడ్డి, ప్రధానిని దర్శించి 40 నిముషాలసేపు చర్చలు జరిపారు.

నేడు ప్రధానమంత్రిని కలుసుకున్నవారిలో జనరల్ కరియప్ప, శ్రీమతి రాజేశ్వరీ నెహ్రూ ఉన్నారు.

పారిశ్రామిక వాడ

స్థలం మంజూరు

హైదరాబాద్, జూలై 3: సనత్ నగర్‌లోని సహకార పారిశ్రామికవాడకు ప్రభుత్వము ఉచితముగా 50 యకరాల స్థలం కేటాయించారు. అంతేగాక సాధారణ వాటాలం రూపంలో పారిశ్రామికవాడ ఖర్చులో 20% ఇవ్వాలని కూడా నిశ్చయించారు.

మొదటో ప్రభుత్వము రు 2.5 లక్షలు మంజూరుచేశారు. మూడు సంవత్సరాలపాటు ఉచితముగా అసిస్టెంట్ ఎస్టేట్ ఇంజనీరు హోదాలో ఒక ఉద్యోగినికూడా ఇస్తున్నారు. సభ్యులు ఇంతవరకు రు 1.34 లక్షలు బ్యాంకులో డిపాజిట్‌చేశారు. ఎస్టేటుక్రింద అయ్యే ఖర్చులో 20% వాటా దాన్ని, 20% రాష్ట్ర ప్రభుత్వము 60% కేంద్ర ప్రభుత్వము నారి హామీపైన జీవిత బీమా సంస్థ భరిస్తుంది. 50 మందికి 46 గుర్తిని సభ్యులుగా చేర్చుకున్నారు.

ఈ సంఘానికి శ్రీ కె. వి. శేషాద్రి అధ్యక్షులుగాను శ్రీ టి. రామదాసు ఉపాధ్యక్షులుగాను ఎన్నికైనారు. శ్రీయుతులు డా॥ ఎ. కె. పాక్, శ్రీ ఎ. వి. రమణారావు, జి. ఏ. ఆర్. బాబునాయుడు, డా॥ బి. పుల్లారెడ్డి, ఇనరిరెడ్డి శ్రీ వి. తిరుపతి రావులు బోర్డు సభ్యులుగా పుంటున్నారు. లక్షుపతి శమల సేవాసంస్థ డైరెక్టర్ శ్రీ పి. వరయ్యను డైరెక్టరుగా చేర్చుకున్నారు.

రాయ్‌చూర్ జిల్లాలో 125 మంది మృతి

రాయ్‌చూర్, జూలై 4 —రాయ్‌చూర్ జిల్లాలో నిన్నటివరకు మొత్తం 315 మందికి కలరా సోకిందనీ, వారిలో 124 మంది మరణించారనీ యిక్కడికందిన వార్తలద్వారా తెలుస్తున్నది. హోస్పేట పట్టణంలో నిన్న 5 గురికి కలరా సోకింది. జూన్ 27 వ తేదీ నుండి హోస్పేటలో 29 మందికి కలరా సోకగా మొన్నటికి ముగ్గురు చనిపోయారు.

ప్రతిజిల్లాలో బహిరంగ నాటకశాలలు

సాంస్కృతిక వ్యవహారాల మంత్రి అప్పారావు హామీ

హైదరాబాద్, జూలై 4: రాష్ట్రంలోని ప్రతిజిల్లాలో కనీసము ఒక బహిరంగ నాటకశాల వుండాలని సాంస్కృతిక వ్యవహారాల మంత్రి శ్రీ మేకా రంగయ్యప్పారావు నిన్న సూచించారు. ప్రభుత్వము, పురపాలక సంఘాలు, ప్రజల సహకారముతో అందుకోసము కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

తమ గౌరవార్థము సంగీతనాటక అకాడమీ, లలితకళా అకాడమి, సాహిత్యఅకాడమీ, శైన్సు అకాడమీ తదితరసంస్థలు కలిసి నిన్న రాత్రి రవీంద్ర భారతిలో ఏర్పాటుచేసిన సభలో మంత్రి ఈ మాటనుచేశారు.

బ్రిటిష్ మ్యూజియంలో ఆంధ్రులకు అనక్తివున్న అపూర్వచిహ్నాలు మైక్రో ఫిల్ములను సంపాదించి పాఠశాలలు, కళాశాలలో ప్రదర్శించి దర్శించేట్లు శ్రీప్రభాకరరావు తెలియజేశారు. ఆంధ్రుల ప్రాచీన సంస్కృతిని వెలుగులోకి తెచ్చే విదేశీభాషా గ్రంథాలు తెలుగులోకి తర్జుమా చేయబడుతూ యున్నాయి.

నూతన భవనసర్మాణమునకు అయ్యేఖర్చులో కొద్దిమొత్తము భవనాల శిల్ప సౌందర్యము పెంపొందించుటకు ప్రత్యేకించాలనే ప్రతిపాదన ఉందని శ్రీ అప్పారావు చెప్పారు.

వర్ధమాన కళాకారులను ప్రోత్సహించుటకు ప్రభుత్వము తాలూకు ఆర్థిక కమిటీ యత్నిస్తున్నదనీ పాఠశాలలో స్టేడియం నిర్మించదలచినట్లు స్టేడియంల నిర్మాణము పథకం ప్రాధాన్యము ఇవ్వనున్నట్లు మంత్రి చెప్పారు.

సభకు ఉస్మానియా విశ్వ విద్యాలయం ఉపాధ్యక్షుడు శ్రీ డి. ఎస్. రెడ్డి అధ్యక్షత వహించారు. విద్యార్థులలో సౌందర్య పిపాసను పెంపొందించే పథకాలను రూపొందించాలని, పాఠశాలల్లో కళాశాలల్లో విద్యార్థులకు కళాభిమానము కల్పించే సౌకర్యాలు వుండాలని అన్నాడు.

శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య గారు సంస్కృతిక వ్యవహారాలకు మంత్రిత్వమును ఏర్పాటుచేసి ఆంధ్రప్రదేశ్ ముందంజగా వుంటుని అన్నారు.

సంగీత నాటక అకాడమీ అధ్యక్షుడు శ్రీ పుసల సూరయ్యనందరావు ప్రభుత్వమునుండి అధిక ఆర్థిక సహాయమును ఆర్థించారు.

ఆకాడమీల తరపున దేవులపల్లి రామానుజరావు అభినందన పత్రాలను సమర్పించారు. శ్రీ పి. ఎస్. ఆర్. అప్పారావు వందన సమర్పణ చేశారు. శ్రీమతి సీత సంగీత కచ్చేరీతో కార్యక్రమం ముగిసింది.

కన్యా గురుకులం వ్యవహారాలు

పోలీసు దర్యాప్తుకు ముఖ్యమంత్రి పుత్తర్వు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 4: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఇవాళ శాసనసభలో కన్యాగురుకులంలో జరుగుతున్న అక్రమాలనుగూర్చి జరిగిన అర్థగంటచర్చకు సమాధానముగా ప్రస్తుతము ఆ సంస్థలో పరిస్థితులు ఘోరముగా వున్నవనీ దొంగసర్టిఫికేటులు ఇవ్వడము, ద్రవ్య దుర్వినియోగము ఇత్యాది ఆరోపణలు చాలా వున్నవని పోలీసులను ఈ వ్యవహారాన్ని పరామర్శ చేయమని కోరామని చెప్పారు.

శ్రీమతి రాణీ కుముదినిదేవి అధ్యక్షస్థానములో వున్నారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య చర్చను ప్రారంభిస్తూ పరిస్థితులు ఘోరముగా వున్నదిగనుక ఈ విషయమునన్నీ జాగ్రత్తగా విచారించి తగుచర్య తీసుకోవాలని కోరారు. ఇల్లాగే ఇతర ప్రదేశాలు సంస్థల్లోగూడా ఎల్లా వ్యవహారాలు జరుగుతున్నాయో విచారించాలని కోరారు.

శ్రీ వందేమాతరం రామచంద్రరావు శ్రీ పిల్లలమర్రి వేంకటేశ్వర్లు దోషులను శిక్షించాలని కోరారు.

ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి చర్చకు సమాధానమిస్తూ ఈ సంస్థ వ్యవహారాలను గూర్చి ప్రభుత్వదృష్టిని మళ్లించిన శ్రీ వెన్నెటి శ్రీ వావిలాలకు కృతజ్ఞత తెలిపారు. ఈ విద్యాలయంలో ప్రధాన ఉపాధ్యాయుడు 7 పాఠశాలలు మారిలే ఈ పాఠశాలలో ఎనిమిదుగురు ప్రధానోపాధ్యాయులు 1956 నుంచి మారారనీ, సంస్థాపకుల ఆశయాలు గొప్పవి కావన్నవనీ, ప్రస్తుత పరిస్థితులు కాగితాలు డైరెక్టరీయా, ప్రజా ద్రవ్య దుర్వినియోగము. ఇవన్నీచూస్తే ఈ సంస్థను రద్దుచేయవచ్చునని, అయితే దీనికి అధ్యక్షులైన దక్షులు డా మెల్కోటే దీనిని సర్దుబాటు చేస్తామని హామీ ఇస్తేతప్ప దీనిని రద్దుచేయులేనీ వుంటుందని, పోలీసులు దర్యాప్తు చేస్తున్నారని, ఈ పాఠశాలలో జరిగిన లక్ష్యాలను గూర్చి విద్యాశాఖ ఉప డైరెక్టరు సవివరిక ఇచ్చారని అన్నారు.

ప్రధానోపాధ్యాయుని తొలగింపు విషయంలో ప్రభుత్వానికి పరిమితమైన అధికారాలు వున్నవని అన్నారు.

అంతటితో సమావేశము రేపు ఉదయం 8½ కు వాయిదా పడింది.

రాష్ట్ర స్వతంత్రపార్టీ కార్యవర్గ సమావేశం

హైదరాబాద్, జూలై 4: స్వతంత్ర పార్టీ రాష్ట్ర కార్యవర్గం జూలై 7 వ తేదీ ఉదయం 10 గంటలకు పార్టీ కార్యాలయం 'రంగా భవన్'లో అత్యవసర సమావేశాన్ని జరుపుతుంది.

సమావేశంలో జోహరపరిస్థితి, రాజ్యాంగం 17 వ సవరణబిల్లు, భరత పెరుగుదల, పార్టీ వ్యవస్థాగత సమస్యలనుగూర్చి చర్చిస్తారు.

పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎన్. జి. రంగా, కార్యదర్శి శ్రీ ఎం. ఆర్. యుసఫ్ సమావేశానికి హాజరవుతారు.

ఈ నాయకులు ఆరోజున 'రంగా భవన్'లో మధ్యాహ్నం 3 గంటలకు జరిగే శాసన సభ్యులు, శాసనమండలి సభ్యులు, పార్టీ కార్యకర్తల సమక్ష సమావేశంలో ప్రసంగిస్తారు.

రాజధాని వార్తలు

నల్గుపైఅత్యాచారం

ఆత్మహత్యకు దుండగుని యత్నం

హైదరాబాద్, జూలై 3: నల్గు కనకరత్నమ్మ (25)ను సంజయ్య కత్తితో గొంతులో పొడిచినవార్త ఇక్కడ యర్రగడ్డ నర్సుల క్వార్టర్సులో సంచలనము కలిగించింది. ఆమెను తీవ్రంగా గాయపరచిన సదరు సంజయ్య ఆత్మహత్య చేసుకొనుటకు యత్నించినట్లు కూడా తెలుస్తున్నది. తన ప్రేమను నిరాకరించినందున సదరు సంజయ్య ఈ అత్యాచారానికి పాల్పడినట్లు తెలుస్తోంది.

సైఫాబాద్ పోలీసు అసిస్టెంటు కమిషనర్ శ్రీ జి. రాఘవరెడ్డి సంఘటన జరిగినచోటుకు వెళ్ళి గాయపడిన యువతిని ఆస్పత్రికి చేర్పించారు. ఆమె స్థితి విమర్శకరముగా వున్నది.

వ్యభిచార నిరోధక చట్టంక్రింద కేసు

హైదరాబాద్, జూలై 4: రాజధానిలో వ్యాపారము సాగించదలచుకొని గుంటూరు నుంచి వచ్చిన నల్గురుస్త్రీలు పోలీసులతో చిక్కుకొని ప్రస్తుతము వారు వ్యభిచార నిరోధకచట్టం క్రింద మాజిస్ట్రేటు ముందు వున్నారు.

గురువారముర్రాత్రి ఈ నలుగురిని ఒక లాడ్జి సమీపంలో పోలీసు లస్సిస్టెంటు కమిషనర్ రాఘవరెడ్డి అరెస్టుచేశారు.

తెగుళ్లకు అతీతమైన వరిపైరు

బంటుమిల్లి బ్లాక్‌లో నమూనాపథకం అమలు

హైదరాబాద్, జూలై 3: భారత ప్రభుత్వము ఆంధ్రప్రదేశ్‌లో తెగుళ్లకు అతీతమైన వరిపైరుకు సంబంధించిన నమూనా పథకాన్ను మంజూరుచేశారు. బంటుమిల్లి, పెదుర్రు, మచిలీపట్నం, ఈడవల్లి, వెల్వెపూడి, రేమల్లపల్లి, చిలకపాడ్రక, మల్లేశ్వరం, తెరుకుమిల్లి, బ్లాకులోని గ్రామాల్లో ఈ పథకము అమలు జరుగనున్నట్లు వ్యవసాయ మంత్రి శ్రీ పి. రాజగోపాలనాయుడుకు తెలియజేశారు.

సిక్కులకు ముఖ్యమంత్రి సలహా

హైదరాబాద్, జూలై 2: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నిన్న రాత్రి గాలిగూడలోని సిక్కుగురుద్వారాను చూశారు. గురుద్వారాపై జరిగిన అత్యాచారానికి తమ సంతాపాన్ని వెల్లడిస్తూ హైదరాబాద్ మతసామరస్యానికి పెట్టినదిపేరని, ఒక వ్యక్తి ఇంటిపై ఏమైనా జరిగినా అంతబాధ వుండదుగాని గురుద్వారాపై అత్యాచారము జరిగినందుకు విచారిస్తున్నామనీ, పిల్లలు మటుకు ఓర్పువహించి ప్రశాంతచిత్తులై వుండాలని ఉద్బోధించారు. ఈ గురుద్వారాపై రాళ్లువేసిన సంఘటనగూర్చి జి. జి. దర్యాప్తు చేస్తున్నారని, అత్యాచారము జరిపిన వారిపై ప్రభుత్వము తగు చర్య తీసుకోగలదని అన్నారు.

గురుద్వారావారు ఈ విషయమై న్యాయ విచారణ జరపాలని చేసిన తీర్మానాన్ని ముఖ్యమంత్రికి అందజేసి ముఖ్యమంత్రి తమ ఎడ చూపిన సానుభూతికి కృతజ్ఞత తెలిపారు.

రాజేంద్రనగర్ సమితి ప్రారంభోత్సవం

హైదరాబాద్, జూలై 2: ఆర్థికమంత్రి డాక్టర్ యం. చెన్నారెడ్డి నిన్న కొత్తగా నిర్పడిన రాజేంద్రనగర్ పంచాయతీ సమితికి ప్రారంభోత్సవము జరిపారు.

పంచాయతీరాజ్య సంస్థలు గ్రామాల ఆర్థికాభ్యున్నతి కృషిచేయాలని ప్రారంభోపన్యాసములో డా. చెన్నారెడ్డి చెప్పారు. రాజేంద్రనగర్ ఇతరులకు ఆదర్శప్రాయమైన బాటకు కాగలదని ఆశిస్తున్నానన్నారు.

పంచాయతీరాజ్య మంత్రి డా॥ లక్ష్మీనరసయ్య వుత్సవానికి అధ్యక్షత వహించారు.

ప్రారంభములో పంచాయతీసమితి అధ్యక్షుడు శ్రీ నరసయ్య అతిథులకు స్వాగతము చెప్పి రాజేంద్రనగర్ సమితిలో 75% గ్రామ పంచాయతీలు పోటీలేకుండా ఎన్నికైనట్లు తెలియచేశారు.

జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ యం. బాబ్‌రెడ్డికూడా మాట్లాడారు. సమితి ఉపాధ్యక్షుడు శ్రీ మహమ్మద్ ఫక్రుద్దీన్ వందన సమర్పణ చేశారు.

నెహ్రూ స్మారకనిధికి రు 11,111 లు విరాళం

హైదరాబాద్, జూలై 4: హోంమంత్రి శ్రీ మీర్ అహమ్మదలీఖాన్ గురువారము జరిగిన అసాధారణ సర్వ సభ్య సమావేశములో ఎన్నికయిన సొసైటీ అధ్యక్షులుగా ఎన్నికైనారు.

పేల్స్‌టాక్స్ ఎంప్లాయీస్ సంఘం సభ్యుడు శ్రీ, శంకరీని ఉపాధ్యక్షులగను, ప్రభుత్వ అసిస్టెంట్ కార్యదర్శి (జీవితబీమా విభాగము) శ్రీ బి. పెద్దయ్యను కార్యదర్శిగను ఎన్నుకున్నారు. శ్రీ బి. రామారెడ్డి సంయుక్త కార్యదర్శిగా శ్రీ అబ్దుల్ నిజామ్ ఫరూకీ కోశాధికారిగా ఎన్నికైనారు.

వర్ధమాన సంస్థానానికి రు 5 లక్షల బడ్జెట్‌ను ఆమోదించారు.

పబ్లిక్ లైబ్రరీలో స్మరణమునకు సంతాపము తెలియజేసి నెహ్రూ స్మారకనిధికి రు 11,111 లు విరాళము ఇవ్వనని వెల్లడించారు. జవహర్‌లాల్ నెహ్రూకు స్మారకము ఏర్పాటుచేయుటకు రు 10,000 లు కేటాయించారు.

ఇరిగేషన్ అభివృద్ధి పన్ను సవరణబిల్లు

రెవిన్యూమంత్రికి శాసన సభ అనుమతి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 3: రెవిన్యూమంత్రి శ్రీ మాకం రామచంద్రారెడ్డి నేడు ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్ అభివృద్ధిపన్ను నిర్ణయ సవరణబిల్లు ప్రతిపాదనకు అనుమతి పొందారు.

ఆంధ్రప్రదేశ్ గ్రామపంచాయతీల సవరణ బిల్లు, పంచాయతీ సమితుల, జిల్లాపరిషత్‌ల సవరణబిల్లు ప్రతిపాదకు ప్రతిపక్ష సభ్యులు తెలిపిన ఆక్షేపణలపై రీర్పును సభామతి రేపటివరకు వాయిదా వేశారు.

అసెంబ్లీ సమావేశాలలోపు అర్థిదెవ్వులు జారీగావడము ఒకేరోజున జరగడము సక్రమంగాదని ప్రతిపక్షము వారు వాదించారు.

న్యాయశాఖమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ప్రతిపాదించిన క్రిమినల్ ప్రాసీజరుకోడ్ సవరణ బిల్లుపై చర్చ జరుగుతూవుండగా సమావేశము మర్నాటి ఉదయానికి వాయిదా పడింది.

విద్యాసంస్థలు

హోమియోపతి విద్యద్వారా పట్టి, ఎం.డి. పట్టా పొందండి. ప్రస్పెక్టస్ ఉచితం. నర్సులకు రిజిస్ట్రేషన్ కూడ ఏర్పాటుచేయబడినది. వ్రాయండి: HIND HOMOEOPATHIC COLLEGE, (A.P.M.) SONEPAT. (rb.).

FOR SMOOTH WRITING BUY DOCTOR FOUNTAIN PEN

NEW DELUX DESIGN

AVAILABLE AT ALL LEADING STORES.

• EASY FLOW • SMOOTH WRITING • LEAK PROOF • UNBREAKABLE

PRICE Rs. 6/00

MOTIRAM HARKRISHINLAL

223, CUTLERY BAZAR, BOMBAY 3

GRAMS: TWINPEN, PHONE: 23355.



ఐ. ఒ. బి. పెర్సనల్ లోన్ స్కీమ్

వ్యక్తిగతమగు అప్పుల విధానముద్వారా ఈ ఆధునిక సౌకర్యాలను పొందండి

వివరములకు దగ్గరి ఐ. ఒ. బి. ఏజెంటును అడగండి

ది ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ లిమిటెడ్

సెంట్రల్ ఆఫీసు: మద్రాసు

M. Ce. ముత్తయ్య చెట్టియార్ — K. M. సంజీవ్ జెనరల్ మేనేజర్



INT/108/252

మీ సమీపమందలి ఐ. ఒ. బి. బ్రాంచి

విజయవాడ, మునిసిపల్ ఆఫీసు రోడ్డు – గుంటూరు, 'ఇండియన్ ఛేంబర్ ఆఫ్ కామర్సు భవనము', మెయిన్ ట్రంక్‌రోడ్డు–మచిలీపట్నం, 22/391, జగన్నాథపురం–కాకినాడ, 14/28-1-7B, నుబాన్‌రోడ్డు–రాజమండ్రి, 15-218, మెయిన్‌రోడ్డు–వెల్లూరు, 14/286, ట్రంక్‌రోడ్డు–హైదరాబాదు, 5-1-743, ల్యాంక్‌పేటి, సుల్తాన్‌బజార్.



పురుగులు మీ పంటలను నాశనము చేయగలవు.

SHELL

మీ పంటలను పురుగులబారినుండి రక్షించుటకు

షెల్ వ్యవసాయ రసాయనములను వాడండి

ఎన్‌డ్రెక్స్ 20 ఇ.సి.

వరి తెల్లకంకి పురుగులను, ప్రత్తికాయలు తినే పురుగులను, పొగాకు, మిరపకు పట్టే పురుగులను, చెఱకు రంధ్రము తొలిచే పురుగులను అరికట్టును.

డీల్‌డ్రెక్స్ 18 ఇ.సి.

కాఫీ కాండము తొలిచే పురుగులను, చెదలు, మానుతొలిచే పురుగులను, తేయాకు మిడత మరియు పొటాటోహాల్ బోరర్సును, చీడులను, దోమలను అరికట్టును.

ఆల్‌డ్రెక్స్ 30 ఇ.సి.

నేల పురుగులను, చెదలు, చీపిల్లును, ఇతర నేల పురుగులను అరికట్టును.

ఈ రోజు మీకు కావలసిన షెల్ క్రిమి కీటక నాశన మందులు మీకు అందుబాటులోవున్న లక్కా-షెల్ ఏజెంట్లద్వారా కొనండి.

కాశ్మీర్‌లో అవినీతి

చట్టంలో సవరణకు ప్రభుత్వం ఆలోచన

శ్రీనగర్, జూలై 4: అవినీతి నిరోధక శాసనం మంత్రులకు, మాజీ మంత్రులకు గూడా అనువర్తించే విధంగా ఆ శాసనాన్ని మార్చడానికి కాశ్మీర్ ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

పై చట్టం ఈవిధంగా సవరింబడుతుందని కాశ్మీర్ హోం మంత్రి శ్రీ డి. పి. భర్గవ రాష్ట్ర సదాచార సంఘం ఏర్పాటు సందర్భంలో మాట్లాడుతూ వెల్లడిచేశారు.

కాశ్మీర్‌లో సదాచార సమితి శ్రీ కె. కె. షా ఉపాధ్యక్షులుగా ఏర్పాటు చేయబడింది. ఇందులో పాలానా మహాజన్, శ్రీ ప్రేమ్‌నాథ్ డోగ్రా, శ్రీ హర్‌బక్స్ సింగ్ ఆజాద్ ప్రభృతులతో సహా మొత్తం 12 మంది సభ్యులు వున్నారు.

అధ్యక్షుణ్ణి దేశీయాంగమంత్రి శ్రీ నందా నియమిస్తారు.

సర్-ఇ-రియాసత్ డా॥ కరణ్ సింగ్ ఈ సమితికి ప్రధాన పోషకులుగా వుంటారు.

ఈ సందర్భంలో జరిగిన సభకు కాశ్మీర్ ప్రధాని శ్రీ సాదిక్ గూడా హాజరైనారు.

మైసూరులో కలరా 1135 మంది మృతి

బెంగుళూరు, జూలై 4: మైసూరు రాష్ట్రంలో జనవరినుండి యింతవరకు కలరాబారిన 1135 మంది మరణించారని, 2347 మందికి కలరా వ్యాధి సోకిందనీ, 1401331 మందికి టీకాలు వేయబడ్డాయనీ రాష్ట్ర

తనఖాలు తీసుకోలేదు

కొత్తపల్లి, అచ్చమ్మ, వయస్సు 60 సం॥లు. నేను 14వ తేదీన బొంబాయికి బయలుదేరెను. కాని బొంబాయి చేరలేదు. పొట్టగా, ఎర్రగా ఉంటాను. కుడివైపు ముక్కుమీద కడుపుమచ్చ ఉంటుంది. చెవులకు బంగారు గుళ్ళు, ముక్కుకి కమ్మి, చేతులకు వెండి నిద్దఖడీలుగలవు. ఆమె ఎవరికైనా కనిపించిన క్రింది అడ్రసుకు తెలుప ప్రార్థన.

బెందు అది కొండా
లాసుదేవ్‌పూర్ గోకర్ణనపూర్ పోస్టు,
(నయా) జర్‌పంపూరు,
గడ్చాందిల్లా.

దక్షిణ రైల్వే

ఎంప్లాయిమెంటు నోటీసు

No. 7/SR/64/8/4

దక్షిణ రైల్వేమీది క్రింద తెలిపిన ఉద్యోగములకు నిర్ణీత పాటములో దరఖాస్తులు 4-8-1964 తేది (అండమాన్ మరియు నికోబార్ దీవుల వాసులకు 18-8-1964 వరకు) సా॥ 5 గంటలవరకు కోరబడుచున్నవి.

తేటగిరి. (టెయిని ఎలెక్ట్రికల్ ఫిట్టర్లు (రిమోట్ కంట్రోల్) జీతము: రు. 110-180 (ఎ.సి.)

ఖాళీల సంఖ్య: 8 (షెడ్యూల్డు కులములవారికి 2 ఖాళీలు కేటాయించబడినవి. ఈ కులముల వారినుండి తగిన అర్హత గల అభ్యర్థులు లభించనియెడల ఇతరుల విషయమై ఆలోచింపబడును).

వయోపరిమితి: 1-7-64 తేదీనాటికి 18-30 సంవత్సరముల మధ్య.

అర్హతలు: మెట్రిక్యులేషన్ లేక దానికి సమానమగు పరీక్షయందు ఉత్తీర్ణులై వుండి సర్టిఫికేటు పొందిన పాలిటెక్నిక్‌లు, లేక జెనిక్ (యిలెక్ట్రికల్ ఇంజనీరింగు, లేక టెలి కమ్యూనికేషన్ ఇంజనీరింగులలో డిప్లొమాగాని లేకపోతే సీటుకు పంపియుండి, రేడియో, వైర్లెస్ పరికరముల విద్యాజ్ఞానమును కలిగి యుండవలెను.

2. ఎమ్ప్లాయ్‌కొనబడిన అభ్యర్థులకు 'రిమోట్ కంట్రోల్ ఎక్విప్‌మెంటు'లో ఒక సంవత్సర కాలము శిక్షణ యివ్వబడును. శిక్షణ కాలములో వారికి వేతనం రు. 110/—స్థానిఅలవెన్సులు మరియు నిబంధనల ప్రకారం ఇతర అలవెన్సులు యివ్వబడును. శిక్షణ విజయవంతముగా ముగిసినపిమ్మట మరియు డిపార్టుమెంటు పరీక్షలు పాసయిన వెంటనే రు. 110-180 జీతము మీద ఎలక్ట్రిక్ ఫిట్టర్లగ ఉద్యోగము నకు తీసుకోబడుదురు. ఎమ్ప్లాయ్‌కొనబడిన (టెయినీలు, అనివార్య పరిస్థితులందు తప్ప, సాధారణముగా శిక్షణలోనుండి విరమించుకొన అనుమతింపబడరు. మరియు వీరి (టెయినింగు పూర్తి అయిన తరువాత, ఉద్యోగములకు యెన్నుకోబడినచో రైల్వే అడ్మినిస్ట్రేషన్‌వారు కోరేటప్పుడు, కనీసము రీయేండ్ల కాలము రైల్వే అడ్మినిస్ట్రేషన్‌నందు పనిచేయవలెను. ఈ షరతులకు టైటంచుటకు తప్పనిసరిగా (టెయినీలు రైల్వే అడ్మినిస్ట్రేషన్ వారికి తమ (టెయినింగు అయిన తరువాత, ఒక జామ కట్టవలసి యుండును. కాని షరతులకులోబడి వీరు తమ (టెయినింగు ప్రారంభించుటకు ముందుగా ఇన్‌డెమ్నిటీ బాండు, సెక్యూరిటీ డాలులు పర్చవలెను.

3. ఉద్యోగములు తాత్కాలికములు. కాని నియమింపబడిన అభ్యర్థులను శాశ్వత ఉద్యోగములలో భాగము చేయుటకు అవకాశముగలదు.

4. ఉద్యోగముల ఖాళీల సంఖ్య తాత్కాలికమైనది. విభజనబట్టి మార్పు కావచ్చును.

5. గరిష్ఠ వయోపరిమితుల సడలింపులు: (ఎ) రిటర్నీలు వరకు (i) షెడ్యూల్డు కులములు మరియు షెడ్యూల్డు తెగల వారికిన్ని (ii) (పెంచి భాషలో విద్య నభ్యసించిన ఇండియాలోని మాజీ (పెంచి స్థానరవాసులకు, (బి) రిజర్వ్‌డుగా 40 ఏండ్ల వరకున్నూ, (సి) యుద్ధములో పనిచేసినవారికి, వారు గజిటెడ్ ఆఫీసర్లు లేక మేజస్ట్రేట్ల ద్వారా సర్టిఫికేటు దాఖలుపర్చినయెడల, వారి యుద్ధకాలపు సేవలు, అటుతరువాత మిలిటరీలో పని చేసిన కాలము, రెండు చేరిన కాలమునకన్నును, (డి) 3 యేండ్లవరకు (i) సీలోన్ నుండి ఇండియాకు సంపివేయబడిన భారతీయులు - ఇందుకు నిదర్శనముగా సిలోన్ నందలి భారత హైకమీషనర్ యొక్క సర్టిఫికేటును దాఖలు పర్చినవారికిన్ని, (ii) ఇండియాలో మాజీ పోర్చుగీసు (ప్రాంతములైన గోవా, డయ్యు, డామన్ (ప్రాంతములవారు పుట్టున్న వారికిన్ని, (ఇ) ప్రస్తుతి నిబంధనల (ప్రకారము రైల్వే సిబ్బందులుగా వుంటున్నవారికిన్ని సడలింపులు మాపబడును.

6. దరఖాస్తులను, దక్షిణ రైల్వే వారిచే లేక, రైల్వే సర్వీస్ కమిషన్ వారిచేగాని, నిర్ణయింపబడిన ఫారములోనే పంపవలెను. వీని ఖరీదు (కింద రు. 2/- (షెడ్యూల్డు కులములు/తెగలవారికి 0-50 న.పై) చొప్పున, ముఖ్యమైన రైల్వేస్టేషన్లనుండి స్వయముగా పొందవలెను.

7. తమ దరఖాస్తులకు, అభ్యర్థులుతాము యిటీవల తీసికొన్న పాస్‌పోర్టు సైజు ఆన్ టర్డ్ ఫోటోను, దానిపై సంతకముచేసి అప్లికేషనుతో పాటు పంపవలెను. వయస్సు, విద్య, సాంకేతిక అర్హతలు ఋజువుపరుచుటకు స్కూలు సర్టిఫికేట్లు యొక్క సర్టిఫైడ్ కాపీలున్నూ, ఇతర పోస్టిమోనియలులకు దరఖాస్తులతో జతపర్చి, "జనరల్ మేనేజర్ (ఎలెక్ట్రికల్), దక్షిణ రైల్వే, మద్రాస్-3" వారికి పంపవలెను. కవరుమీద స్పష్టముగా "అప్లికేషన్ ఫార్ ది పోస్ట్ ఆఫ్ (టెయినీ ఎలెక్ట్రికల్ ఫిట్టర్స్ (రిమోట్ కంట్రోల్)" అని వ్రాయవలెను.

8. పైనున్న వివరాలు తప్ప వేరు దరఖాస్తులు మరియు పైన తెలిపిన నిబంధనలన్నీ స్వీకరించుటకు పనికిరావని తిరస్కరింపబడును. ఈ విషయమై అభ్యర్థులతో ముట్టి ఉత్తర (ప్రత్యుత్తరములు జరుపబడవు. ఏ సభ్యమైన కాన్వాసింగ్ చేసినను అభ్యర్థి అనర్హుడు కాగలడు.

కర్నూలుజిల్లా పరిషత్ అధ్యక్షుడు

ఈనెల ఆఖరువారంలో ఎన్నిక

కర్నూలు, జూలై 3: కర్నూలుజిల్లా పరిషత్ అధ్యక్షుని ఎన్నిక ఈనెల ఖరు వారంలో జరుగుతుందనీ, జిల్లా లోని 17 పంచాయతీలలోను 12 పంచాయతి సమితుల ఎన్నికలు పూర్తయ్యాయనీ, తక్కిన-కర్నూలు, బేస్తవారపుపేట, గిద్దలూరు, మార్కాపురం, ఎర్రగొండపాలెం సమితుల ఎన్నికలు ఈనెల 16వ తేదీలోగా పూర్తి కానున్నవనీ జిల్లా కలెక్టరు శ్రీ ఎస్ ఎం ఖాదర్ మొన్న శుక్రవారం తికా విలేకరుల సమావేశంలో చెప్పారు

జిల్లా పరిషత్ అధ్యక్ష పదవికి శ్రీ సుబ్బారెడ్డి, శ్రీ కె. విజయ భాస్కరరెడ్డి గార్లు పేర్లు వినిపిస్తున్నవి. అధ్యక్షుని ఎన్నిక ఏకగ్రీవంగా జరగాలని కాంగ్రెసు నాయకులు కృషి చేస్తున్నారు. కేంద్ర ఉక్కు, గనులమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఇటీవల శుక్రవారం పరిస్థితులందు తప్ప, సాధారణముగా శిక్షణలోనుండి విరమించుకొన అనుమతింపబడరు. మరియు వీరి (టెయినింగు పూర్తి అయిన తరువాత, ఉద్యోగములకు యెన్నుకోబడినచో రైల్వే అడ్మినిస్ట్రేషన్‌వారు కోరేటప్పుడు, కనీసము రీయేండ్ల కాలము రైల్వే అడ్మినిస్ట్రేషన్‌నందు పనిచేయవలెను. ఈ షరతులకు టైటించుటకు తప్పనియెడల (టెయినీలు రైల్వే అడ్మినిస్ట్రేషన్ వారికి తమ (టెయినింగు అయిన తరువాత ఒక జామ కట్టవలసి యుండును. కాని షరతులకులోబడి వీరు తమ (టెయినింగు (ప్రారంభించుటకు ముందుగా ఇన్‌డెమ్నిటీ బాండు, సెక్యూరిటీ డాలులు పర్చవలెను.

3. ఉద్యోగములు తాత్కాలికములు. కాని నియమింపబడిన అభ్యర్థులను శాశ్వత ఉద్యోగములలో భాగము చేయుటకు అవకాశముగలదు.

4. ఉద్యోగముల ఖాళీల సంఖ్య తాత్కాలికమైనది. విభజనబట్టి మార్పు కావచ్చును.

5. గరిష్ఠ వయోపరిమితుల సడలింపులు: (ఎ) రిటర్నీలు వరకు (i) షెడ్యూల్డు కులములు మరియు షెడ్యూల్డు తెగల వారికిన్ని (ii) (పెంచి భాషలో విద్య నభ్యసించిన ఇండియాలోని మాజీ (పెంచి స్థానరవాసులకు, (బి) రిజర్వ్‌డుగా 40 ఏండ్ల వరకున్నూ, (సి) యుద్ధములో పనిచేసినవారికి, వారు గజిటెడ్ ఆఫీసర్లు లేక మేజస్ట్రేట్ల ద్వారా సర్టిఫికేటు దాఖలుపర్చినయెడల, వారి యుద్ధకాలపు సేవలు, అటుతరువాత మిలిటరీలో పని చేసిన కాలము, రెండు చేరిన కాలమునకన్నును, (డి) 3 యేండ్లవరకు (i) సీలోన్ నుండి ఇండియాకు సంపివేయబడిన భారతీయులు - ఇందుకు నిదర్శనముగా సిలోన్ నందలి భారత హైకమీషనర్ యొక్క సర్టిఫికేటును దాఖలు పర్చినవారికిన్ని, (ii) ఇండియాలో మాజీ పోర్చుగీసు (ప్రాంతములైన గోవా, డయ్యు, డామన్ (ప్రాంతములవారు పుట్టున్న వారికిన్ని, (ఇ) ప్రస్తుతి నిబంధనల (ప్రకారము రైల్వే సిబ్బందులుగా వుంటున్నవారికిన్ని సడలింపులు మాపబడును.

6. దరఖాస్తులను, దక్షిణ రైల్వే వారిచే లేక, రైల్వే సర్వీస్ కమిషన్ వారిచేగాని, నిర్ణయింపబడిన ఫారములోనే పంపవలెను. వీని ఖరీదు (కింద రు. 2/- (షెడ్యూల్డు కులములు/తెగలవారికి 0-50 న.పై) చొప్పున, ముఖ్యమైన రైల్వేస్టేషన్లనుండి స్వయముగా పొందవలెను.

7. తమ దరఖాస్తులకు, అభ్యర్థులుతాము యిటీవల తీసికొన్న పాస్‌పోర్టు సైజు ఆన్ టర్డ్ ఫోటోను, దానిపై సంతకముచేసి అప్లికేషనుతో పాటు పంపవలెను. వయస్సు, విద్య, సాంకేతిక అర్హతలు ఋజువుపరుచుటకు స్కూలు సర్టిఫికేట్లు యొక్క సర్టిఫైడ్ కాపీలున్నూ, ఇతర పోస్టిమోనియలులకు దరఖాస్తులతో జతపర్చి, "జనరల్ మేనేజర్ (ఎలెక్ట్రికల్), దక్షిణ రైల్వే, మద్రాస్-3" వారికి పంపవలెను. కవరుమీద స్పష్టముగా "అప్లికేషన్ ఫార్ ది పోస్ట్ ఆఫ్ (టెయినీ ఎలెక్ట్రికల్ ఫిట్టర్స్ (రిమోట్ కంట్రోల్)" అని వ్రాయవలెను.

8. పైనున్న వివరాలు తప్ప వేరు దరఖాస్తులు మరియు పైన తెలిపిన నిబంధనలన్నీ స్వీకరించుటకు పనికిరావని తిరస్కరింపబడును. ఈ విషయమై అభ్యర్థులతో ముట్టి ఉత్తర (ప్రత్యుత్తరములు జరుపబడవు. ఏ సభ్యమైన కాన్వాసింగ్ చేసినను అభ్యర్థి అనర్హుడు కాగలడు.

రాష్ట్రవార్తలు

వెంకటగిరి సమితి నూతనభవనం ప్రారంభోత్సవం

నెల్లూరు, జూలై 1: దాదాపు లక్ష రూపాయల ఖర్చుతో నిర్మించిన వెంకటగిరి పంచాయతి సమితి నూతన భవనానికి శ్రీ ఆనం సంజీవరెడ్డి (ఎం. ఎల్. ఏ.) నిన్న (ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు అధ్యక్షతి వహించిన జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ ఎస్. చంద్రశేఖరరెడ్డి కేంద్రమంత్రి శ్రీ నీలం. సంజీవరెడ్డి, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు. బ్రహ్మానందరెడ్డి పబ్లిక్ పర్యవేక్షణ మంత్రి శ్రీ వి. సి. సుబ్బారెడ్డి సమితి అధ్యక్షుడు శ్రీ పాదరి. వెంకటస్వామిరెడ్డి, (ఎం. ఎల్. సి.) గార్ల చిత్రపటములు ఆవిష్కరించారు.

శ్రీ ఆనం. సంజీవరెడ్డి మాట్లాడుతూ శ్రీ జి. రమణారెడ్డి (ఆత్మకూర్), శ్రీ ఎన్ గోపాలకృష్ణారెడ్డి, (బుచ్చిరెడ్డిపాళెం), కె. వెంకటస్వామిరెడ్డి (వెంకటగిరి) గార్లు పంచాయతీలకు చేసిన సేవలను శ్లాఘించారు.

నెల్లూరులో స్త్రీలకళాశాల

ఈ విద్యా సంవత్సరంలోనే నెల్లూరులో 'శ్రీమతి దొడ్డ గౌడమ్మ స్త్రీల కళాశాల' పని చేయడం (ప్రారంభమవుతుందని శ్రీ ఆనం సంజీవరెడ్డి చెప్పారు.

శ్రీ పి. వెంకటస్వామిరెడ్డి మాట్లాడుతూ, సమితి అధ్యక్షుడుగా పని చేయడం కన్నా మంత్రిగా పని చేయడం సులువన్నారు. శ్రీ ఆనం సంజీవరెడ్డి నెల్లూరు జిల్లాకు చేసిన సేవను (ప్రశంసించారు. బి. డి. నా. శ్రీ డి. సత్యనారాయణ బ్యాంకు నివేదికను చదివి, వందన సమర్పణ చేశారు.

(స్వ. వి.)

అన్నవరం పంచాయతీ

విజయవాడ, జులై 2: కృష్ణాజిల్లా, మాచవిడు తాలూకా అన్నవరం (గామ పంచాయితికి అధ్యక్ష రాలుగా (శీమతి చలసాని ఉమామహేశ్వరమ్మ ఏకగ్రీవముగా ఎన్నికైనారు.

పొలసముద్రం పంచాయతీ

పొలసముద్రం (గామ పంచాయితీకి అధ్యక్షుడుగా శ్రీ పి. కృష్ణమరాజు, ఉపాధ్యక్షుడుగా (శ్రీ నిం. పెరుమాళ్లయ్య ఏకగ్రీవముగా ఎన్నికైనారు.

ములకతీడు పంచాయతీ

అనంతపురంజిల్లా, కదిదూరు పంచాయితీ సమితికి చెందిన ములకతీడు (గామ పంచాయితి అధ్యక్షుడుగా శ్రీ మాకం ఆదెప్ప, ఉపాధ్యక్షుడుగా శ్రీ ఎం. ఆర్. పురుషోత్తమరావు ఎన్నికైనారు. సభ్యులు పర్వశ్రీ పి. సంటేపులు, గొళ్ల బాలరామప్ప, పాలడుగు హనుమంతప్ప, హరిజనకుంటె పోప్పు, పెంటాలు దొబ్బు, మాకాం రామచంద్రప్ప, ఉప్పర సిద్ధప్ప, పెరుగు పోపప్ప, హరిజనవెట్టి మారప్ప, (శీమతి గొల్ల చిత్తన్న, (శీమతి బోయ బొమ్మక్క.

మండపల్లి పంచాయతీ

కృష్ణాజిల్లా, మండవల్లి పంచాయితీఅధ్యక్షుడుగా (శీయడిపాటి సీతారామయ్యఉపాధ్యక్షుడుగా (శీ కుంచే సుబ్బారెడ్డి ఎన్నికైనారు. సభ్యులు: (శీమతి నారగాని కస్తూరి భాయమ్మ, (శీ కరేటి రాజుగు, (శీ సుబ్బారావు కుటుంబరావు, (శీ పావులూరి సుబ్రహ్మణ్యేశ్వరరావు, (శీ పోతురెడ్డి. తాతయ్య.

డోన్ పంచాయతీ

కర్నూలుజిల్లా డోన్‌పంచాయితీకి సర్పంచ్‌గా (శీ శృంగారపు వెంకటరమణయ్యశెట్టి, ఉపసర్పంచ్‌గా (శీ ఎల్. హుసేన్‌బాష్ ఎన్నికైనారు. సభ్యులు: సర్వశ్రీ ఆర్. బి. నరసప్ప, దాదాపీర్ సాహెబ్, కె. వి. శేషభట్టిశెట్టి, ఎ. మస్తాన్, కె. వెంకటరాముడు, ఎం. సూర్యచంద్రరావు, జె. పద్మనాభయ్యశెట్టి, ఇ. గుండలయ్య, బి. బాలయ్య, బి. తిమ్మప్ప, బి. రాజాపెండయ్య, (శీమతి సుబ్బమ్మ, (శీమతి బొగ్గరపు ఎల్లమ్మ.

కర్నూలు జిల్లాకు అగ్రస్థానం

కర్నూలు, జూలై 29: మాధ్యమిక విద్యా విషయంలో రాయలసీమలో కర్నూలు జిల్లా అగ్రస్థానంతోపాటు మెరిట్ పతాకాన్ని కూడా పొందినది.

ఇందుకు జిల్లా పరిషత్ అధ్యక్షుడు (శీ మదూరి సుబ్బారెడ్డి జిల్లా లోని సెకండరీ స్కూళ్ల హెడ్మాస్టర్లను అభినందించారు.

బొమ్మసముద్రం గ్రామంలో ఆరోగ్య కేంద్రం

చిత్తూరు, జులై 1: చిత్తూరు తాలూకా బొమ్మసముద్రం (గామంలో చిత్తూరు పంచాయితీ సమితి అధ్యక్షుల (కింద ఏర్పాటు కాబడిన (ప్రాథమిక ఆరోగ్య కేంద్రమునకు మొన్న జిల్లా కలెక్టరు (శీ కె. ఎ. అన్సారి (ప్రారంభోత్సవం చేశారు.

చిత్తూరుజిల్లా వైద్య శాఖాధికారి డా. పి. వెంకటేశ్వరరావు సభకు అధ్యక్షత వహించారు. సమితి సభ్యులు, ఆ (గామ (ప్రాంతపు (ప్రజలున్ను సభకు హాజరైనారు.

సమితి అధ్యక్షుడు (శీ కె. కుప్పిరెడ్డి వందన సమర్పణ చేశారు.

(స్వ. వి.)

శ్రీపోకూరి కాశీపత్యవధానికి సన్మానము

కాకుంట్ల, జూలై 2: ఉత్తరగోగ్రహణము సంపూర్ణముగ పురాణము జెప్పి, చిత్రకవితా (ప్రదర్శనము చేసిన సందర్భముగా మహబూబ్‌నగర్ జిల్లా కొకుంట్ల (గామ (ప్రముఖులు ఇటీవల (శీ పోకూరి కాశీపత్యవధానుల వారికి గంధాక్షత పుష్ప తాంబూలాదులతో రు. 116 లు యిచ్చి సన్మానించారు. తమకు జరిపిన సత్యాధ్రమునకు అవధానులవా రెంతయు సంతసించి కొకుంట్ల (ప్రజల నాశీర్వదించారు. (శీ శివరాజు వందన సమర్పణ చేశారు.

పాతగన్నవరం సమితి అధ్యక్ష ఉపాధ్యక్షులకు సన్మానం

ముంగండ, జూన్ 28: పాత గన్నవరం సమితి అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నికైన శ్రీ జోళ్ల వెంకటసత్యనారాయణమూర్తి, ఉపాధ్యక్షుడు శ్రీ ఎర్రాప్రగడ శ్రీరామమూర్తి ల గౌరవార్థం ముంగండలోని ఉన్నత పాఠశాల పాలకవర్గం ఆల్పాహారవిందు చేసి సభ జరిపారు. పాలకవర్గ అధ్యక్షురాలు శ్రీమతి పిన్నింటి బాలాంబ, శ్రీయుతులు బండారి వెంకట్రామ దీక్షితులు, కూచి సాంబశివరావు, పిన్నింటి అప్పారావు, కూచి గోపాలకృష్ణరావు సభ్యులు, అధ్యక్ష, ఉపాధ్యక్షులకు స్వాగతం పలికారు.

ఈ సందర్భంలో జరిగిన సమావేశానికి డాక్టర్ బందపల్లి వెంకట్రామ దీక్షితులు అధ్యక్షత వహించారు. శ్రీ పిన్నింటి అప్పారావు సభకాలి చరిత్ర వివరించారు. శ్రీ దారపురెడ్డి రామారావు, శ్రీ ఎర్రాప్రగడ శ్రీరామమూర్తి గారలు సంగించిన అనంతరం (శీ జోళ్ల వెంకట సత్యనారాయణమూర్తి (ప్రసంగిస్తూ తాను ఏ (ప్రాంతంవాడైనా, అభివృద్ధిపనులలో మాత్రం (ప్రాంతీయ తత్వాలకు మాత్రం తావులేదని పనితీరిని అన్ని గ్రామాలలోను జరిగే అభివృద్ధి కార్యక్రమాల విషయంలో శాయశక్తులా కృషిచేస్తానని హామీ ఇచ్చారు. ముంగండ ఉన్నత పాఠశాల అభివృద్ధి కృషిలో కూడ కృషిచేస్తానని హామీ నిచ్చారు.

(స్వ. వి)

సర్వారాయ టెక్స్‌టైల్స్ కార్మికసిబ్బంది యూనియన్

కాకినాడ, జూన్ 30: పై యూనియన్ 5వ వార్షిక సమావేశము గత ఆదివారము (శీ ఎం. భావనారి అధ్యక్షతన జరిగినది. వెంటనే హాజరు కమిషన్ నివేదికను అంగీకరించ వలసిందిగాను, టెక్స్‌టైల్ పరిశ్రమ కార్మికుల తాలూకు రెండవ వేతన నిర్ణాయక సంఘం పిసార్సు 1965 డిశంబరులోగా ఖరారు అయ్యేట్లు చూడ వలసిందిగాను (ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ పై సమావేశం తీర్మానించింది. (వధాని (శీ నెహ్రూ, డా. బలిగ, (శీ చెరుకువాడ వరసింహం పంతులు గార్ల మృతికి సంతాపాన్ని వెల్లడిస్తూ తీర్మానించడమైనది.

1964—65 సంవత్సరానికి (కింది వారితో మూడవ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. శ్రీయుతులు ఎం. భావనారి (అధ్యక్షుడు), బి. అప్పారావు (ఉపాధ్యక్షుడు), ఎం. ఏహెచ్. పీ రాజు (కార్యదర్శి), కె. కృష్ణారావు (స. కా) జి. బాబూరావు (కోశాధికారి), మరో 18 మంది సభ్యులు. (శీ పీ రాజు వందన సమర్పణ చేశారు.

(స్వ. వి)

శ్రీ ఘంటా కృష్ణమూర్తికి సత్కారము

గుడివాడ, జూన్ 27: (శీ ఘంటా. కృష్ణమూర్తి శాసన మండలి సభ్యునిగా ఎన్నికయిన సందర్భంలో గుడివాడ లయన్స్ క్లబ్, వారి గౌరవార్థం కవిరాజ పర్మింగ్ హోటలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డా. త్రివురుపేని. వెంకటేశ్వరరావు గారి అధ్యక్షతను అభినందన సభ జరిగింది. (శీ కృష్ణమూర్తి (ప్రతిభ విశేషములను కొనియాడుతూ జిల్లా పరిషత్ అధ్యక్షులు (శీ మాగంటి. అంజనీయు., (శీ యర్రగోల. మాధవాచార్యులు, (శీ శలంగాయల. పుల్లేశ్వరరావు (శీ బి. వి. నరసింహారావు, డా. వెంకటేశ్వరరావు (ప్రభృతులు (ప్రసంగించారు. (శీ కృష్ణమూర్తి తమకు చేసిన సత్కారములకు కృతజ్ఞత తెలుపుతూ (పస్తుతమున్న గుడివాడ సమితిలో గుడివాడ, మొటూరు సమితులు పామర్రు నాన్ బ్యాంక్ ఏరియా కలిసి ఏర్పాటు చేయబడినదనీ, దీనివల్ల సమితిలోని పంచాయతీలకు, (ప్రజలకు తగిన న్యాయం చేకూరదనీ, దీనిని ఫార్వర్డు ఏరియాగా (ప్రకటించినందున దీనికి వచ్చే గ్రాంట్లు కూడా తగ్గబడన్నారు. అదీగాక సరిపాలనకు కూడా చాలా అసౌకర్యమన్నారు. తమకున్న (ప్రజాసేవాభిలాషయే తమను లయన్స్ క్లబ్ సభ్యునిగా చేర్చించినదనీ, అన్నారు. (ప్రారంభంలో తేనీటి విందు జరిగినది. క్లబ్ కార్యదర్శి (శీ కంచర్ల. అప్పారావుగారు క్లబ్ ఆశయాలను వివరించారు.

(స్వ. వి.)

మంచిర్యాల మున్సిపల్ ఎంప్లాయీస్ యూనియన్

మంచిర్యాల, జూలై 2: పై యూనియన్ సర్వసభ్య సమావేశం గత ఆదివారం (శీ ఎ.రఘుపాలుగారు అధ్యక్షతన జరిగినది. మాపటి కార్యవర్గానికి (కింది వారిని ఎన్నుకున్నారు.

(శీయుతులు బి.సంజీవరెడి (అధ్యక్షుడు), అడుకపురం రాజం (ఉపాధ్యక్షుడు), ఆరూరి రఘుములు ((ప్రధాన కార్యదర్శి), ఆవాల శంకరయ్య (స.కా. ఎం.పోషము (ఆర్గనైజింగ్ సెక్రటరీ), పోశము (కోశాధికారి), మరో 6 మంది సభ్యులు.

కడప కాలేజివిద్యార్థుల అధ్యాపకుల సంతాపం

కడప, జూలై 2: స్థానిక గవర్నమెంటు ఆర్ట్స్‌కాలేజి విద్యార్థులు, అధ్యాపకులు గత బుధవారం నాడు సమావేశమై, (ప్రియతమ జాతీయ నాయకుడు (ప్రధాని పండిత జవహర్ లాల్ నెహ్రూ నిర్యాణానికి తమ గాఢ సంతాపమును వెల్లడించారు.

పాఠశాల భవన శంకుస్థాపన

తుమ్మికోట, జూలై 2. నల్లాడు తాలూకా తుమ్మికోటలో జిల్లాపరిషత్ హైస్కూలు మాతవ భవనానికిజూన్ 29వ తేదీన గుంటూరు జిల్లా పరిషత్ అధ్యక్షుడు (శీ కాసు వెంగళ రెడ్డి (ఎం.సి.) శంకుస్థాపనచేశారు. అదే రోజున హైస్కూలులో 9 వ క్లాసుకు (శీ వెంగళ రెడ్డి (ప్రారంభోత్సవం చేశారు.

గోదావరి రైలురోడ్ వంతెన నిర్మాణం

రాజమండ్రి పురపాలక సంఘం తీర్మానం

రాజమండ్రి, జూలై 3: రాజమండ్రి దగ్గర గోదావరి నదిపై రైలు—రోడ్ వంతెన నిర్మాణాన్ని కోరుతూ (శీ ఎం రామమోహన్ (ప్రారంభించిన నిరాహారదీక్షను ఒలంపిస్తూ గతకొంగళవారం రాజమండ్రి పురపాలక సంఘం తీర్మానాన్ని ఆమోదించింది.

గోదావరి రైలు—రోడ్డు నిర్మాణం విషయంలో తన నిర్ణయాన్ని పునరాలోచించ ఎలసిందిగాకూడా కేంద్ర ఆర్థిక మంత్రిని పురకాలక సంఘం వారు పై తీర్మానము ద్వారా కోరారు.

(శీ చెరుకువాడ వెంకట నరసింహం, డా. జయమూర్యగార్ల మృతికి సంతాపమును వెల్లడిస్తూ రాజమండ్రి పురపాలక సంఘంవారు తీర్మానాలు ఆమోదించారు.

నెహ్రూ మున్సిపల్ పిల్లల పార్కు

చిత్తూరులో ప్రారంభోత్సవం

చిత్తూరు, జూలై 2: రు. 10 వేల ఖర్చుతో స్థానిక పురపాలకసంఘంవారు పుర్రీయ (శీ జవహర్‌లాల్ నెహ్రూ పేరున నిర్మించిన 'పిల్లల పార్కు' కు మొన్న సాయం (తముజిల్లా కలెక్టరు (శీ కె.ఏ. అన్సారి (ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంగా జరిగిన సభకు (శీ చెంగల్రాయ నాయుడు అధ్యక్షత వహించారు. పురపాలక సంఘాధ్యక్షుడు (శీ రాజేంద్రన్ సభాధ్యక్షుని, కలెక్టరును పూలమాలాలంకృతులను చేశారు. పురపాలక సంఘ పరిపాలనలోను, అభివృద్ధి పనుల విషయంలోను సహకరించినందుకు కలెక్టరుకు కృతజ్ఞతను వెల్లడించారు. (శీ చెంగల్రాయ నాయుడు మాట్లాడుతూ పురపాలక సంఘం కృషిని (ప్రశంసించారు. కలెక్టరు మాట్లాడుతూ, పట్టణ అభివృద్ధి పనులు చేయుటకున్న పురపాలక సంఘమును శ్లాఘించారు. కలెక్టరు సతీమణి పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టారు. కౌన్సిలరు (శీ బి.ఎన్. గుప్తా వందన సమర్పణ చేశారు.

(స్వ.వి)

జాతి సంసిద్ధతా ప్రదర్శన

అనంతపురం, జూలై 1: ఆంధ్ర (ప్రభుత్వ సమాచార శాఖవారు గవర్నమెంటు ఆర్ట్స్ కాలేజిలో చిత్ర పటములు, మ్యాపులు, అంకెలతో మన దేశము యొక్క సన్నద్ధ మగుచున్నది తెలియ చేయుటకు ఒక (ప్రదర్శనము ఏర్పాటు చేశారు. జూన్ 25వ తేదీన దానికి జిల్లా కలెక్టరు (శీ యం. యం. పాక్ (ప్రారంభోత్సవము చేశారు.

(ప్రభుత్వము పూనుకొన్న కార్యక్రమము (ప్రజలు చక్కగా తెలుసుకొన్నట్లయిన అది విజయవంతమగా పరిణమించగల దనియు, ఈ (ప్రదర్శనములోని వివిధ చిత్రములు (ప్రజలను లక్షించు చున్నదనియు, ముఖ్యముగా చైనా సరిహద్దులలో లడక్, నేఫా రంగములు, చైనా ఆక్రమించిన (ప్రదేశములు మొదలగు విషయములు ఎలెక్ట్రిక్ లైట్ల మూలంగా విపరించు పెద్ద మ్యాపు ఆకర్షణీయమగునని, చాలా ఉపయుక్తముగా నున్నదని కలెక్టరు అన్నారు.

వివిధ రంగములలో మన సర్వతో నేత, విమాన దళముల కార్యక్రమములు మరియు సంస్థల (ప్రభోధములు వివరణగా మనకు కూర్చ బడినవి.

(ప్రజా (ప్రబోధకులను ఇట్టి (ప్రదర్శనములను ఈ సంవత్సరము ఏర్పరచినందుకు కేంద్ర (ప్రభుత్వ (ప్రచార శాఖను కలెక్టరు (ప్రశంసించారు.

ఈ (ప్రదర్శన జూలై 2వ తేదీ వరకు వుంటుంది. సినిమా (ప్రదర్శనము కూడా నిత్య మొక గంటసేపు ఏర్పాటు చేయ బడింది.

(స్వ. వి.)

వరంగల్ న్యాయవాదుల సంఘం కార్యవర్గం

వరంగల్, జూన్ 30: ఇటీవల జరిగిన వరంగల్ న్యాయవాదుల సంఘం వార్షిక సర్వసభ్య సమావేశంలో 1964—65వ సంవత్సరానికి సంఘం మాతవ కార్యవర్గానికి (కింది వారిని ఎన్నుకున్నారు: (శీయుతులు బి. హెచ్. చంద్రమౌళీశ్వరరావు (అధ్యక్షుడు), జె. చిరంజీవి రావు (ఉపాధ్యక్షుడు), వి. రాజేశ్వరరావు (కార్యదర్శి), టి. లక్ష్మారెడ్డి (స. కా), టి. సాంబయ్య, జి. మురళి, కె. రామేశ్వరరావు, జె. లక్ష్మీ నారాయణ, వి. మనోహరరావు, టి. లక్ష్మీ నరసింహాచారి, కె. ఎన్. ఆర్. జి. (పసాద్, పి. జనార్దనరెడ్డి, పి. గోవిందరావు, పి. మృత్యుంజయరావు, కె. సుగుణాకరరావు (సభ్యులు).

పంచాయతీల సమితి చట్టాలు

బందరు సభలో విమర్శ

బందరు, జూన్ 30: బందరు పంచాయితీ సమితికి అధ్యక్షుడుగా రెండుసారి ఎన్నికైన శ్రీ బూరగడ్డ. నిరంజనరావుకు నిన్న ఇక్కడ సన్మానం జరిపిన సందర్భంగా సభలో మాట్లాడుతూ, పంచాయతీల చట్టం, సమితి చట్టాల నిబంధనలకు ఎట్టి సమన్వయం లేదని శ్రీ వేమూరి నారాయణమూర్తి విమర్శించారు.

(శీ నిరంజనరావు తమకు జరిగిన సన్మానానికి కృతజ్ఞత తెల్పారు. (శీ జి.వి. గున్నయ్య శెట్టి వందన సమర్పణ చేశారు.

కోదాడ్ పంచాయితీ సమితి అధ్యక్షుడు

హైదరాబాద్, జూలై 4: నల్గొండ జిల్లాలోని కోదాడ్ పంచాయితీ సమితి అధ్యక్షుడుగా (శీ కె. జితేందర్ వెడ్డి (ఎల్బారం), ఉపాధ్యక్షుడుగా (శీ జి. అప్పయ్య (కోదాడ్) ఎన్నికైనారు.

చెరుకువాడ...

జాతీయతను మూర్తీభవింపం చేసికొనిన (పజ్ఞానిధి, కర్మయోగి, స్వారం; త్య యోధులు నిష్కళంక (పజా సేవకులు, మహావక్త (శీ చెరుకువాడ వెంకట నరసింహం పంతులుగారు తమ 77వ ఏడు జూన్ 23వ తేదీన తణుకులో పరమపదించడంతో ఆంధ్

విజయవాడలో నాల్గు ఇళ్లు దగ్ధం

చంద్రరాజేశ్వరరావు బోట్ హౌస్ కూడా పరిశురామ ప్రీతి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

విజయవాడ, జులై 4: ఉరీసల ఇక్కడి వర్షాలు పడుతున్నప్పటికీ విజయవాడ వివిధప్రాంతాలలో ఇంకా గృహదహనాలు జరుగుతున్న వార్తలు వస్తున్నాయి. నేటి ఉదయం సంభవించిన అగ్నిప్రమాదంలో నాలుగు ఇళ్ళు కాలిపోయాయి. అందులో కమ్యూనిస్టు మిత్రవాదపక్షానికి చెందిన శ్రీ చంద్రరాజేశ్వరరావుగారి బోట్ హౌస్ కూడా ఉన్నది.

గత రెండురోజుల్లో జరిగిన మరో రెండు అగ్నిప్రమాదాలు ఫ్రేజర్ పేట, భాస్కరరావుపేటలలో జరిగాయి.

సెషన్స్‌కు కేసు దాఖలు

విజయవాడ, జులై 4: విజయవాడ గృహదహనం కేసుల సందర్భంగా విచారణకు నిల్పబడిన శ్రీ తమ్మిన పోతరాజును, మరో 8 మందిని విజయవాడ పట్టణ సెకండ్‌క్లాసు జుడీషియల్ మేజిస్ట్రేటు నేడు సెషన్సుకు పంపారు.

నేరముకు వహింపబడిన వారి పేర్లు: తమ్మిన పోతరాజు, (ఎం. ఆర్. ఎం.) యు. రామచంద్రరాజు, పి. నాగేశ్వరరావు, ఆర్. జిజక్, సీలం అచ్చమ్మ, కుపిని వెంకటరత్నం, కె. సుబ్బారావు, రామమ్మ, అబ్దుల్‌రజాక్.

మరో ముగ్గురిపై నేరారోపణ

విజయవాడ, జులై 4:—విజయవాడ గృహదహనాల సందర్భంలో నేడు పోలీసులు అఫీషియల్ సెకండు క్లాసు మేజిస్ట్రేటు కోర్టులో మరో ముగ్గురు కమ్యూనిస్టులపై చార్జిషీట్లు దాఖలు చేశారు.

ఈ కేసులో నిందితులు కుంజం గౌరమ్మ, ఎం. వి. దుర్గారావు, ఎస్. అప్పారావు (కమ్యూనిస్టు పార్టీ సభ్యులు). వీరు 12వ తేదీన ఇక్కడ పితన్నపేటలో అగ్నిప్రమాదాల సంఘటనల సందర్భాన్ని పురస్కరించుకుని వీరిపై నేరంతోపాటు నిషేధిత సి.సి.సి. 436 సెక్షనుతో అమలుచేయబడిన 120 (బి) సెక్షను క్రింద, దేశరక్షణ నిబంధనల క్రింద వీరిపై నేరారోపణ జరిగింది.

తెలుగులో రెండు గ్రంథాలకు బహుమతి

కేంద్ర విద్యాశాఖ ప్రకటన వివరాలు

న్యూఢిల్లీ, జులై 3: సాంస్కృతిక శాస్త్రీయ సాహిత్యం, బేసిక్ విద్యకుసంబంధించిన సాహిత్యం వీటిల్లో వెలువడిన ఉత్తమ గ్రంథాలకు వాత ప్రతులకు రు 1000 చొప్పున 27 గురికి బహూకరిస్తున్నట్లు విద్యాశాఖ ప్రకటించింది.

తెలుగులో శ్రీ ఆర్. వి. రావు రచించిన "భారతీయ చేతివృత్తులు" శ్రీ వై. సూర్యనారాయణరావు రచించిన "మామూలు వ్యాధులు" అనే రెండు పుస్తకాలకు ఈ బహుమతులు అందుతాయి. తమిళం, కన్నడం, హిందీ, మరాఠీ, ఒరియా; మలయాళం, సహా 12 భాషలలోని పుస్తకాలకు ఈ బహుమతులు ఇస్తారు.

అఖిలభారత పంచాయతీ పరిషత్తు

న్యూఢిల్లీ, జులై 4: అఖిలభారత పంచాయతీ పరిషత్తు రాష్ట్రాల చతుర్థ జాతీయ సమావేశం జూలై 18, 19 తేదీలలో బెంగుళూరులో జరుగుతుంది. సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్‌నారాయన్ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు.

సమావేశంలో ఉదయపూర్‌లో పంచాయతీరాజ ప్రాథమిక సమస్యలపై జాతీయ సదస్సు చేసిన సిఫార్సులను పరిశీలిస్తారు. ఈ సమావేశానికి దేశమంతటినుండి పంచాయతీరాజ సంస్థల ప్రతినిధులు, పరిశీలకులు, దాదాపు 2000 మంది హాజరవుతారు.

హైదరాబాద్, జులై 3: ఉస్మానియా సంఘం సిఫార్సులను, పట్టదార్లు, గ్రామోద్యోగులపై వాని ప్రభావముగూర్చి పరిశీలించే నిమిత్తము జులై 5వ తేదీ మధ్యాహ్నం 1 గంటకు పట్టదార్ల ప్రత్యేక సమావేశము జరుగనున్నది. పట్టదార్ల సంఘం తరపున ముఖ్యమంత్రికి. ఇతర మంత్రులకు విజ్ఞప్తిని దాఖలుచేస్తారు.

పోర్చుగల్లుకు పాశ్చాత్యుల మద్దతు

సమితి వలసలసంఘంలో భారత్ ప్రతినిధివిమర్శ

సమితి కార్యస్థానం, జులై 4: వలసల విషయంలో సమితి తీర్మానాలను పోర్చుగల్లు ఖాతరీ చేయకపోవటానికి కారణం దాని మిత్రరాజ్యాలు తగినంత ఒత్తిడి చేయకపోవటమేనని భారత ప్రతినిధి నాట్వర్ సింగ్ సమితి వలస వ్యవహారాల ప్రత్యేక సంఘసమావేశంలో వక్కాణించారు.

పోర్చుగల్లుకు మిత్రులైన పశ్చాత్యదేశాల అండలో, మొజాంబిక్ మొదలైన ప్రదేశాల వారికి స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు కలిగివుండే హక్కు కలదని ఒకచెంప ఒప్పుకొంటూనే, ఇంకొకచెంప పోర్చుగల్లుకు అనేక విధాల మద్దతు చేస్తూవున్నాయని ఆయన అన్నారు.

పోర్చుగల్లు వలసలలో పరిస్థితి నానాటికి దుర్భరమవుతున్నదనీ, భద్రతామండలి వెంటనే పరిశీలించి తగు కర్తవ్య నిర్ణయకోవాలనీ భారత్ ప్రభృతి ఆఫ్రో ఆసియాదేశాలు 12 ఈ సంఘ సమావేశంలో ఒక తీర్మానం ప్రతిపాదించాయి. దానిపైన మాట్లాడుతూనే శ్రీ సింగ్‌పై అభిప్రాయాలు వెల్లడించారు. దరిమిలాను సంఘం తీర్మానాన్ని ఆమోదించింది. 24 మంది సభ్యులలో 20 మంది అనుకూలంగా ఓటుచేశారు. అమెరికా, బ్రిటన్ ఆస్ట్రేలియా, ఇటలీ ఎటూ ఓటు చేయలేదు.

ఆస్ట్రేలియా పార్లమెంటు సభ్యుల ప్రతినిధివర్గం జులై 2వ తేదీన రాష్ట్రపతి భవనంలో రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్‌ను కలసుకున్నది. ప్రతినిధివర్గ నాయకుడైన ఆస్ట్రేలియా ఆంతరంగిక వ్యవహారాల మంత్రి శ్రీ జె. డి. ఆంథోనీ రాష్ట్రపతితో ముచ్చటిస్తున్న దృశ్యం.

భద్రాద్రి ఆలయాన్ని పాత ప్రమాణాల్లోనే నిర్మించాలి

శాసనసభలో ప్రభుత్వానికి శ్రీ తెన్నేటి విశ్వనాథం విజ్ఞప్తి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 2: 'పెద్దలైనవారికి దేవాలయాలు బద్దలుకొట్టాలని బుద్ధిపుట్టితే పూరికొంపలకు నిప్పు పెట్టాలని చిన్నవారికి బుద్ధిపుట్టడములో ఆశ్చర్యములేదు. పంచెడెండ్లు కారాగారచరిత్ర గలిగి, రామదాసు కట్టించిన భద్రాద్రిదేవాలయాన్ని శాత్రు. సాంప్రదాయ విరుద్ధంగా పడగొట్టారు. దేవాలయాన్ని పడగొట్టడము అంటే చరిత్రను పడగొట్టడమే. పడగొట్టినది ఎల్లాగో పడగొట్టారు. పునః అదేపునాదులపై అదేరూపములో కట్టించాలని నేను ప్రభుత్వాన్ని ప్రార్థిస్తున్నాను" అని శ్రీ తెన్నేటి విశ్వనాథము ఇవాళ ఆంధ్రప్రదేశ్ శాసనసభకు గవర్నరు ప్రసంగముపై జరిగిన చర్చలో పాల్గొంటూ చెప్పారు.

శ్రీ బి.వి.సుబ్బారెడ్డి అధ్యక్ష స్థానములో ఉన్నారు.

భద్రాద్రి దేవాలయాన్ని పడగొట్టటాన్ని గూర్చి శ్రీ విశ్వనాథం ఇలా చెపారు: "పరిపాటుకుల్లో లోటు ఉంటే అది అనేకవిధాలుగా ప్రజలలో పరిణమిస్తుంది. విజయవాడలో జరిగిన దురాకాండ గూడండి. పెద్దలైనవారికి దేవాలయాలను పడగొట్టాలని బుద్ధి పుడితే పూరి కొంపలకు, చిన్న ఇళ్లకు నిప్పు పెటాలని బుద్ధి పుటడముతో అశ్చర్యమేమి? కార్య, ఆకార్య చికిత్స వచ్చినప్పుడు పూర్వసాంప్రదాయాన్ని అనుసరిస్తే అరాచకము ఉండదు. భద్రుడు భద్రాచలంలో రామదాసు కట్టించిన గుడి ఉన్నది. అది కేవలం గుడే కాదు. 12 ఏండ్లు కారాగార వాసము చేసిన చరిత్రగల రామదాసు కట్టించినది. భక్తి అనేటువంటిది దేవాలయ రూపములో పరిణామమై పొందింది. ప్రతి రాయి అక్కడ 'రామ రామ' అంటూనే ఉంటుంది. 1960లో దేవాదాయశాఖ మంత్రికి ఈ దేవాలయాన్ని పునరుద్ధరిద్దామని మంచి బుద్ధి పుట్టింది. మంత్రిగా ఉన్నప్పుడు. నేను ఆ పని చేయాలనుకున్నాను. అప్పటి ఈ ప్రాంత ముఖ్యమంత్రి అభ్యంతరమువల్ల జరగలేదు.

జబ్బుగా ఉంటే శరీరానికి చికిత్స ఆలోచిస్తాము. జబ్బు కుదిర్చే మార్గము చూడాలి. కాని దేన్నీ కాల్చివేయం. "దేహో దేవాలయం" అన్నారు.

భద్రాచలం విషయంలో రెండు విషయాలు ఉన్నాయి. ఒకటి రామదాసు అనుభవించిన 12 ఏండ్ల కారాగార వాసము, రెండు ఆగమ శాస్త్రాలు. గుడిని పగుల కొట్టడానికి ఆగమ శాస్త్రాలు తప్పుకోవు. సమ్మూలముగా నాశనమైతే చరితయే ధ్వంసము అవుతుంది. "అజీర్ణేనాంగ హినేవా" అని పరమేశ్వర సంహితములోని శ్లోకము చెబుతోంది. ఆలయం జీర్ణము కానప్పుడు పడగొట్టరాదు. పడగొట్టి పునర్నిర్మాణము చేయకూడదు. దీని అర్థము సరిగా చేసుకొనక ఏమోమో అర్థాలు [illegible]. ఏ నిర్మాణమైనా పునర్నిర్మాణము చేయాగాని పడగొట్టి నిర్మాణముచేయరాదు. [illegible] తరి పాప్తి ఎప్పుడు వస్తుంది? దేహము పడిపోయాక వస్తుంది. అందులో సమ్మకము ఉన్న వారికి ఈ మాట చెపుతున్నాను.

"దివ్యం దివానం యద్వస్తు యన్మానం యద్భశంపుర్వా తద్దుగేన పునస్సృష్టేవాన్య దాత ప్రకల్పయే, అన్యథా కిల నేహోహో రాజో రాష్ట్ర స్వక ధ్వంసం" ఈ శ్లోకము ఏమి చెపుతూ ఉన్నదంటే దైవ సంబంధమైన విమానమును అనగా గర్భాలయము కట్టవలసి వచ్చినప్పుడు అదేవిధంగా అదే రూపంతో, అదే ప్రమాణముతో అదే వస్తువులతో చేయాలి. తద్విపరీతముగా జరిగితే రాష్ట్రానికి రాజుకుకూడా అరిష్టాన్ని తెస్తుంది.

భువనేశ్వర్‌లో నాలుగైదు దేవాలయాలు వున్నాయి. అవి శిథిలము అయినవి. అయినా వానిని పడగొట్టలేదు. తిరుపతిలో గోవిందరాజస్వామి ఆలయం పడిపోయింది. నెహ్రూ కొద్ది రోజులకే చనిపోయారు. భద్రాద్రిలో ఆలయం పడగొట్టారు. కొద్దిరోజులకే విజయవాడలో దహనకాండ ఆరంభమైంది. ప్రభుత్వము ధర్మకర్త అయినా, వారు నిర్మించిన సంఘం వారు దేవాలయాని పడగొట్టు తూంటే చిన్నవాళ్లు చిన్న ఇళ్లకు నిప్పుపెట్టడములో ఏమి ఆశ్చర్యము వున్నది.

ఇక్కడ అన్నదే అధ్యక్షస్థానములోవున్న శ్రీ పలుపుల శివయ్య గంటకొట్టారు.

శ్రీ విశ్వనాథం తను ఉన్నదాన్ని ఒక క్షణము ఆపి-ఏమి-గుడి పడిపోయింది. అన్నారు. శ్రీ విశ్వనాథము తమ ప్రసంగాన్ని కొనసాగిస్తూ ఇలా అన్నారు: "అజీర్ణమైన దేవాలయాన్ని పడగొట్టరాదని ఆగమశాస్త్రాలు ఘోషిస్తున్నాయి. పండిత మమ్మలైనవారు ఆ శ్లోకాలకు వ్యతిరేకార్థము చేసుకున్నారు. పదిశ్లోకాలకు ముందు జీర్ణము కానిదేకట్టరాదనివున్నది. మరోకశ్లోకము తీసుకునిదానికి వ్యతిరేకముగా చిన్న విమానమువుంటే పెద్ద విమానము చేయమని వున్నదని అర్థము చెపితే ఎట్లా? విమర్శకులు అర్థముచెప్పే శ్లోకాలు గర్భాలయములకు సంబంధించినవిగావున, చిన్న చిన్న చుట్టు ప్రక్కలగుళ్ళకు సంబంధించినవి, అంగములుగా వున్న వాటికి మాత్రమే. పడగొట్టవచ్చా లేదా అన్నది వేరేసమస్య పడగొట్ట రాదన్నది ఆగమశాస్త్ర ఆ దేశము. ఇక పడగొట్టేశారు. కనుక కర్తవ్యము ఏమిటి? రామదాసుకట్టిన ప్రమాణాలు మార్చకుండా, రూపమునూర్చకుండా, ప్రభుత్వము వారు మళ్లీ గుడిని కట్టించాలని ప్రార్థిస్తున్నాను.

ఈ విషయం శాసనసభలో చర్చించడము ఎందుకు అవసరము. తెలంగాణాలో వీడుదేవాలయాలకు ప్రభుత్వమే ధర్మకర్తగావున్నది. మన ప్రభుత్వము రాజ్యాంగము ప్రకారము ఎంత లౌకికమైంది అయినా శాస్త్రాన్నిసాంప్రదాయాలను మన్నించాలి. మళ్లీకట్టేటప్పుడు వున్నది వున్నట్లే కట్టాలి. ఉన్నది వున్నట్లు కడుతామంటూనే వెలవెల్లకోతలు మాత్రము మార్చము అంటున్నారు. సాధారణముగా దేవాలయాలు 400 ఏండు, వెయ్యేళ్లు వుండేటట్లు కడతారు. అందుచేత ఈ విషయంలో నలుగురిని సంప్రదించవచ్చు. ఇదొక ఉదాహరణగా చెప్పాను. ప్రజలలో ఆస్తికులు, నాస్తికులు వున్నారు. ఆస్తికుల సంఖ్య హెచ్చు. ఆస్తికతపైనే ప్రభుత్వము ఆధారపడి వున్నది.

'రామదాసు దేవాలయాన్ని ఇనుకమీదకట్టారంటున్నారు. 'వాలుచేశ పూర్వతం' పునాదులలో బండల మధ్య ఇనుక చేయాలని వాస్తుశాస్త్రము చెబుతోంది. గోదావరి ఆనకట్ట ఇనుకమీద కట్టారు. భద్రాచలంలో సీతారామ లక్ష్మణుల విగ్రహాలు శిలమీద వున్నాయి. అది బండలువున్న కొండ అయిన బండలమధ్య ఇనుక పూరించాడు. ఇప్పుడు 11 అడుగుల లోతు బండలు బద్దలు కొట్టుతున్నారు. మధ్యన ఇనుకవస్తున్నది. రామదాసు కట్టిన దేవాలయంగూట ఏమి? ఇక సప్రమాణముగా పూర్వప్రమాణాలు మార్చకుండా కట్టాలని కోరుతున్నాను. నీతిఅవే పునాదిపై దేనంఘము నిర్మాణము కావాలి. అప్పుడే సంఘం మెరుగు అవుతుంది."

భద్రాచలం పారెస్టు డివిజన్ విభజన

హైదరాబాద్ జులై 2: భద్రాచలం పారెస్టు డివిజన్‌ను జులై 1 నుండి రెండు డివిజనులుగా విభజించారు. రెంటికీ భద్రాచలమే కేంద్రముగా వుంటుంది.

వెంకటాపురం, చర్ల, దుమ్మగూడెం (కొత్తది); భద్రాచలం రేంజీలు భద్రాచలం డివిజన్ క్రింద, కూనవరం, వీర రాఘవేంద్రపురం లక్కవరం (కొత్తది), చింతూరు రేంజీలు వీర రామచంద్రపురం రేంజి క్రింద వుంటాయి.

తోళ్ల పరిశ్రమకు ప్రత్యేకంగా పారిశ్రామికవాడ

మాధవరంలో మంత్రి వెంకట్రామన్ ప్రారంభోత్సవం

మద్రాస్, జులై 2: పరిశ్రమల మంత్రి శ్రీ ఆర్. వెంకట్రామన్ నేటి సాయంత్రము తమ నివాసములోకల ప్రధాన పట్టణాలు ఎగుమతి పారిశ్రామికవాడకు శంకుస్థాపన చేశారు.

తోలువస్తువుల ఉత్పత్తి కోసము ప్రత్యేకముగా ఈ పారిశ్రామిక వాడను ఇక్కడికి 13 మైళ్ళదూరములోని మాధవరంలో ఏర్పాటు చేశారు. ఇందుకు రు 14 లక్షల ఖర్చు అవుతుందని అంచనా. 32 ఎకరాల స్థలంలో 21 యూనిట్లను ఏర్పాటుచేస్తారు. ఇంతవరకు 14 యూనిట్ల పూర్తిఅయ్యాయి మిగిలినవి పూర్తిఅవుతాయి. మిగిలినవి అప్పు రేట్లకు అద్దెకు ఇవ్వడమేగాక చిన్నచిన్న పారిశ్రామికవేత్తలకు 7 యూనిట్లు తృతీయ ప్రణాళిక అంతానికి సమితికి సౌకర్యాలను ఏర్పాటు చేస్తారు. రు 5 లక్షల ఖర్చుతో సమిష్టి సౌకర్యాల కేంద్రమును ఏర్పాటు చేశారు. స్థలం, భవనాల నిమిత్తము ఇంతవరకు ప్రభుత్వానికి రు 12 లక్షలు ఖర్చు అయింది.

ఈ పారిశ్రామిక వాడలో పాదరక్షలు, సూట్‌కేసులు, మనీపర్సులు లాంటి అనేక వస్తువులను తయారుచేయదలచారు. వివిధ యూనిట్ల ఉత్పత్తి విలువ 30 లేదా 40 లక్షల రూపాయల వరకు ఉంటుంది. ఇందులోవాలాభాగము ఎగుమతి చేయవచ్చును. పారిశ్రామికవాడ పూర్తిగా పనిచేయడము ప్రారంభించినప్పుడు దాదాపు వెయ్య మందికి పని లభిస్తుంది.

వృత్తులవారి పారిశ్రామికవాడలు స్థానికము ఇది నాందియని ప్రారంభోపన్యాసములో మంత్రి శ్రీ ఆర్. వెంకట్రామన్ చెప్పారు.

పారిశ్రామిక వాడలో ప్రత్యేకముగా చేసిన పందిరిలో జరిగిన ఉత్సవానికి పారిశ్రామికవేత్తలు, వ్యాపారస్థులేగాక ఎగుమతులు దిగుమతులు చీఫ్ కంట్రోలరు శ్రీ సభాపాయము పరిశ్రమశాఖ కార్యదర్శికూడా వచ్చారు.

ఈ సందర్భమున పరిశ్రమల డైరెక్టరు శ్రీ టి. ఎ. ఎస్. బాలకృష్ణన్ మంత్రికి స్వాగతమిచ్చి ఈవాడలో యూనిట్లకు గిరాకీ ఎక్కువగా ఉన్నట్లు, సజావుగల అమోఘంగా ఉన్నట్లు తెలియజేశారు.

శ్రీ సి. శివలింగము వాడ స్వరూప స్వభావాలను వివరించారు. చదరపు అడుగు ఖరీదు రు. 14.80 పైసలు అయిందనీ ఇవి చాలా చవకనని అన్నారు.

పాదరక్షల సంఘము శ్రీ బి. ఎస్. అంజీ వందనసమర్పణ చేశారు.

ఆర్ టి సి కార్మికులకు కరువుభత్యం సమస్య

మంత్రులకు విజ్ఞప్తి

హైదరాబాదు, జులై 2: ఆర్. టి. సి. కార్మికులకు కరువుభత్యం అధికం చేయడాన్ని గూర్చి జాక్-పోల్ సంఘం చేసిన సిఫార్సులను అమలు జరపవలసిందిగా త్రియులు జి. సంజీవరెడ్డి, కాకాని వెంకటరత్నం, ఏ. శేషగిరిరావు, షేక్‌హుస్సేనులు ఒక రాయబారవర్గంగా వెళ్లి ముఖ్యమంత్రిని కార్మికమంత్రిని కలుసుకొని విజ్ఞప్తి చేశారు.

ఈ వ్యవహారంలో ప్రభుత్వం నిన్నటివరకే ప్రకటితం కాగలదని ఇరువురు మంత్రులు ఈ రాయబార వర్గానికి హామీ ఇచ్చినట్లు తెలుస్తున్నది.

జర్నలిజంలో డిగ్రీ తరగతి

హైదరాబాద్, జులై 3: జర్నలిజంలో డిగ్రీ తరగతిని ఏర్పాటుచేసే ఉద్దేశ్యముతో ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని జర్నలిజము శాఖను పరిశీలించే నిమిత్తము విశ్వవిద్యాలయం తాలూకు పరిశీలన బృందము హైదరాబాద్ రానున్నది. విశ్వవిద్యాలయ విరాళాల సంఘం ఏర్పాటుచేసిన ఈ బృందములో ప్రఖ్యాత పత్రికారచయితలు ముగ్గురు శ్రీయుతులు బి. శివరావు, యం. చలపతిరావు, చంచల సన్యాల్సున్నారు.

పూరి పీఠంలో కొత్త ఆచార్యులు

పూరి, జులై 2: పూరి గోవర్ధన్ మఠంలో కొత్త శంకరాచార్యులకు ఇవ్వాళ్ల పట్టాభిషేక మహోత్సవం జరిగింది.

ఈ పీఠాన్ని అధిరోహించిన పండిట్ చంద్రశేఖరశాస్త్రి నిన్న సన్యాస ఆశ్రమం స్వీకరించారు. ఇప్పుడు వీరి ఆశ్రమనామం జగద్గురు నిరంజనదేవ్ తీర్థస్వామి.

హార్మోనిస్టుల బాధ్యత

కెమిస్టులు డ్రగిస్టుల సభలో డా॥ మరికార్ హితవు

మరికాపు, జులై 1: ప్రజలకు సమగ్రమైన వైద్య సదుపాయాన్ని అభివృద్ధిచేయటంలో ఆయా వైద్యులకు ఎలా లోగిలి ఉచిత రీతిని నిర్మించి పోషణ చేయటంద్వారా ఫార్మసిస్టులు విశ్వసనీయ భూమికను నిర్వహిస్తున్నారని మధ్యప్రదేశ్ వైద్య శాఖ డైరెక్టర్ డా. మిస్ ఏ.బి. మరికార్ రాత్రి మ్యులూర్ ఉడ్‌లెండ్స్ హోటల్‌లో కెమిస్టులు, డ్రగ్గిస్టుల అసోసియేషన్ వార్షిక సమావేశాలలో ప్రసంగిస్తూ వివరం చేశారు.

రోగ పీడితులైన మానవాళికి రాత్రింబగళ్లు సేవచేస్తున్నందుకు ఫార్మసిస్టులను అయన అభినందించారు. ప్రభుత్వం ఎప్పటికప్పుడు అయిలజరుపుతూ ఉండే నియమ నిబంధనలకు విధిగా పాటిస్తూ, ప్రభుత్వంయొక్క ప్రజలయొక్క తమ విధ్యుక్తధర్మాలను నిర్వర్తించవలసిందిగా ఆమె సలహాఇచ్చారు. అప్పుడు వీరు ఎదుర్కొంటున్న చిక్కులను పరిష్కరించవానికి ప్రభుత్వం యత్నిస్తుందన్నారు.

ఈ సంఘం సభ్యులు ఏ రాష్ట్రానికి చెందినప్పటికీ, తమకు జీవనాధారాన్ని కల్పించి అభ్యున్నతికి దోహదం కలిగించిన ఈ రాష్ట్రం యొక్క అభ్యుదయానికి కృషిచేయవలసినదిగా డా. మరికార్ ఉద్బోధించారు. ఇందుకుగా ఆమె తన స్వస్థానాన్ని ఉదహరించారు. అసహజమైన పోటీని నకిలీ ఉత్పత్తులను ఆమె నిరసించారు.

విందు అనంతరం అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ సి.ఎల్.మెహతా ముఖ్య అతిథికి తదితర అహూతులకు స్వాగతం చెపుతూ గత సంవత్సరం నిర్వహించినబడిన కార్యకలాపాలను సమీక్షించారు. ఆధునిక కాలంలో ఔషధ వ్యాపారము, పరిశ్రమ భారతదేశంలో నేగాక ఇతర దేశాల్లోగూడా ఎంతో విస్తరించిందనీ, దీనితోపాటు ఫార్మసిస్టులు బాధ్యతలు గూడా విపరీతంగా పెరిగిపోయాయనీ ఆయన చెప్పారు. ఈ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఫార్మసిస్టులకు గౌరవప్రదమైన స్థానాన్ని సమకూర్చటానికి, సమాజంపట్ల తమకుగల బాధ్యతలను విధులను సమర్థంగా నిర్వర్తించటానికి ఈ అసోసియేషన్ కృషి చేస్తుందని అధ్యక్షుడు తెలిపారు.

'డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్' సవరణ బిల్లులోని కటినమైన నిబంధనలను సడలించి సందుకుగాను పార్లమెంటు సంయుక్త పరిశీలక సంఘానికి తమ సంఘం కృతజ్ఞతను తెలుపనలసిఉందన్నారు.

ఫార్మస్యూటికల్ ఔషధ వ్యాపారం, కేవలం ఒక వ్యాపారం మాత్రమే కాదనీ, చట్టం పేర్కొంటున్న దానికంటే విశిష్టమైన నైతిక బాధ్యత ఒకటి తమపైన ఉన్నట్లు ఈ వ్యాపారస్థులు గుర్తించారనీగూడా శ్రీ మెహతా చెప్పారు.

కెమిస్టులు డ్రగ్గిస్టుల అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ జి.శ్రీరాములు వందన సమర్పణతో సమావేశం ముగిసింది.

విందుకు ముందు మద్రాస్ అసిస్టెంట్ స్టేట్ డ్రగ్ కంట్రోలర్ శ్రీ సి.వి.నరసింహన్ ఫార్మసిస్టుల నీతి నియమాలను గురించి ప్రసంగించారు.

భారతీయ వ్యాపారికి 6 సంవత్సరాల శిక్ష

లండన్, జులై 3: శివకుమార్‌కపూర్ అనే భారతీయ వ్యాపారస్థునికి మోసం చేశాడన్న నేరంపై ఆరు సంవత్సరాల కారాగార శిక్ష విధింపబడింది.

ఆరోగ్యముగా నున్నప్పుడు సేవించుటకు మంచిది
అస్వస్థగానున్నప్పుడు సేవించుటకు చాలా మంచిది

జాండూ
పంచారిష్ట

జీర్ణమును, పుష్టినీ కలిగించే
బలవర్ధక ఔషధము

★

—దేశమందంతటా ముఖ్యమైన కెమిస్టులందరి
వద్దను లభించును—

తిరుపతిలో ఆటోమేటిక్ టెలిఫోను కేంద్రం

త్వరలో ఏర్పాటు: తంతితపాలా సౌకర్యాల అభివృద్ధి ఏర్పాట్లపై పి. ఎం. జి. వివరణ

(వ్యక్తిగత విలేకరి)

తిరుపతి, జులై 3: త్వరలోనే తిరుపతిలో ఆటోమేటిక్ టెలిఫోను కేంద్రం ఏర్పాటవుతుందనీ, తంతి కార్యాలయము (టెలిగ్రాఫు ఆఫీసు) కు ప్రత్యేకంగా ఏర్పాటు చేయుటకు తగు ప్రయత్నం జరుగుతున్నదనీ ఆంధ్రప్రదేశ్ పోస్టుమాస్టరు జనరల్ శ్రీ ఎం.బి. సారంగపాణి విన్న ఇక్కడ పత్రికా విలేకరులకు చెప్పారు.

ఆయన ఇంకా ఇలా చెప్పారు: "రెండు రోజులలోనే 'టెలిప్రింటరు' తిరుపతిలో ఏర్పాటవుతుంది. దానివల్ల తంతి సౌకర్యాలు అభివృద్ధి అవుతాయి. ప్రత్యేకంగా తంతికార్యాలయమును అందరికీ అందుబాటులో ఉండేటట్లు పట్టణం మధ్యలో—గాంధీరోడ్డులో ఏర్పాటు చేస్తారు. ఇందుకుగాను స్థలం ఇవ్వడానికి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు తోడ్పడుతామన్నారు.

ప్రస్తుతమున్న మూడు తంతి లైనులకు తోడు ఎలాక లైనును పాకాల మీదుగా వేస్తాము. మద్రాసు మీదుగా తంతి, టెలిఫోను హైదరాబాద్‌కు చేరవలసి ఉన్నందున ఆలస్యము అవుతున్నది. అందుకని మద్రాసును తప్పించి గూడూరుద్వారా హైదరాబాద్‌కు కనెక్షన్ త్వరలో ఇవ్వనున్నారు."

పత్రికా విలేకరులు సలహాల దృష్ట్యా, పట్టణంలో ఉదయం 7 గం. కు రాత్రి ఎచ్చిటపాలు బట్వాడా చేయుటకు, దక్షిణ ప్రాంతం నుండి బెంగుళూరునుండి ఉదయం 9—30 గం. బండికి వచ్చు టపాలును 10 గం. కు బట్వాడా జరుపుటకు విమానంలో ఎయిర్‌మెయిల్ బాంబాయిఎక్స్ ప్రెస్‌కు వచ్చు టపాలును సాయంకాలం 3 గంటలకు యిచ్చుట పోస్టుమాస్టరు జనరల్ ఏర్పాట్లు చేశారు. తిరుపతిని 12 డివిజన్ల క్రింద విభజించి, ఇద్దరేసి బంట్రోతులను ఏర్పాటు చేసి, త్వరగా టపాలు డెలివరీ జరుగునట్లు జిల్లా సూపరింటెండెంట్‌ను తగు ఏర్పాట్లు చేయమన్నారు.

తిరుపతిలోని హెడ్డాఫీసు పోస్టు ఆఫీసును డివిజిన్ట్ ఆఫీసు స్థాయికి హుద్దాకు మెడికల్ కాలేజీ, జనరల్ ఆస్పత్రి సమీపంలోనూ పోస్టాఫీసు ప్రారంభించుటకుకూడా తగు ఏర్పాట్లు చేయమని జిల్లా పోస్టులు సూపరింటెండెంటుగారికి ఆదేశమిచ్చారు.

ప్రత్యేక సందర్భములలో వార్తా పత్రికల తంతి వార్తలు పంపుటకు వలయు అడనపు సిబ్బంది ఏర్పాట్లు చేయబడునని కూడా తెలిపారు.

ఉస్మానియాలో ప్రధాన న్యాయమూర్తి ప్రసంగం

హైదరాబాద్, జులై 3: ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. బి. గజేంద్రగడ్కర్ జులై 10వ తేదీ సా. 5-30 లకు ఆర్ట్సు అండ్ సైన్సు కళాశాలలో ఉస్మానియా విశ్వవిద్యాలయం పీ బ్యాంక్, విద్యార్థులసభలో ప్రసంగిస్తారు.

జనరల్ మాక్స్‌వెల్ డి. టెయిలర్

వియత్‌నాం రిపబ్లిక్‌లో అమెరికా కొత్త రాయబారి.

శాసనసభలో ప్రశ్నోత్తరాలు:

జాయంటుపట్టాలవిభజన: విశాఖపట్నమునకు నీటిసప్లయి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 3: రాష్ట్రంలోని జాయంటు పట్టాలను నిర్వంధముగా విభజించుటకు వీలుగా ఒక బిల్లు తీసుకొని వచ్చే విషయం ప్రభుత్వమువారి పరిశీలనలో ఉన్నట్లు రెవిన్యూ మంత్రి శ్రీ సూకల రామచంద్రారెడ్డి నేడు శాసన సభలో తెలియజేశారు.

స్వతంత్ర పార్టీ సభ్యుడు శ్రీ పి. రాజగోపాలనాయుడు ప్రశ్నకు సమాధానముగా ముసాయిదా బిల్లును సమగ్రముగా పరిశీలించి మీదట ప్రభుత్వము నిర్ణయం చేయగలదని మంత్రి చెప్పారు.

అనుబంధ ప్రశ్నలకు సమాధాన మిస్తూ ఇందుకు సంబంధించిన శాసనము శాసన సభ నవంబరు సమావేశములో ప్రతిపాదించబడ వచ్చునని సూచించారు.

రెగ్యులరు ఆయకట్టు భూములను మూడుసంవత్సరాలకు స్థిరంగా సాగు అవుతున్న వానిని కూడా చేర్చదలచారా అని శ్రీ విశ్వేశ్వరరావు అడుగగా "అవునని" మంత్రి చెప్పారు. ఇవి కృష్ణా, ఇతర జిల్లాలలోని మెట్టప్రాంతాలకు వర్తిస్తుందని ఆయన అన్నారు.

నీటి సరఫరా

పబ్లిక్ వర్కు మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి నేడు శాసన సభలో తాడిపూడి దగ్గరి గోస్తన రిజర్వాయరు నుండి విశాఖపట్నమునకు రోజుకు 110 లక్షల గాలనుల నీటిని సప్లయి చేయవచ్చునని, ఆయకటు దారులకు సప్లయి చేయవలసి ఉన్నందున రిజర్వాయరు ప్రమాణమును ఇంకా హెచ్చించే అవకాశము లేదని శ్రీ బి. శ్రీరామమూర్తికి తెలియజేశారు.

మైనరు ఇరిగేషన్ ప్రాజక్టులసర్వే

శ్రీ భీమారావు ప్రశ్నకు సమాధానము అదిలాబాద్ జిల్లా, ఉట్నూరు తాలూకాలోని మైనరు ఇరిగేషన్ ప్రాజెక్టులు గూర్చి ప్రభుత్వము దర్యాప్తు జరిపించ వలసినట్టు పబ్లిక్ వర్కు మంత్రి తెలియ జేశారు.

జూట్ మిల్లులు

ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నిన్న శాసనసభలో రాష్ట్రంలో అరు జూట్ మిల్లులు ఉన్నాయనీ, అవన్నీ వ్యాపారలాభంగనుకనే ఉన్నట్లు శ్రీ అప్పం నాయుడుకు చెప్పారు. దేశములో జూట్ పరిశ్రమ ప్రమాణమును పెంచుటకు భారత ప్రభుత్వమువారు సముముగా

నాల్గవ ప్రణాళికకు బ్రిటన్ సహాయం

ఇతోధికంగా వుండే సూచన

లండన్, జూలై 4: భారత దేశపు నాల్గవ పంచవర్ష ప్రణాళికకు బ్రిటన్ చేసే సహాయం, మూడవ ప్రణాళికకు చేసినదానికంటే చాలా ఎక్కువగా వుండవచ్చునని తెలుస్తోంది.

భారతదేశ సమస్యలను, చిక్కులనూ బ్రిటిష్ బజానా, వ్యాపార శాఖల ఉద్యోగులు సానుభూతితో అవగాహన చేసుకున్నట్లు కనిపిస్తోంది. భారత దేశానికి కావలసింది తక్కువ వడ్డీలో, ఎక్కువ కాల వ్యవధిలో లభించే ఋణాలు, ఫలానా పనికని నిర్దిష్టం కాని సహాయము. ఈ విషయం బ్రిటన్‌లో గ్రహించబడింది.

ఇటీవల జరిగిన భారత సహాయక దేశాల సమావేశంలో బ్రిటన్ అప్పుకున్నసహాయంలో పగాలు అనిర్దిష్టంగానే ఇవ్వబడుతుందని బజానాశాఖ ఉద్యోగులు అన్నారు.

భారతదేశ ఆర్థికాభివృద్ధికి సహాయం చేయటం రెండు కారణాలవల్ల చాలా ముఖ్యమని బ్రిటన్ గుర్తించింది. ఒకటి వెనుకబడిన దేశాలకు, ముఖ్యంగా కామన్వెల్త్ దేశాలకు, సహాయపడవలసిన నైతిక బాధ్యత తనకు ఉన్నదని బ్రిటన్ భావించటం, రెండు భారతదేశంలోని 43 కోట్ల ప్రజల జీవన ప్రమాణాలు వృద్ధిచెందితే, తను ఉత్పత్తిచేసే వాటికి ఆ దేశంలో విరివిగా విక్రయ అవకాశాలు దొరుకు తాయనే సముచితమైన స్వలాభ చింత.

ఈ కారణాలవల్ల, ఒక వెంట తన ఆర్థిక పరిస్థితే అంత పొస్మంగా లేదన్నటికీ భారత దేశానికి సహాయం ఎక్కువ చేయాలని బ్రిటన్ తలుస్తున్నది. 1964 మొదటి మూడు మాసాలలో ఇతర దేశాలతో లావాదేవీలలో బ్రిటనుకు 158 మిలియన్ పౌండ్లు బుగసాను వచ్చింది. బంగారపు నిల్వలుకూడా తరిగిపోయాయి. అందుచేత భారత్‌వంటి దేశాలకు చేయగల సహాయం పరిమితమని బ్రిటన్‌కు తెలుసు. అయినా ప్రస్తుతం తన ఆర్థిక వ్యవస్థాభివృద్ధికి పెట్టిన పెట్టుబడులు ఫలితం రెండు మూడేండ్ల నాటికి కలికి రాగలవనే ధైర్యం ఉంది. భారత్ నాల్గవ ప్రణాళిక ప్రారంభమయేదికూడా అప్పుడే. అందుచేత ఆ ప్రణాళికకు అధిక సహాయం చేసే సావకాశం ఉంటుంది. అని అధికారులు పేర్కొంటారు.

ఈ సహాయంలో కొంత భారతదేశంలో పెట్టుబడులు పెట్టటంగానూ, మరికొంత భారతదేశపు వస్తువులను దిగుమతి చేసుకోవటంగానూ ఉంటుందని కూడా తెలుపుతోంది.

హెచ్.ఎం.ఎస్.సెంటార్ మద్రాసుకు ఆగమనం

బ్రిటిష్ విమానవాహక నౌక

మద్రాసు, జూలై 4: బ్రిటిష్ నౌకాబలానికి చెందిన విమానవాహక నౌక హెచ్. ఎం. ఎస్. "సెంటార్" ఆగ్నేయ ఆసియాలో పర్యటిస్తూ, ఈ 2 వ తేదీ మధ్యాహ్నం మద్రాసు రేవుకు వచ్చింది.

స్థానిక బ్రిటిష్ సమాచార శాఖాధికారి నగరంలోని పత్రికా ప్రతినిధులను ఆ నౌకలోకి తీసుకువెళ్లి, బ్రిటిష్ నౌకాబలానికి చెందిన విమాన వాహకనౌకల పతాకాధికారి రేర్. అడ్మిరల్ హెచ్. ఆర్. బి. జాన్‌బ్రిస్‌కు, నౌక కెప్టెన్ ఎ. హెచ్. ఎం. ఎస్. టి. స్టీనర్‌కు పరిచయం చేశారు.

రేర్. అడ్మిరల్ జాన్‌బ్రిస్ విలేకరులతో మాట్లాడుతూ, అగ్నేయ ఆసియాలో పర్యటించి వచ్చిన హెచ్. ఎం. ఎస్. సెంటార్ 2 వ తేదీ ఉదయానికే మద్రాసు రేవు చేరవలసిందనీ, కాని దారిలో ఒకవ్యాపార నౌకమునిగి అందిన విజ్ఞప్తిని పురస్కరించుకుని, ఆ నౌకలోని ఒకవ్యక్తికి వైద్యసహాయం కల్పించవలసి వచ్చినందున ఆలస్యమైందనీ తెల్పారు, నౌక సిబ్బంది, పత్రికావిలేఖరులకు నౌకలో ఉన్న విశేషాలను వివరించారు.

హెచ్. ఎం. ఎస్. సెంటార్ 27 వేల టన్నుల విమానవాహకనౌక. దీనికి 1947 ఏప్రిల్ 22 వ తేదీన కెంట్‌షెర్ రాకుమారి మరీనా జలప్రవేశోత్సవం జరిపారు; ఈ నౌక పొడవు 754 అడుగులు, వెడల్పు 90 అడుగులు, ఇందులో అధికారులుసహా మొత్తం 1800 మంది సిబ్బంది పనిచేస్తున్నారు.

ఈ విమానవాహక నౌకపై సీ-విక్స్ విమానాలు, గానెట్ విమానాలు, వెపెక్స్ హెలికాప్టర్లు మొత్తం 30 వరకూ ఉన్నాయి

కేంద్రప్రభుత్వ రేడియో సమాచార శాఖ మంత్రిగా శ్రీమతి ఇందిరా గాంధీ ఈ 2 వ తేదీన రాష్ట్రపతి భవనంలో ప్రమాణస్వీకారం చేశారు. రాష్ట్రపతి డా॥ ఎస్. రాధాకృష్ణన్ ఆమెచేత ప్రమాణస్వీకారం చేయిస్తున్న దృశ్యం.

క్రిమినల్ ప్రొసీజరు కోడ్ సవరణ బిల్లు

శాసనసభ ఆమోదం

హైదరాబాదు, జూలై 4: ఆంధ్రప్రదేశ్ శాసనసభవారు ఇవ్వాళ క్రిమినల్ ప్రొసీజరు కోడ్ ఆంధ్రప్రదేశ్ సవరణబిల్లుకు, పార్వజనిక (గిడ్డంగుల సవరణబిల్లుకు ఆమోదము తెలిపారు, అధికారభాషా బిల్లుపై చర్చ జరుగుతూ వుండగా సభాధ్యక్షులు కన్నారెడ్డి కులం పాలనపై అర్ధగంట చర్చకు నిర్ణయించిన గడువు వచ్చినందున ఆ విషయంపై అర్ధగంట చర్చ జరిపారు.

21 కీలక పరిశ్రమలలో ఏటా 30 కోట్ల డాలర్ల పెట్టుబడి

నాలుగవ పంచవర్షప్రణాళికాకాలంలో అమెరికా ప్రైవేట్ సంస్థల పాత్ర

న్యూఢిల్లీ, జూలై 4: నాల్గవ పంచవర్ష ప్రణాళికాకాలంలో ఏటా 21 కీలకపరిశ్రమలలో 30 కోట్ల డాలర్లు పెట్టుబడి పెట్టేందుకు భారతదేశం అమెరికా వ్యాపారసంస్థలను అనుమతిస్తుంది.

ఇటీవల భారతీయ అధికారులకు, ఒక అమెరికా వ్యాపారస్థుల బృందానికి మధ్య జరిగిన మంతనాలలో ఈ విషయం వెల్లడి అయింది.

ఇది ఆర్థికశాఖ మూలన దృక్పథానికి అనుగుణంగానే ఉన్నది. నాలుగవప్రణాళిక అమలులో మిశ్రరాజ్యాలకాక, విదేశీ ప్రైవేటు పెట్టుబడిదారులు నిర్వహించదగు ప్రాతకూడా ఉన్నదని ఇప్పుడు ఆశాళ భావిస్తోంది.

పచ్చేప్రణాళిక కయ్యేఖర్చులో కొంతభాగం సేకరించే నిమిత్తం అమెరికానుంచి పెట్టుబడిని ఆకర్షించవలంటే, ప్రస్తుతం ఉన్న పెక్కు అవరోధాలను ముందుగా తొలగించాలని అమెరికన్ వ్యాపారస్థులు పేర్కొన్నట్లు తెలుస్తోంది. హెచ్చువడ్డీలు, శీఘ్రంగా లాభాలు సంపాదించిపెట్టని పరిశ్రమలలో పెట్టుబడి పెట్టడానికి భారతీయ ప్రైవేట్ పెట్టుబడిదారులు అయిష్టత అవరోధాలుగా పేర్కొనబడినవి.

పి. ఎల్. 480 క్రింద జరిగిన అమెరికా గోధుమల అమ్మకాల మూలంగా, అమెరికా రాయబారి కార్యాలయానికి చేసిన కోటా ది రూపాయలు నిరుపయోగంగా నిల్వ ఉన్నాయి. ఆ డబ్బును వినియోగంలోకి తెచ్చేనిమిత్తం భారతీయ పెట్టుబడి సంస్థ అమెరికా అధికారుల సహకారంతో ఈ లోగా ఒకపథకం తయారుచేసింది.

గోధుమల విక్రయం మూలంగా వచ్చిన డబ్బులో, 30 కోట్ల డాలర్లకు సమానమైన రూపాయలతో ప్రైవేట్ పెట్టుబడి ట్రస్టును ఒకటి నిర్మాణం చెయ్యాలని తొలి నర్యగా నిర్ణయించడమైనది. భారతదేశంలో అమెరికన్లు పెట్టే డాలర్ పెట్టుబడులకు సమానమైన రూపాయల పెట్టుబడులను ఈ సంస్థ సమకూరుస్తుంది.

ట్రస్టుతరఫున యూనిట్ సర్టిఫికేట్లను ప్రజలకు విక్రయిస్తారు.

ఈ పథకాన్ని ఆమోదించిన అమెరికన్ అధికారులు, ఆరూపాయిల వాడకం విషయంలో అమెరికా ప్రభుత్వం అనుమతి సంపాదించగలదని తెలుస్తోంది. మామూలు పరిస్థితులలో అయితే అమెరికా కాంగ్రెసు ఆమోదం పొందనిదే అమెరికా రాయబారి కార్యాలయం తనవద్ద ఉన్న రూపాయల నిల్వలను ఇలా వినియోగించే వీలు లేదు. కాని ఇప్పుడు అధ్యక్షుడు శ్రీ జాన్సన్ తమ ప్రత్యేకాధికారాలను వినియోగించుకుని, నిరర్థకంగా ఉన్న ఈ రూపాయి నిల్వలను భారతదేశంలో ఉపయోగంలోకి తెచ్చేందుకు అనుమతి ఇస్తారని తెలుస్తోంది.

కొత్తగా రూపొందించబడిన పథకం ఉభయదేశాల ప్రభుత్వాలమధ్య త్వరలో లాంఛనప్రాయంగా చర్చలు జరుగుతాయి.

తగినంతరూపాయి పెట్టుబడి లభ్యకాక, కొన్ని ప్రైవేట్ అమెరికన్ ప్రాజెక్టులు నిర్విఘ్నమవుతుందు, ఈ పథకం శీఘ్రంగా అమలుకావలసిన ఆవశ్యకత ఏర్పడింది. 6 కోట్ల 40 లక్షల డాలర్ల వ్యయంతో ఏర్పాటుచేయదలచిన రసాయనిక ఎరువుల కర్మాగారం వీటిలో ఒకటనీ, ఇందుకు కావలసి ఉన్న 80 లక్షల డాలర్లకు సమానమైన రూపాయల పెట్టుబడి లభించకపోవటంవల్ల ఆ ప్రాజెక్టును తాత్కాలికంగా వాయిదావేసుకోవలసివచ్చిందని తెలుస్తోంది. [నాథన్.]

జనరల్ చౌధురి

న్యూఢిల్లీ, జూలై 4: భారత సేనాధిపతి జనరల్ చౌధురి జూలై 25 న ఇక్కడినుంచి స్విట్జర్‌లాండుకు బయలుదేరుతున్నారు. అక్కడినుంచి ఆయన లండన్‌కు పోతారు. లండన్‌లో కామన్‌వెల్త్ సైనిక విన్యాసాలు పోజరవుతారు. ఆగస్టు 2 నుంచి 5 దాకా ఇవి జరుగుతాయి.

విజ్ఞాన శాస్త్రాలలో సామర్థ్య పరీక్షలు

ఆంధ్ర ప్రదేశ్‌లో 7 గురు ఉత్తీర్ణులు

న్యూఢిల్లీ, జూలై 2: విజ్ఞానశాస్త్ర అధ్యయనంలో సమర్థతగల వారిని ఏరి, వారికి స్కాలర్ షిప్పులు ఇచ్చేందుకుగాను ఏర్పాటైన పథకం క్రింద ఈ సంవత్సరం నడుపబడిన పోటీ పరీక్షలలో 354 మంది విద్యార్థులకు స్కాలర్ షిప్పులు, 186 మంది మెరిట్ సర్టిఫికెట్లు పొందడానికి అర్హులుగా ప్రకటింపబడినారు.

ఈ పరీక్షలకు ఆంధ్రప్రదేశ్‌నుంచి హాజరైన వారిలో ముగ్గురికి స్కాలర్‌షిప్ అవార్డు నల్గురికి మెరిట్ సర్టిఫికెటు లభించాయి.

స్కాలర్‌షిప్ అవార్డులు వచ్చిన వారు: 1. శ్రీ ఈశ్వర్ తెన్నేటి, 2. శ్రీ కె.ఎ.వేదాచలం, 3. టి.ఎస్.జయకుమార్.

శ్రీ ఈశ్వర్ తెన్నేటికి 182 మార్కులు వచ్చాయి. 30వ 'ర్యాంకు' వచ్చింది. శ్రీ వేదాచలంకు 139 మార్కులు, 228వ "ర్యాంకు" వచ్చాయి. శ్రీ జయకుమార్‌కు 137 మార్కులు, 248వ 'ర్యాంకు' లభించాయి.

మెరిట్ సర్టిఫికెటు లభించినవారు: 1. శ్రీ వి.ఎస్.మోహన్‌రావు (మార్కులు 12, రాంకు— 440), 2. వి.సి.అనంతన్ (మార్కులు 118, ర్యాంకు— 489) 3. కుమారి పిలుట్ల కామేశ్వరి (మార్కులు— 117, ర్యాంకు— 506), 4. శ్రీ శింగంపల్లి లక్ష్మి నరసింహం (మార్కులు —119, ర్యాంకు— 478)

1962—63 వరకు ఈ రకం పరీక్షలు ఢిల్లీ ప్రాంతానికి మాత్రమే పరిమితమై జరుగుతూ ఉండేది. ఇప్పుడు దేశం అంతకు వీటిని విస్తరింప చేశారు. ఈ సంవత్సరం ఈ పరీక్షలకు 7 వేలమంది కూర్చున్నారు. వీరిలో 1200 మంది "ఇంటర్వ్యూ"కు పిలిచారు.

స్కాలర్ షిప్పులు లభించినవారు బి.ఎస్.సి.లో చేరితే, వారికి ఈ స్కాలర్ షిప్పులు ఇస్తారు. మొదటి సంవత్సరంలో వెంకరు 50 చొప్పున, ఆ తర్వాత రెండు సంవత్సరాలకు వెంకు 75 రూపాయలు చొప్పున ఇస్తారు. వీరు బి.ఎస్.సి.లో 'బేసిక్ సైన్సు" లలో చేరాలి.

Printed and published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radhakrishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, Madras-1. Acting Editor P.SriRamulu. Phone: Madras 22244 & 21747; Hyderabad: 42703.

రెండుచోట్లవినా పౌరస్వత్వ చట్టం సక్రమంగా అమలు

ఇద్దరు గవర్నర్ల వ్యతిరేకత: కోర్టులలో తేల్చుకొంటామని ప్రకటన

న్యూయార్క్, జులై 4: అమెరికా అధ్యక్షుడు జాన్సన్ గత రాత్రి సంతకం చెయ్యడంతో చట్టం అయిన పౌరస్వత్వ రక్షణ నిబంధనలను జాలివిదపడకుండను గట్టిగా పాంటించే అలబామా మిసిసిపీ వంటి ప్రాంతాలలోనే అమలులోకి తెచ్చారుకాని మితవాద ధోరణికల అట్లాంటా (జార్జియా) నగరంలోను, రిచ్‌మాండ్ (వర్జీనియా)లోను కొంత వ్యతిరిక్తత ను ఎదుర్కొనడం జరిగింది.

చట్టం రాజ్యాంగవిరుద్ధమైనదని కాబోయే కోర్టులలోకెళ్లనని మిసిసిపీ గవర్నర్ పాల్ జాన్సన్ బాహాటంగా చెప్పారు. చట్టం సవరణ కోర్టులలో తేల్చుకుంటామని అలబామా గవర్నర్ జార్జి వాలేస్‌కూడా ప్రకటించారు.

చట్టాన్ని శ్వేతజాతీయులు ఎంతవరకు పాటిస్తారో చూచేందుకు నీగ్రోలు అప్పుడే సమాయత్తమైనారు.

దక్షిణరాష్ట్రాలైన అట్లాంటాలో రెస్టారెంట్ యజమాని అయిన ఒక శ్వేతజాతీయుడు, మరికొందరు శ్వేతజాతీయులు సహాయంతో తమ రెస్టారెంట్ ప్రాంతంనుంచి ముగ్గురు నీగ్రోలను తరిమివేశారు. శ్వేతజాతీయులలో ఒకరు పిస్టల్ ధరించారు; ఇరువురు గొడ్డళ్లుకర్రలు చేబట్టారు.

కాన్సాస్‌నగరంలో నిన్న పదమూడేళ్ల బాలుడు క్షౌరశాలకు వెడితే తరిమివేయబడ్డాడు. నేటి ఉదయం వెడితే శుభ్రంగా క్షౌర చేసి పంపారు.

న్యూయార్క్‌లోని బ్రిన్మర్‌లో ఒక శ్వేతజాతీయుడు తన రెస్టారెంట్‌ను మూసివేసి దాల్చుకంటె సిద్ధాంతాలు ప్రధానమన్నారు.

మిసిసిపీలో జాక్సన్‌లో చార్లెస్ ఎవర్స్ అనే నీగ్రో ప్రముఖుడు హత్యలుగా తన పేరు నమోదు చేసుకోదలచాడు కాని మెడికల్ లోపంవల్ల అయిన అభ్యర్థన త్రోసిపుచ్చబడింది.

జాన్సన్ హర్షం

జాన్సన్‌సిటీ (టెక్సాస్), జులై 3 అమెరికా పౌరస్వత్వ చట్టం అమలులో సహకారాన్ని కోరుతూ వివిధప్రాంతాలకు తమ సంపన్న విజ్ఞప్తులచట్ల పూర్వదాయకమైనదనీ ఖరీదైనదనీ అమెరికా అధ్యక్షుడు శ్రీ లిండన్ జాన్సన్ నడిక్కడ వెల్లడించారు.

నలుదిక్కుల ప్రాంతాలనుంచి కూడ ప్రోత్సాహకరమైన సమాధానాలు వస్తున్నవి అధ్యక్షుడ్యాలయ ప్రతినిధి తెలియజేశారు.

ఖరీదులు సద్భావసంఘం అధ్యక్షతన న్యూయార్క్ న్యాయవాది శ్రీ ఆర్థర్ ఎస్. లీడ్‌ను నియమించేందుకు శ్రీ జాన్సన్ నిర్ణయించారు.

ఉ. బోర్నియోలో ఇండొనీసియా సైన్యం

జకార్తారేడియో ప్రకటన

జకార్తా, జులై 3: ఇండొనీసియా స్వచ్ఛంద సైనికదళం సభ్యులు మలేసియాలోని బోర్నియోలో ప్రవేశించారని జకార్తా రేడియో నేడు ప్రకటించింది.

వారు ప్రవేశిస్తున్నసంగతి ఎవరికీ తెలియనందున, వారంటే ప్రతిఘటనను ఎదుర్కొనవలసిన అవసరం కలుగలేదని వివరించింది.

స్వచ్ఛంద సైనికులు సభ్యులకు ఉన్నత బోర్నియో ప్రాంతం తెచ్చారంటూ ఇండొనీసియాలోని తూర్పు బోర్నియోలో ఉన్న సమరంనుంచి అందినవార్తను ఆ రేడియో ఉటంకించింది.

చైనా కమ్యూనిస్టు నాయకులతప్పుడు పంథా

భారతకమ్యూనిస్టుపార్టీ జాతీయసమితి నిశితవిమర్శ

న్యూఢిల్లీ, జూలై 3: చైనా కమ్యూనిస్టుపార్టీ నాయకత్వం పరాజిత మనస్తత్వంతో, సాహసికప్రవృత్తితో, వినాశకరవైఖరిని అవలంబించి వ్యవహరిస్తున్నదని భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి విమర్శించింది.

తమ పిడివాదాన్ని, సిద్ధాంత విషయాలనూ విధాన నిర్ణయంలోనూ తమ ట్రాస్కీ తరహా ధోరణిని కప్పి పుచ్చుకొనటానికే చైనా నాయకులు సోదరపార్టీలపై దూషణలకూ నిందలకూ దిగారని కూడా ఆ సమితి పేర్కొన్నది.

భారతదేశంలో తగవు పెట్టుకొనటంలో చైనా నాయకులు గొప్పతప్పిదం చేశారని ఆ సమితి గర్హించింది.

అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో నడిచిన సిద్ధాంత సంబంధమైన విభేదాలపై ఆ సమితి ఒక ముసాయిదా నివేదికను, తయారుచేసింది: 67 పేజీలు వున్న ఈ నివేదికపార్టీ సకల స్థాయిలలో చర్చించబడుతుంది. తర్వాత దాని బొంబాయిలో జరిగే పార్టీ 7 వ కాంగ్రెస్ ముందుపెడతారు.

మాస్కో—పీకింగుల మధ్య విభేదాల సారాంశాన్ని ఆ సమితి ఇట్లా పేర్కొన్నది రష్యా, ఇతర సోదరపార్టీలూ ఉన్న అవకాశాలను సూక్ష్మతర సర్వాంగవ్యాపక భావనలూ వినియోగించుకొంటూ వీలైనంత తక్కువ వ్యయ ప్రయాసలతో మానవకోటికి శాంతిని, సమతనూ, స్వాతంత్ర్యాన్ని ప్రజాస్వామ్యాన్ని సమకూర్చటానికి శాయశక్తులా పనిచేయాలని కోరుతున్నాయి.

చైనా కమ్యూనిస్టుపార్టీ నాయకత్వం మానవకోటికి భవిష్యత్తు అను గురించి ఎట్టి ఆశాపాశమైన చిత్రాన్నీ చూపటం లేదు. సర్వనాశమైన ప్రపంచ యుద్ధం, పెట్టుబడిదారీ దేశాలలో అంతర్యుద్ధం, వలదీన, ఆశ్రిత దేశాలలో సాయుధ సంఘర్షణ—ఇదే వారు చూపే భవిష్యత్తు. అల్పసంఖ్యాకమైన సత్యశీలమైన లక్ష్య సాధనకై వారు ప్రపంచంలోని సామ్యవాద, అభ్యుదయశక్తుల సమైక్యతను భగ్నం చేయటానికి నడుం కట్టారు. ఈ లక్ష్యసాధనకై వారు నీచాతినీచమైన అవకాశవాదానికీ, సైనిక దురహంకారానికీ పాల్పడుతున్నారు.

అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో సమతుల్యం అవసరత ఈ నివేదికలో ఉద్ఘాటించబడింది.

భారత చైనాల సరిహద్దు తగాదా గురించి ఈ నివేదికలో ఒక అధ్యాయం వుంది. భారత దేశ సరిహద్దుని గురించి చైనావారి 'మతింపు', సరిహద్దుల విషయంలో వారు అవలంబించిన వైఖరి యూహత్మా పూర్తిగా తప్పనీ, దురాక్రమణపూరితమైనట్టిదనీ ఈ అధ్యాయంలో పేర్కొన్నారు.

ఈ అభిప్రాయానికి మద్దతుగా లెనిన్ వ్రాసినవాటిని విశేషంగా ఉదహరిస్తూ, చైనా నాయకులు భారతదేశంతో విభేదాలను సాయుధ సంఘర్షణ స్థాయికి తీసుకుపోదగు కారణం ఏమీ లేదని నిరూపించారు.

శత్రు వైఖరితో వున్న పొరుగు దేశంతో కూడా శాంతియుత సహజీవనాలు అవసరమైనట్టి కొని, ఆదేశపు విశ్వాసాన్ని అందుకోవాలని లెనిన్ అన్నారనీ, భారత్ విషయంలో చైనా శాంతిని కోరే, స్నేహపూర్వకతో వ్యవహరిస్తూ తదితరుడ్డమైన పని చేసిందనీ సువ్యక్తం చేశారు.

ప్రారంభం, సరిహద్దు వివాదం పరిష్కారం సందర్భంలో బలప్రయోగాన్ని విడిచిపెట్టి సరళదేశాలతో ఒక ఒడంబడిక చేసుకోవాలని 1963 డిసెంబరు 31 న శ్రీ కృశ్చేవ్ చేసిన సూచనను తిరస్కరించినందుకు కూడా చైనా నాయకులను ఈ నివేదికలో అభిశంసించారు.

కరువు నివారణ పథకాలు

తమిళనాడు సహాయం: మైసూరు విజ్ఞప్తి

బెంగుళూరు, జూలై 30: కామరాజ్ నిర్మితులు నిదానులు మైసూరు ప్రభుత్వము ఒక సమగ్ర మైన పథకాన్ని తయారు చేయవలసి, పథకం అమలుకు సహాయం చేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం కోరడానికి నిర్ణయించి, చేసిందని రెవెన్యూ మంత్రి శ్రీ ఎం.వి. కృష్ణప్ప నేడు శాసన సభలో చెప్పారు.

రు. 40 కోట్లు ఖర్చు కాగల ఈ పథకం మైనర్ ఇరిగేషన్, వ్యవసాయ పనులు కోసం ఉద్దేశింపబడినది. ఇది స్వల్పకాలిక పాతికవర్షాల ప్రణాళికగా రూపొందించబడింది.

మేజర్ ఇరిగేషన్ పనులు చేపట్టేందుకు రు. 280 కోటు ఖర్చు కాగల దీర్ఘకాలిక పథకాలను కూడా రాష్ట్ర ప్రభుత్వము తయారు చేసినదని రెవెన్యూమంత్రి శ్రీ కృష్ణప్ప చెప్పారు. (స్వ. వి.)

ముఖ్య ప్రకటన

రామదాస్ — తెలుగు చలనచిత్రము

మేము పై చలనచిత్ర నిర్మాణకార్యక్రమాలన్నియు శరవేగముతో సాగిస్తూన్నామనియు, అతి త్వరలోనే పూర్తి చేయుదుము యు సంతోషంతో ప్రకటిస్తున్నాము. ఇందుకై మేము యునైటెడ్ చమిరియా టాకీ డిస్ట్రిబ్యూటర్స్, మద్రాసు వారితో కొత్తగా ఆర్థికసహాయ ఒప్పందము చేసికొనియున్నాము. ఈ ఒప్పందం, లోగడ మేము వారితో లూ చలనచిత్రం (ఆంధ్ర, నైజామ్, మైసూరు ప్రాంతాలు మినహా) ప్రాంతములకు సంపూర్ణ పంపకము హక్కుల మంజూరుకు దరిమిలాచేసికొనియున్నాము. అందువలన ఆ ప్రాంతములలో యీచిత్రమునుహక్కులపై వారికి ఇన్వెస్టుమెంట్ పార్టనర్ గాను, మరియు వారికి యీ చిత్రమునుయొక్క నెగటివ్స్, ప్రింట్సుమీద కూడా తాకట్టుస్వాధీన హక్కులగలవు

* ఈ చిత్రము అతిత్వరలో విడుదలగానున్నది. *

వి. ఎస్. ఫిలింస్, మద్రాస్-17.



ది క్రాంప్టన్ ఇంజినీరింగ్ కంపెనీ (మద్రాసు) లిమిటెడ్,
హెడ్డాఫీసు: సెకండు లైను బీచ్. మద్రాసు-1
బ్రాంచిలు: కోయంబత్తూరు, మధుర, బెంగళూరు, సికిందరాబాదు, విజయవాడ
CNTICE/F/1900a

భద్రత విషయం

ప్రశ్న — మీరు మీ వాహనాన్ని వెనక్కు నడిపేముందు వెనుక వైపున ఏ వసిపిల్లగాని, ఇతర అవరోధంగాని ఎలా తెలుసుకోగలుగుతారు?

సమాధానం — వాహనంలో ప్రవేశించేముందు, దాని ముందు వైపునుంచికాక వెనుక వైపునుంచి చుట్టు తిరిగిరండి.

ప్రక్క రోడ్డునుంచి వాహనాన్ని వెనక్కు నడపటం ప్రమాదకరం. మీ గరాజ్ తలుపు మెయిన్ రోడ్డు వైపు ఉన్నట్లయితే వాహనాన్ని దానిలోకి తీసుకు వెళ్లేప్పుడు, వాహనం ముందుభాగం రోడ్డువైపు ఉండేట్లుగా ప్రవేశపెట్టి, వెనక్కు నడపండి. అలాచేస్తే వాహనాన్ని ముందుకు నడుపుతూ రోడ్డులో ప్రవేశించవచ్చు.

వెనుక వైపు దృశ్యం మీకు పరిమితంగా కనిపిస్తున్నప్పుడు, వాహనాన్ని వెనక్కు నడపటంలో ఇతరుల సహాయం స్వీకరించండి.

రోడ్డు భద్రత... జీవన్మరణ సమస్య

బర్మా-షెల్ వారిచే జారీ చేయబడినది.

Aiyars BS. 5177L